



జ్ఞాన యోగం


విచారణ

జీవేశ్వర సంయోగ రహస్యము








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి
నన్ను "నేను" మార్చుకోవటానికి
నన్ను "నేను" చేరుకోవటానికి
మరియు అత్యుత్తమ జీవన విధానానికి
కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018968

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్.

వివేక సందర్భ రత్నావళి యను

జీవేశ్వర సంయోగ రహస్యము.

శ్రీ మద్గారీపుత్ర వంశ పయః పారావార రాకాసుధా కర్ణాయమాన శ్రీవిష్ణుగోత్రసంభూత ముత్యాల- (అత్తగారు) రామస్వామి యోగీంద్రుని పుత్రుండును, కుప్పమాంబాగర్భశుక్తి ముక్తిక ప్రాయుండును శ్రీలక్ష్మీ నృసింహస్వామి వర ప్రసాద లబ్ధుండును, అధ్యాత్మ విద్యా విశారదుండును,

శ్రీమాన్. దైవశిఖామణియను దిగంబరేశ గురు ప్రియ శిష్యుండును నెల్లూరు నిడిముసలిగ్రామ నివాసస్థుండునగు

నారసింహ యోగీంద్రునిచే.

రచియింపఁబడి

కందుకూరి. గోవింద - సోమయాజి పుత్రుండగు యజ్ఞశర్మగారిచే పరిష్కరింపఁబడినది.

చెన్నపురి: పాతచాకలపేట
శ్రీరాజరాజేశ్వరీ నికేతన ముద్రాక్షర శాలాధికారియగు
పమ్మి - త్యాగరాయ సెట్టిగారిచే
ముద్రించి ప్రకటింపఁబడియె.

1915.

కాపీరైట్.] — [వెల. రూ. 1.

విషయసూచిక.

ఓమ్.

శ్రీరామచంద్ర గురుపరబ్రహ్మణేనమః.

వివేకసందర్భ రత్నావళి

జీవేశ్వర సంయోగ రహస్యము.

౧. సద్రూపచిద్రూప సందర్శనము.

మంగళాచరణము.

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణు గురుదేవ మహేశ్వరః।
గురుసాక్షాత్పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః॥

తా. బ్రహ్మవిష్ణు మహేశ్వర స్వరూపుఁడును, సాక్షాత్పరబ్రహ్మమునైన శ్రీగురుస్వామికి నేను నమస్కరించుచున్నాను.

శ్లో॥ వందేహం సచ్చిదానందం భేదాతీతం సదాగురుం।
నిత్యం పూర్ణం నిరాకారం నిర్గుణం స్వాత్మసంస్థితమ్॥

తా. సచ్చిదానందస్వరూప శాశ్వతమైన శరీరము, స్వాత్మయందున్నట్టి పరమాత్మనుగూర్చి నమస్కరించుచున్నాను.

ఇట్లు శాస్త్ర పురాణాగమములలో వ్రాయంబడియుండుటేగాక పెద్దలున్నూ వొప్పుకొని యున్నారుగదా.

భగవన్మహిమ.

శ్లో॥ ఆదిసర్గే మహావిష్ణు స్స్వప్రకాశో జగన్మయః।
గుణభేద మధిష్ఠాయ మూర్తిత్రయ భవాత్మవాన్॥

తా. ఆదిసృష్టియందు స్వప్రకాశముగను, జగద్రూపముగనుండు (నారాయణుఁడు) సత్వరజస్తమములనెడి గుణభేదములచేత విష్ణుబ్రహ్మ రుద్రులైనారు.

గురుశబ్దార్థము.

శ్లో॥ గురురేవ పరంబ్రహ్మ గురురేవ పరాగతిః।
గుశబ్ద స్త్వంధకారస్స్యాత్ రుశబ్దస్త న్నిరోధకః।
అంధకార నిరోధత్వా ద్గురురిత్యభిధీయతే॥

తా. గురువే పరబ్రహ్మము, గురువే సద్గతి, గు వర్ణము అంధకారము, రు వర్ణము అంధకారం నిరోధించునది, అజ్ఞానాంధకారమును బోగొట్టుటవలన గురువని జెప్పంబడును.

శ్లో॥ గుకారశ్చ గుణాతీతో రుకారో రూపవర్జితః।
గుణాతీతమరూపంచ యత్తత్త్వం సగురుస్స్మృతః॥

తా. గు,అనుఅక్షరము గుణాతీతమైన పరమాత్మ; రు, అనునక్షరము నామరూపవివర్జితము, అట్టి గుణాతీత నామరూపరహిత తత్త్వమే గురువని చెప్పంబడును.

విశేషార్థము.—గురువనెడి పరమాత్మ నామరూపసహిత శిష్యుని త్రిరహితముగా జేయును, అనగా జీవబ్రహ్మైక్యస్థితి నొసంగును. అట్టి (నివృత్తిజ్ఞానము) బోధించుటలో (జ్ఞానం వినా మోక్షోనసిధ్యతి) యనెడు న్యాయంబుగా దృఢజ్ఞానముగల్గిన మోక్షమనియు కలుగనియెడల మోక్షము గలుగదనియు బోధించును.

శ్లో॥ అజ్ఞాన కలుషం జీవం జ్ఞానాభ్యాసా ద్వినిర్మలం।
కృత్వాజ్ఞానం స్వయం నశ్యేత్ జలే కతకరేణువత్॥

తా. జీవుడు అజ్ఞానుడగును, జ్ఞానాభ్యాసమువల్ల నిర్మలుడగును, జ్ఞానము సిద్ధించిన అజ్ఞానమడంగును, బురదనీరుయిండుపగింజచే నిర్మలమగునట్లుగా శుద్ధుడగును.

౯.—అట్లే పరమగురుఁడు పూర్వజన్మ కర్మఫలములను నశింపఁజేసి తమవలెనే స్వయం ప్రకాశునిగా జేయుచుండును. కాబట్టి మన కామక్రోధ లోభ మోహ మధమత్సరాది వృత్తుల జయించుటకు నిజగురుధ్యానమే సాధనముగా నియమించి తద్వారా ఈశ్వరునిగా తమ తమ స్వగురుమూర్తిని సర్వకాల సర్వావస్థలయందు మానసంబున నిల్పి పూజింపఁజేసి మోక్షార్హులుగ జ్ఞాని గురువులు బోధించుచుండిరి. అట్లా పరమశివుఁడు పార్వతీదేవికి యుపదేశించిన విధానం బెట్లనిన.

శ్లో॥ ఉపదేశ మయాదేవి గురుమార్గేణదర్శితః।
గురుభక్తి స్థదాధ్యానం సకలం తవకీర్తితః॥

తా. ఓపార్వతీ గురుస్వామివల్ల దృఢమైనబోధ భక్తిచేత సదా ధ్యానమును దర్శనమును నెఱుంగనగును.

శ్లో॥ దుర్లభం త్రిషులోకేషు తచ్ఛృణు ష్వనదామ్యహం।
గురుబ్రహ్మ వినానా న్యత్సత్యం సత్యం వరాననే॥

తా. ఓపార్వతీ మూడులోకములకు దుర్లభమైన నీ రహస్యమును నీకొరకు చెప్పుచున్నాను, గురువనే బ్రహ్మముగాక వేరేమియు సత్యమైనదిలేదు ఇదేసత్యం ఇదేసత్యం.

శ్లో॥ గురుం పరాత్పరం ధ్యేయం నిత్యమానందకారకం।
హృదయాకాశమధ్యస్థం శుద్ధ స్ఫటికసన్నిభం।
స్ఫటిక ప్రతిమారూపం దృశ్యతే దర్పణేతథా॥

తా. బ్రహ్మరుద్రాద్యఖిల దేవతలును, ధ్యానముచేయుట కర్హమైనట్టి హృదయాకాశ మధ్యభాగమున పరిశుద్ధ స్ఫటిక మణికాంతితో చేయబడిన బొమ్మరూపు దర్పణమందు ప్రకాశించునట్లు నిర్మలమదిలో ధ్యానించతగ్గది.

శ్లో॥ తథాత్మానం చిదాకారం ఆనందం సోహమిత్యతః।
అంగుష్టమాత్రః పురుషై ర్ధ్యాయతే చిన్మయేయధ॥

తా. అంగుష్ఠ ప్రమాణమై ముముక్షువులచేత ధ్యానముచేయ బడు స్వరూపము, సోహంబనెడు ధ్యానమువల్ల చిదాత్మాకారమగు ఆనందమయకోశమున నాత్మైక్యమును బొందుదురు.

వి.—లోకంబున సద్గురువులు తమశిష్యుల హృదయగుహాయందు ఈశ్వర తేజస్సును చూపించి ఆయీశ్వర శక్తిని సదా ధ్యానించమని బోధించెదరు. వారివారిధ్యానమందు (యద్భావం తద్భవతి) అనెడి న్యాయంబుగా ఫలముబొందంగలరని ఏకనిష్ఠయందు ధ్యేయమూర్తిని ధ్యానించి తన్మయమందుచుండెడి జీవులు పునర్జన్మములనుపొందరనిన్ని, అపరిపూర్ణులు జన్మములకు వచ్చుచుండెదరనిన్ని, సగుణధ్యానమున దృఢమైనవారలు నిర్గుణ బ్రహ్మానందమందెదరని బోధించెదరు.

శ్లో॥ నకాష్ఠే విద్యతేదేవో నపాషాణమృణ్మయే।
భావేతు విద్యతేదేవ స్తస్మాత్ భావేన భావ్యతే॥

తా. దేవుడు కట్టెయందును, జాతియందును, మంటియందును లేదు. భావమునందు (హృదయ గుహాయందు) తెలియును. కాబట్టి మనస్సుచేతనే దేవుని భావించవలయును.

శ్లో॥ తీర్థేదానే తపోయజ్ఞో కాష్ఠే పాషాణకేసదా।
శివం పశ్యంతి మూఢాత్మ శివోదేహే ప్రతిష్ఠితః॥

తా. తీర్థములయందును, దానములయందును, యజ్ఞములయందును, కట్టెలయందును, శిలలయందును, మూఢులు శివుని వెదకెదరు. (పరమాత్మ) తనదేహమందే యున్నాడు.

వి.—జ్ఞానియగువాడు పునర్జన్మముబడయకుండుటకు తనయొక్క హృదయమందే పూజించవలయును. బాహ్యపూజ నిగ్రహించవలెను (ఆత్మస్వరూపము) నుపాసించతగినది ఎంతవరకు ఆత్మతత్వము తెలియంగబడదో అంతవరకు అనేక కర్మలను మనస్సును శుద్ధిపరచుటకై దేహశుద్ధికై జప తప యజ్ఞములు తీర్థయాత్రలుచేయవలయును. తనవివేకము

చేతనే మనస్సును స్వాధీన పరచుకొనందగు, స్వాధీనమైన మనస్సుగల యోగీంద్రులు మనస్సును సేవకునిగను మంత్రివలెను మండలాధిపతిగను మనస్సును స్వాధీనములో నుంచుకొందురు. అట్టి స్వాధీనమైన జ్ఞానులు మరణానంతరము స్థూలశరీరమునవలి సూక్ష్మశరీరములతో భువర్లోకమున పరిపూర్ణ బ్రహ్మానంద సుఖమనుభవించుచుందురు. అపరిపూర్ణులు భువర్లోకమున యాతనా శరీరములతో తమ తమ ధ్యానసంకల్పములకు తగినట్లు సంభవించెడు నరకమనుభవించి తిరుగా జన్మించెదరు.

సర్వదోషనాశము.

శ్లో॥ జ్ఞానిన సర్వపాపాని విద్యతే నాత్రసంశయః।
క్రీడన్నపి నలిప్యేత పాపైర్నానావిధైరపి।

తా. జ్ఞానికి సకల పాపములును నశించుచున్నవి సంశయము లేదు. వానికి పలువిధములైన పాపములు సంభవించినను నిర్మలభక్తుడగుటచే అవి వానినంటవు.

శ్లో॥ మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః।
బంధాయ విషయాసక్తం ముక్త్యై నిర్విషయం స్మృతమ్॥

తా. ఈ సకల ప్రపంచమున్ను మనస్సే, మనుష్యునియొక్క బంధమునకున్ను శత్రువును మనస్సే, మోక్షమునకు కారణమైనది మనస్సే, విషయాశక్తితోగూడినది బంధమనియును, నిర్విషయమనస్సు ముక్తిగా నెఱుంగనగును.

వి.—మనస్సునడంచుటకు అభ్యాసముజేయవలయును. నెట్టివారిని మదియందునిల్పి పూజింతెమో వారితేజస్సు మదియందు ప్రవేశించి ఆయాస్థితికి దెచ్చుచుండును.

గురుస్తుతి.

శ్లో॥ గురుచరణం భవహరం శరణాగతాభరణమాత్మసుఖకరమ్।
మరణభయామత్తరం తరుణారుణ కిరణమహామీడే॥

తా. సంసారదుఃఖమును (పాపమునులేక జన్మమును) బోఁగొట్టునదియును, ఆశ్రితులను (శరణాగతులను) సంరక్షణము చేయునవియును, (పునర్జన్మము నశింపజేయునదియును) అగు గురువుయొక్క చరణకమల బాలారుణ ప్రకాశముచేత నావరింపబడిన నేను (అట్టి చరణములను) స్తోత్రము చేసెదను.

వి.—భక్తిపురస్సరముగా గురువునునాశ్రయించిన శిష్యునికే సదుపదేశమును గురుప్రసాదంబునులభించును. సద్యోముక్తియొనగూడును.

చ. తలపగమూలదుంప పరమార్థము దెల్పను శక్యమేభువిన్।
బలిమిని యాత్మగుట్టు మదిభావనసేయగ బ్రహ్మతత్త్వమున్।
గలుగును ముక్తిజీవులకు కావున నాత్మనిధానదృశ్యమిా।
సలలిత సత్స్వరూపమని చాటును వేమన లోకమెల్లెడన్॥

తా. వేమనయను యోగివర్యుఁడు లోకులెల్లరును మాయలోఁదగిలియున్నారని దెలసి పరబ్రహ్మముయొక్క నిశ్చయము దెలియుటకు ఆత్మవిచారము చేయవలయుననియును, ఆత్మవిచారముచేతనే ముక్తికలుగుననియును, ఆత్మ యెరుగవలయు ననియును, యిదితప్ప అనాదిగాయుండుమూల కందమైన కర్మనుగూర్చి విచారించి ప్రయోజనములేదనియును, మఱియు దానిదెలసికొనుటకు ఎవ్వరికి సాధ్యముకాదనియును, బోధించెను. (మాయాచావిద్యాచ స్వయమేభవతి) అనిజెప్పియున్నది.

భగవద్రూప వివరణము.

శ్లో॥ నారాయణో ఽక్షరోఽనంత సర్వవ్యాపి నిరంజనః।
తేనేద మఖిలం వ్యాప్తం జగత్స్థావర జంగమమ్॥

తా. నాశరహితుఁడును, ఆద్యంతములులేనివాఁడును, సర్వవ్యాపియును, పరిశుద్ధుఁడును అగు నారాయణుండు స్థావర జంగమాత్మక ప్రపంచంబంతయు వ్యాప్తమైయున్నది. భగవంతుం డొక్కఁడే సకల ప్రపంచమై యున్నాఁడని భావము.

శ్లో॥ యథాశివ స్తథావిష్ణు ర్యథావిష్ణు స్తథాశివః।
అంతరం శివవిష్ణ్వోశ్చ మనాగపి నవిద్యతే॥

తా. శివుండెట్లో అట్లు విష్ణువు, విష్ణు వెట్లో అట్లు శివుడు, శివ విష్ణువులకు కొంచమైనను భేదములేదు.

శ్లో॥ ఏకమేవా ద్వయం బ్రహ్మ నేహ నానా స్తికించన॥

తా. రెండవదిలేని బ్రహ్మ మొక్కటేయున్నది ఇచ్చట వేరే మియు కొంచమైననులేదు.

శ్లో॥ బ్రహ్మసర్వమిదం విశ్వం విశ్వాతీతంచ తత్పదమ్।
వస్తుతస్తు జగన్నాస్తి సర్వం బ్రహ్మైవ కేవలం॥

తా. ఈ సకలప్రపంచమును బ్రహ్మమే, ఆ బ్రహ్మమే ప్రపంచము నందు శ్రేష్ఠమైనది వాస్తవముగాజూడ తానుగాకజగత్తులేదు సర్వమును బ్రహ్మరూపముగానున్నది.

వి. బ్రహ్మము అనిర్వాచ్యము, అఖండస్వరూపము, పరబ్రహ్మ ము, అట్టి పరమాత్మ స్వరూపమును (గుడ్డివాడు తనముందరియుండు వస్తువులను చూడంజాలడుగదా) అట్లెగురుశిక్షపొందనివాడు బ్రహ్మము నెఱుగం జాలడు.

శ్లో॥ తపేద్వర్ష సహస్రాణి ఏకపాద స్థితో నరః।
ఏతస్యధ్యానయోగస్య కలాం నార్హంతిషోడశీమ్॥

తా. మనుష్యుడు ఒకకాలితో నిలచి వెయ్యిసంవత్సరములు తపస్సుజేసినను అది ఆత్మధ్యానముయొక్క పదునారింట నొకభాగము నకు సమముకాదు.

చిత్తసంసార కారణము.

శ్లో॥ చిత్తాంతరేవసంసారః కుంభాంతః కుంభఖం యథా।
చిత్తనాశేన సంసారః కుంభనాశేన కుంభఖమ్॥

తా. ఘటమున ఘటాకాశమెట్లు, అట్లు చిత్తమునందు సంసార మున్నది, ఘటమునాశనమైన ఘటాకాశములేనట్లు, చిత్తమునాశమైన మీాద సంసారము నశించుచున్నది.

శ్లో॥ సర్వచింతాం పరిత్యజ్య సావధానేన చేతసా ।
నారాయణాను సంధ్యేయో యోగసాంబ్రాజ్య విచ్ఛతి॥

తా. యోగసాంబ్రాజ్యమును గోరినవాడు సమస్తమైన చింత లనువిడచి సావదాన మనస్కుడై నారాయణ శబ్దవాచ్యుడైన పర మాత్మ (నారాయణ) అని అనుసంధానము ధ్యానముచేయవలయును, జీవుడు తన్ను సకలభూతములయందును, సకలభూతములుతనయందును, జూచుచుండువాడు బ్రహ్మమును బొందుచుండును. నాపరబ్రహ్మము నిత్య ముగను శుద్ధముగను జ్ఞానస్వరూపముగను అద్వితీయుండుగను తురీయ మైనదిగను నుండు బ్రహ్మము (నేనై యున్నానను) నదే పరమపదము (మోక్షస్థానము) అని యెంచవలెను.

శ్లో॥ మనస్థం మనమధ్యస్థం మధ్యస్థం మనవర్జితం।
మనసా మనమాలోక్య స్వయం సిధ్యంతియోగినః॥

తా. మనస్సు మనస్సుచేతనే యోగులుజయించుచుండవలెను, జయించువారలు అర్చిరాదిమార్గంబగు శుక్లపక్షమియను (జ్ఞానమార్గ మున) బోవు బ్రహ్మోపాసకులుక్రమముగాముక్తినిజెందెదరు. ధూమమా ర్గంబగు కృష్ణపక్షమియను (అజ్ఞానమార్గమున) బోవు కర్మయోగులు చంద్రలోక (స్వర్గమున) కర్మక్షయమునదరకునుండి తిరుగా జన్మమునకు వచ్చుచుందురు. నిస్సంకల్పయోగీశ్వరులు యీశ్వరాంశమునందు గలి యుదురు. నిప్పునందు వెడలు మిణుగురులు నిప్పేయగుచుండునుగదా అట్లే లాందరునందుండు అద్దములమురికినితుడిపించిన స్పష్టముగా ప్రకా శించును గదా, అట్లే మనకామక్రోధ మధమాత్సర్యాది మాలిన్యగుణ ములఁ బోగొట్టుకొనిన ఈశ్వరాంశమగు తేజంబున గలియవచ్చును.

సర్వం మనోమయము.

శ్లో॥ మనఏవ జగత్సర్వం మనఏవ సదారిపుః।
మనఏవ హి సంసారో మనఏవ జగత్త్రియమ్॥

తా. ఈ సకల ప్రపంచమును మనస్సే మనస్సేపుమను (శత్రువుగానున్నది) సంసారముగానున్నది త్రిలోకములు మనస్సే యగుచున్నది.

ప్రపంచము సద్రూపము.

శ్లో॥ అస్తిచేద స్తితారూపం బ్రహ్మైనా స్తిత్వ లక్షణమ్।
అస్తిత్యుక్తే జగత్సర్వం సద్రూపం బ్రహ్మతద్భవేత్॥

తా. ఉన్నదియనెడువస్తువు ఉండునెడల అట్లున్నదనెడి లక్ష్యము బ్రహ్మమే, జగత్తువున్నదనగా అట్లుండుజగత్తు మొదలగునవి యన్నియు సద్రూపమైన బ్రహ్మమేయగును, సమస్తము బ్రహ్మమేయనిభావము.

ప్రపంచము చిద్రూపము.

శ్లో॥ భాతీయుక్తే జగత్సర్వం భానం బ్రహ్మైవ కేవలమ్।
మరుభూమా జలంసర్వం మరుభూమాత్రమేవ తత్।
జగత్త్రయ మిదం సర్వం చిన్మాత్రం స్వవిచారతః॥

తా. జగము కనుపడుచున్నదికదా, యనగా అట్లు కనుబడున దియును (బ్రహ్మమే) మరుభూమియందుతోచునట్టి జలమంతయు(విచారించగా) మరుభూమిగానేయున్నట్లు (జలముకానట్లు) తనస్వరూప విచారమువల్ల త్రిలోకములును చిత్స్వరూపముగనే యున్నది అనగా బ్రహ్మమే ప్రపంచముగా గనుపడుచున్నదని భావము.

ప్రపంచానందరూపము.

శ్లో॥ దృశ్యతే శ్రూయతేయద్య ద్బ్రహ్మణో న్యన్నతద్భవేత్।
నిత్యశుద్ధ విముక్తైక మఖండానంద మద్వయమ్॥

తా. ఏదేది కనుబడుచున్నదో ఏదేది వినబడుచున్నదో అవి యంతయు బ్రహ్మముతప్ప వేఱుకాదు ఆబ్రహ్మము నిత్యమై శుద్ధమై బంధరహితమై అఖండానందమై రెండవది లేనిదై యున్నది.

సర్వశబ్దవాచ్యుడు పరమాత్మ.

నారాయణ శ్శివో విష్ణు శ్శంకరః పురుషోత్తమః।
ఏతేషు నామభిర్బ్రహ్మ పరంప్రోక్తం సనాతనమ్॥

తా. నారాయణుడు శివుడు విష్ణువు శంకరుడు పురుషోత్తముడు అను నీ నామములయందు ఏనామముచేతనైనను శాశ్వత పరబ్రహ్మముగా చెప్పఁబడును.

వి. జగత్కారణమైన పరమాత్మ గుణరహితుడైనను రజోగుణమును స్వీకరించి బ్రహ్మస్థితినిబొంది సృష్టి చేయుచున్నాడు సత్వగుణప్రధానుడై విష్ణుస్థితినిబొంది దర్మాధర్మములను పాలించుచున్నాడు తమోగుణప్రధానుడై రుద్రుడు ప్రపంచమునంతయు నశింపఁజేసి త్రిలోకములను స్వప్నమువలె జేయుచున్నాడు నిర్గుణుండైనను త్రిగుణములతోఁగూడి యున్నాడని భావము. త్రిలోకములు స్వప్నమువలె మిథ్యయని, పరమాత్మయొక్కఁడే సత్యమని యెంచనగు, అట్టి కేవలబ్రహ్మము మనోజయముచేతనే యోగీంద్రులు పొందుచుండెదరు.

మనోజయోపాయము.

శ్లో॥ అధ్యాత్మ విద్యాధిగమ స్సాధుసంగతి రేవచ।
వాసనాసం పరిత్యాగః ప్రాణస్పంద నిరోధనమ్।
ఏతస్తాయుక్తయఃపుష్టా స్సంతిచిత్త జయేక్రమాత్॥

తా. బ్రహ్మవిద్యాభ్యాసము ౧, సాధుసంఘము ౨, వాసనాపరిత్యాగము ౩, ప్రాణస్పందనిరోధము౪, (అనునీనాల్గుసాధనములు) వుపాయములు మనోజయమునకు తగియున్నవి. శాస్త్రములు జదువుట ౧, సద్గురువుల నాశ్రయించుట ౨, మలినవాసనలువిడుచుట ౩, వాయువుయొక్క చలనమడ్డగించుట, ౪.

వి. మనస్సుశాంతివలన ధర్మపత్నివలెనగును ఆత్మసంరక్షణార్థమై తండ్రివలెనగును మనస్సు ఉత్తమపథము నొసంగుటకు సుహృత్తమగుచుండును.

జీవన్ముక్తులు.

శ్లో॥ జీవన్ముక్తా నజీవంతి సుఖదుఃఖ రసస్థితే।
ప్రకృతే నార్థకార్యేణ కించిత్కుర్వంతివానవా॥

తా. జీవన్ముక్తులు సుఖదుఃఖములయొక్క అనుభవముగలవారుగ నుండరు అయినను ప్రకృతి సంబంధమైన కార్యములు కొంచముచేయుచు న్నారు కొంచముచేయరు జీవన్ముక్తులు యిష్టానిష్టములనుగూర్చి సంతోషమును దుఃఖమును బొందరనియును ప్రపంచసంబంధమైన కార్యములు కొన్నిటినిచేసియు చేయకయుందురు.

వి. సంసారమందిచ్ఛలేనివాడును, సంప్రాప్తమైన సుఖదుఃఖములు బొందనివాడును, సంతోషము, అసూయ, భయము, క్రోధము, కామము, కార్పణ్యము, మనస్సు, ఆకాశమువలె నిర్మలముగానుండు వాడును, చిన్మాత్రమైన పరమపావనపదమందు నిశ్చలమనస్కుడై యుండు వాడును, మనోవృత్తి నిద్రయందున్నట్టి వానివలెనుండువాడును, స్వస్వరూప, సహజామనస్క, లక్షమందుండు వాడును, జీవన్ముక్తుడని చెప్పం బడును.

విదేహముక్తిలక్షణము.

శ్లో॥ జీవన్ముక్త పదం త్యక్త్వా స్వదేహే కాలసాత్కృతే।
విశత్యదేహ ముక్తత్వం పవనోఽస్పందతామివ॥

తా. జీవన్ముక్తుడు తనశరీరమును కాలాధీనముజేసి చలన స్వభావముగల వాయువును స్తంభించి మైత్రాదిగుణ సంహితంబైన సత్వోపాధిని విడిచి విదేహముక్తిని పొందును.

వి.—సత్వోపాధికలవాడు జీవన్ముక్తుడు, సత్వోపాధి లేనివాడు విదేహముక్తుడు, విదేహమనగా దేహములేనివాడు, దేహములేనివాడ నగా జననమరణములేనివాడు, అనగా వాయువును స్తంభించు యోగ మువలన దేహశుద్ధినిబొందుచుండునని తెలియందగును. విదేహముక్తునకు

శరీరోపాధులులేవు గనుక నీవు నేననువాడు అనెడి వ్యవహారములులేవు కాబట్టి తురీయాతీతదశయని యెఱుంగునది.

మహావాక్యమహిమ.

శ్లో॥ వేదాంతానాం మహావాక్య శ్రవణేన తథైవచ।
మననేన తథాదేవ ధ్యానేన పరమాత్మనః।
ప్రత్యక్ బ్రహ్మైక్యతా జ్ఞానం లబ్ధ్వాయాతి పరం పదమ్॥

తా. వేదాంతముయొక్క మహావాక్యమును వినుట వలనను, మననము చేయుట వలనను, ప్రకాశ స్వరూపియైన పరమాత్మయొక్క ధ్యానము వలనను, జీవబ్రహ్మైక్యమునొంది ఉత్తమమైన పదమును (మోక్షమును) బొందుచున్నాడు.

శ్లో॥ మహావాక్య ప్రకరణం సాక్షాచ్చిన్మయయం పరమ్।
ముముక్షూణాంచ వక్తవ్యం నాన్యేషాంచ కథంచన॥

తా. శ్రేష్ఠమైనదియునగు మహావాక్య ప్రకరణమును ముముక్షువులకు (మోక్షాపేక్ష కలవారలకు) చెప్పదగినది ఇతరులకు ఎప్పుడును చెప్పగూడదు.

మహావాక్యచతుష్టయము.

శ్లో॥ ప్రజ్ఞానం బ్రహ్మచేత్యాది మహావాక్య చతుష్టయమ్।
మహావాక్య చతుర్వాక్యం ఋగ్యజుస్సామసంభవమ్॥

తా. ప్రజ్ఞానం బ్రహ్మ అను నీమొదలగునాల్గువాక్యములు మహావాక్యములనబడును. ఋక్, యజుస్, సామము, అను వేదములయందుండి పుట్టినవి.

౧ ప్రజ్ఞానం బ్రహ్మ శ్రేష్ఠమైన జ్ఞానమే బ్రహ్మము.

౨ అహం బ్రహ్మాస్మి నేను బ్రహ్మముగా నున్నాను ఇది గురూపదేశమొందిన శిష్యుడు నేనే బ్రహ్మమును బొందినానని భావించునట్టి వాక్యము.

3 తత్వమసి అదినీవై యున్నావు అనగురువు శిష్యునకు దేహమందున్నట్టి నీయాత్మ బ్రహ్మముఅనిగుర్తించి తెలియజేయునట్టివాక్యము.

౪ అయమాత్మా బ్రహ్మము ఈఆత్మ బ్రహ్మమని గురువు శిష్యునకు దేహమందుండు నీయొక్క ఆత్మయే బ్రహ్మముఅని గుర్తించి తెలియజేయునట్టి వాక్యము.

వి.—పరబ్రహ్మము ప్రతినిత్యము అభ్యసించుస్వభావముగలవానికి చక్కగా దెలియును, ఆ సనాతనమైన పరబ్రహ్మము సూక్ష్మముగానుండుటవలన ఇట్టిదని చెప్పుటకు సాధ్యముకాదు, సంయోగమువలననే ఆ బ్రహ్మమును చక్కగా దెలియదగినది, స్వానుభవంబుచేతను, యోగంబుచేతను, బ్రహ్మం బెటువంటిదనవలయునేగాని చెప్పుటకు సాధ్యము కాదని భావము.

ప్రణవధ్యానము.

శ్లో॥ ప్రణవోహి పరబ్రహ్మ ప్రణవః పరమం పదమ్।
ప్రణవం సర్వ తేవాద్యం సర్వదేవ మయం విదుః।
సర్వేషాంచైవ మంత్రాణాం ప్రణవః ప్రాణఉచ్యతే॥

తా. ప్రణవమే పరబ్రహ్మము, మోక్షపదము, సకలవేదములకు మూలము, సకలదేవతులకు సకలమంత్రములకు జీవమైయున్నట్టు జెప్పఁబడుచున్నది.

వి.—ఓంకారమునందు నాల్గువేదములు కలిగెను, సకల స్వరములు కలిగెను, సర్వమును చరాచరంబులు ఓంకారముననే కలిగెను, ఓంకారమువిల్లుగాను, ఆత్మ భావముగాను, బ్రహ్మముగుఱిగాను, చెప్పఁబడెను. యుక్తమైన మనస్సుచేతను, సూక్ష్మ దృష్టిగల వారిచేతను, (బ్రహ్మము) చూడబడుచున్నది.

శుద్ధరాజయోగధ్యానము.

శ్లో॥ సోహం చిన్మాత్రమేవేతి చిన్తితం ధ్యానముచ్యతే॥

తా. చిన్మాత్రంబైన బ్రహ్మమేనేనుఅని చింతించుటె ధ్యానమని చెప్పంబడును.

వి.—ఈకనుపడునట్టి ప్రపంచము లేనిదియు, రాగద్వేషనాశన మును జ్ఞానముచేత కలుగుచుండగా బుట్టెడు ఆనందము సమాధియని జెప్పఁబడును. సంకల్పవికల్పములు నశించినమనస్సు ఆత్మయందు ఏకమ గుట సమాప్తి, బ్రహ్మమే నేను భావించుటవల్ల ఆత్మశక్తి స్వరూపావస్థ కల్గుటే సమాధి, అట్టి సమాధిలో గాలిలేనిస్థలమందలి దీపముమాదిరి నిశ్చలమైనదో నిర్వికల్పసమాధియగును అదియె (శుద్ధబ్రహ్మానందస్వరూ పసమాధి) యగుచున్నదని గ్రహించందగు, ఇట్టి మర్మంబులు మహే శ్వరుం డుమాదేవికి తెలియం జేయుటెగాక గురుగీతలు ఉపనిషత్తులు యోగశాస్త్రంబులు తేటతెల్లంబుగాబోధించుట మద్గురు సాంప్రదాయ కంబుగా ఏనెఱింగి లోకంబునభక్తులకై సులభోపాయంబుగా తాత్పర్య విశేషార్థములతోజెప్పియున్నాడను, గాన మనజననమరణ ప్రవాహంబు దాటించుసద్గురుని వెదకి శరణమొందిన వో ప్రతిఫలమునందవచ్చుంగదా యనెడు శలంపే నెదనుంకించి నీగ్రంథముచే తత్వజ్ఞాన మంకురింపఁజేయు టకుం గొన్నిసులభోక్తులు శ్లోకములు పద్యములు తాత్పర్య విశేషార్థ ములు జెప్పియున్నాడ నిందలి తత్త్వజ్ఞాన మార్జింపం దొడరు సుజ్ఞాను లకు తత్త్వజ్ఞానోదయము సహృదయమ్మున బ్రకాశించి ప్రసన్నచిత్త భరితాంతరంగులరై యుత్కృష్ట పరిపూర్ణ బ్రహ్మానంద సుఖమనుభ వించుచుండునట్లు జేయుటకై భగవంతుని హృదయాంభోజమునందు దేజరిల్లఁ స్మరించుచుండెద.

క॥ ఇది జదివిన ఆనందం బిది పరమ సుఖంబు వినుట కిది మేలుసుమీ।
ఇది సద్బ్రహ్మానందం బిదియమృతపదమునిచ్చు నిలభక్తులకు॥

సద్రూప చిద్రూప సందర్శనము.

సమాప్తము.

శ్రీ ర స్తు.

శ్రీ గణేశాయనమః.

శ్రీ రామచంద్ర గురు పరబ్రహ్మణే నమః.

అ చిత్కళా సంపత్తి.

దేవ గురు పండితుల స్తోత్రము.

సీ. శ్రీవిష్ణురాజును చిత్తాబ్జమునునుంచి బ్రహ్మనుమది జేర్చి ప్రస్తుతించి।
పరమేశునెప్పుడు బాయకపూజించి విఘ్నమూర్తిని చిత్తవీధినిల్పి।
కాళికాదేవిని కన్నెరలో నెంచి తాతతల్లిని వేడి తలపునించి।
భారతినోరార బల్కుటకర్చించి దైవశిఖామణి దలచిగురుని।
పండితవిధేయుడై యేను భాసితముగ।
సీసశతకంబు జెప్పెద వాసిగాను।
వసుధ మూర్త్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

అనుభవానందపరుల స్తోత్రము.

సీ. బ్రహ్మోహమస్మియ న్బ్రహ్మాత్తములకు
ప్రణతులు పల్మారు పరిగణించి।
యద్వైతభావంబు నాత్మసమాధిలో
నందుచుంచెడివారి నాత్మదలచి।
తత్వార్థములనెల్ల తరచితత్వయుతైన
తాపసోత్తముల చిత్తమునునుంచి।
నాచార్యులను జేరి యభ్యాసయోగంబు
నాచరించెడివారి కందముగను।
జెప్పబూనితి గురుకీలు మెప్పుగాను।
వినయ భయభక్తులింపున విశ్రుతమగు॥ వసుధ॥

కవులస్తోత్రము.

సీ. ఆంధ్రలక్షణగతు లభ్యసింపగలేదు గణయతిప్రాసాది గతులెఱుంగ।
శబ్దార్థదోషము ల్చదివియుండగలేదు శాస్త్రార్థనిర్ణయ సరణులెఱుగ।
కవితాప్రసంగంబు కలనైన నెఱుగక కృతిజేయబూనితిహితవుగాను।
తప్పులుప్పనుజూచియొప్పుగాదిద్దుట గురుభావమైయున్నగౌరత లేదు।
ప్రజ్ఞనూహింప దగునార్య విజ్ఞకోటి।
లోక హితమాచరించితి శ్రీకరముగ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

శివుడు భవానికుపదేసించుట.

సీ. శ్రీకంఠుడీవిద్య జెప్పెభవానికి కృపను రుక్మిణికి శ్రీకృష్ణుడొసగె।
శ్రీరామమూర్తియు సీతకుబోధించె వాయుజునకుసీత వరుసదెల్పె।
శంకరాచార్యులీ శాశ్వతగురుబోధ జిజ్ఞాసులకుదెల్పె జితషడంగ।
సద్గతికోరకేను మద్గురుప్రార్థించి మానసగురునిష్ఠ బూని నిలిచి।
యుత్తమజ్ఞాన నిలయమా యుక్తిదగిలి।
పూర్ణభావంబు ప్రకటింప బూనినాడ॥ వసుధ

సీ. సకల వేదాంతార్థ సారమౌ జ్ఞానంబు
కాళికాంబకు చంద్రమౌళిదెల్పె।
గురుతుగా పరతత్వ గోప్యంబు గనుమని
కోర్కెలు దొలగించె కుమరుగాను।
యిదియోగరాజంబు నీప్సితార్థమునిచ్చు
తెల్విలో తెల్విని తేటపరచు।
భుక్తిముక్తులకిదే యుక్తియౌనుమ్మని
శ్రీరామతత్వంబు గౌరికొసగె।
పరచిదాకాశ కైవల్య ప్రాప్తిపొందు।
మనుచుబోధించె నిటలాక్షు డద్భుతముగ॥ వసుధ॥

సీ. శ్రీమనోరాముని చిన్మయాకారుని స్థిరమతిగీలింప జేసెశివుడు।
దేవుడుజగమెల్ల దేదీప్యముగ వెల్గు ధీజితాంతరవిద్య దెల్పెశివుడు
ఆదికనాదియా ననుభవభావంబు నందుచుండెడిసౌజ్ఞ నాలెశివుడు।
యెండమావులతీరు నెఱిగెడిలోకంబు నేమిలేదనిజెప్పి యేలెశివుడు।
పట్టులోపట్టు నిలకడ ప్రతిభజూపి।
జెప్పి నిర్దోషగమ్యంబు జేర్చెశివుడు॥ వసుధ॥

విశ్వరూప సాక్షాత్కారము.

సీ. విశ్వరూపబ్రహ్మ వేదాంతవేద్యుండు
విశ్వమయుండుగా వెలయుచుండు।
విశ్వమయబ్రహ్మ వేద్యమాగురిలోన
విజ్ఞానసమదృష్టి విడుగుచుండు।
వినయవిధేయుడై వివరించి గురుసంజ్ఞ
బ్రహ్మతన్మయమాని ప్రబలుచుండు।
దృక్స్వరూపముమది దృఢముగాచింతించి
జూచెడుదానినే జూచుచుండు।
నచల పరిపూర్ణ బ్రహ్మం బనాతరుండు।
జూడజూడంగ నిర్వాణ సుఖమెయగును॥ వసుధ॥

పరమాత్మ విచారణ.

సీ. సర్వజీవులయందు సాక్షియైపరమాత్మ
యేకరూపంబున నెడపకుండు।
పంచభూతములకు ప్రాపగుదేహంబు
పుట్టుచావులయందు బొదలుచుండు।
పుట్టుచావులులేని పూర్ణసుజ్ఞానియై
దిట్టరియైయుండు ధీజితుండు।
ఫాలమందునబ్రహ్మ పదవియేచింతించి
పట్టువిడనియోగి పరముగాంచు।

సద్భుతాకారవిశ్వేశు నాత్మనిలిపి।
నిత్యపరిపూర్ణ బ్రహ్మమె నిబ్బరించు।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

గురువిచారణ.

సీ. గురుడనగా బ్రహ్మ గురుడనగావిష్ణు
గురుడనరుద్రుండు పరమగురుడు।
మాయనగామాయ మాయనగా బ్రహ్మ
గురుసంజ్ఞలోనుండు గోప్యమిదియె।
మాయనగాజీవి మాయనగా బ్రహ్మ
బాయనియైక్యంబు బరగుగురుడు।
అజ్ఞానమెజగత్తు సుజ్ఞానమే బ్రహ్మ
మొదటియెవరిములో మూలమాత్మ।
ఇట్లు గురుగీతలందున యింపుమీర।
జెప్పియున్నట్టిభావంబు జెందవలెను॥ వసుధ॥

ఉపదేశ ప్రభావము.

సీ. ఉపదేశమనుమాట నూహింపదగునిట్టు
లర్ధవిశేషంబు నాత్మయందు।
ఉపమనసద్గురు నుపక్రియలందుట
దేశమనగ మనో నాశముక్తి।
వెలిప్రపంచక్రియ తెలివిచేగుర్తించు
తెలివియేగురుశక్తి తెరవుపరము।
చిత్కళాపూర్ణమె చిదచిద్విలాసమై
గోచరించెడియుక్తి గోప్యమంది।
పట్టుపుపమను తన్మయ పట్టువిడక।
తత్త్వమస్యాదిలక్ష్యుడై తగుటెముక్తి॥ వసుధ॥

ఆత్మపూజా విధానము.

సీ. హితమతినై నేను పతితపావనురాము
    నుతులొనర్చెడిభక్తి నుడివినాను।
రామునిమదిలోన రమ్యంబుగానుంచి
    పూజించుక్రమమిందు బూన్చినాను।
విశ్వరూపమునంటు వితరణజ్ఞానంబు
    తెల్వితెల్వికిసాక్షి దెల్పినాను।
విజితమానసభక్తి విశదీకరించితి
    సతిపథగురుమంత్ర మంకురించి।
జన్మమరణాద్యవస్థల జాడమీరి।
బ్రహ్మమందైక్యమగుటయే పరమపదవి॥ వసుధ॥

సృష్టిప్రభావము - పంచరత్నములు.

సీ. బ్రహ్మంబునెంచగా బహిరంతరాత్మయై
    బయలందుపూర్ణుడై బరగుచుండు।
బ్రహ్మమాకాశ సద్బ్రహ్మ నిరవధిక
    ఖం బ్రహ్మమనిశ్రుతు ల్గణుపుచుండు।
ఆకాశమునవాయు వనుగతమై బుట్టె
    నావాయువందున యగ్నిబుట్టె।
నగ్నియందునజల మనుమేయముగబుట్టె
    జలమునపృథివియు జాతమయ్యె।
పృథివియం దోషధులుబుట్టె నథగతముగ
నోషధిరసంబుజీవులై యొప్పెజగము॥ వసుధ॥

సీ. సృష్టికాదిని పరమేశునం దొకశక్తి
    త్రిగుణకల్పనవల్ల త్రివిధమయ్యె।
రాజసశక్తిలో రంజిల్లుబ్రహ్మయై
    సృష్టించు భువనముల్ శ్రేష్ఠముగను।

సాత్వికశక్తిలో సంభవమైహరి
పాలించుభువనముల్ ప్రభువునగుచు।
తామసశక్తిలో తక్కనిరుద్రుండు
లయకర్తగానుండు నియతిగాను।
సృష్టియును స్థితిలయములు వ్యష్టియందు।
బుట్టి నాశనమగుచుండు పొలుపుమీఱ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

సీ. విత్తనమొక్కటునే వృక్షంబు బుట్టుట
వృక్షంబుజగమున వృద్ధిజెందె।
విత్తులోసారమే వివరింపజీవులు
స్త్రీపుంసబీజమై చెలగుచుండు।
బీజమేజీవాత్మ బిలముశరీరంబు
సంసారమందుండి హింసకోర్చి।
పలుతెఱంగులకర్మ పాకంబులనుజిక్కి
ప్రారబ్ధములయందు ప్రవణుడయ్యె।
చావుపుట్టువు నీరమై జగమునిండె।
జీవిసంకల్పమునజిక్కి దోనగనషు॥ వసుధ॥

సీ. పుట్టినపసిబిడ్డ పుడమిగాంచుటలేదు
అట్టియీజగమున నెట్టుపెరిగె।
జీవుడుదేహంబు జెలువొంద మనసును
నాదినీమూడున్న యర్థమయ్యె।
ఐవియుండిజగముతా నెఱుగకున్నందుకు
నేమికారణమొ నీవెఱుగుమింక।
కొన్నిదినములుతా కొనసాగిజగమున
వింతవింతలువిన విశదమగును।

యిట్టిగోప్యముగురుజేరి ముట్టిగనిన
యతివరేణ్యుడు కైవల్య మందుచుండు॥ వసుధ॥

సీ. మాయయేజగములు మాయయేజీవులు
మాయయేు మంత్రముల్ మదినెఱుంగు।
మాయనెల్లగురుండు మాటుమాయముగజేయు
మార్గముమదిజూపి మమతెసడచు।
మంత్ర తంత్రములచే మదినెఱంచినతోడ
మనసుధ్యానమునందు మహితమగును।
మహితమానిజజ్ఞప్తి మఱిగినతోడ
మదిలోనివృత్తులు మాటుమణగు।
వృత్తులుడిగినఱిచ్చలో మత్తుడగుచు
శుద్ధచిన్మాత్రుడై యుంట సుఖమువడయు॥ వసుధ॥

సంసార సంగ్రహము - నవరత్నములు.

సీ. పతిపతులిలలోన సౌఖ్యంబుగానున్న
కామాదిభోగముల్ గలుగుచుండు।
పతిపతులేకమై మతిగూర్చియుండిన
పుత్రమిత్రాదుల బొందుగల్లు।
పతిపతుల్ గురుభక్తి సాక్షాత్కరించిన
స్వర్గాదిభోగము ల్పంచుగల్లు।
పతిపతుల్ ధర్మంబు సమకూడినంతట
మోక్షసుఖంబులు మొనయగల్లు।
నందె సారాంశపరతత్త్వ మందిజ్ఞాన।
మనుభవించిన పాపంబు లంటబోవు॥ వసుధ॥

సీ. ధరపతివ్రత ప్రభాతమునందు మేల్కాంచి
పతియె దైవంబని భక్తిసేయు।

తనభర్తసుఖముకై తగునుపచారంబు
పతికిహితంబుగా పరిణమించు ।
పతివాక్యములనెల్ల సత్యముగానెంచును
పదపడిమేలుకై పాటువడును ।
పతికిష్టమైనట్టి పనులు జేయుచునుండు
పతిపాదములనొత్తి పరిచరించు ।
కలిమిలేములు నొకరీతి గడుపుచుండు ।
కాంతగలయింటి పురుషుడేక స్త్రీపడడు ।
వసుధముత్యాల వంశపావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

సీ. పతికష్టసుఖములు సతియెంచగాబోదు
పతిమాట కెదిరించి బల్కుచుండు ।
అర్జనదాపెట్టి యప్పుజూపించెడి
యాలుగల్గినయింట మేలులేదు ।
పతికిసౌఖ్యముజేయ మతికింపుగానట్టి
సతితనసౌఖ్యమే చక్కబెట్టు ।
తనపతియెదురైన తలత్రిప్పిపలుకక
పతిపై నతప్పులు నెతుకుచుండు ।
నట్టిసతులను విడనాడి రట్టుపడక
తెలియు దెల్వినివర్తించు ధీరులెపుడు॥ వసుధ॥

సీ. స్త్రీలకోర్కెలెవడు చెల్లింపగోరునో
వానికి కష్టంబు వచ్చుచుండు ।
స్త్రీలచిత్తముశాంతి చేయంగబూనిన
వానికి కష్టంబు వసుధయందు ।
స్త్రీలుకోరినకామ చింతదీర్చనివాడు
ప్రాణసంకటముల పాలుపడును ।

స్త్రీలపై భ్రమచేత చిక్కిన పురుషుండు
దుష్టుడై సజ్జన దూరుడగును।
సతుల మోహంబుచల్లాప్ప సాధ్యపడదు
సతి మతికినెక్క బ్రతికెడి బ్రతుకెబ్రతుకు॥ వసుధ॥

సీ. సంసారియగువాడు సద్గురుజేరక
సంతతిపై చింత సంతరించు।
సంసారియగువాడు సంకులచిత్తుడై
మనసు నిల్పగలేక మందగించు।
సంసారియగువాడు సద్గోష్ఠిబూనక
స్థిరమని ధనకాంక్ష స్వీకరించు।
సంసారియగువాడు సర్వేశునెంచక
ముక్తిమార్గముబూన ముష్కరించు।
కర్మ సంసారిమోక్షంబు గనడుసుమ్మి।
జన్మమరణాద్యవస్థలే చక్కియగును॥ వసుధ॥

సీ. ధరణిలోబుట్టిన తనువు శాశ్వతమని
గురుభావమెరుగరు క్రూరజనులు।
పారమార్థికబుద్ధి పౌరుషమెడలించి
పాపకార్యముజేయు పట్టువిడరు।
స్త్రీలపొందునుగోరి సిగ్గిడిపలుమారు
మోహసాగరమందు మునుగుచుంద్రు।
సద్గురువులగోష్ఠి సమ్మతించనివారు
గురువుల నిందించి మొరుగుచుంద్రు।
జన్మదుఃఖంబులోబడి జచ్చిపుట్టి।
నరకకూపంబులోబడి నలగుచుంద్రు॥ వసుధ॥

సీ. చిత్తసాధనలేని రిత్తగురులచెంత
జేరినవారికి చెడునుమనసు।

దొంగత్రోవలుజూపి భంగపెట్టుటెగాని
దొరకదుమోక్షంబు దొరలకైన ।
మాటలమంత్రాల మరిపింతురన్యులు
నీతనేరకవది యీాదనగునె ।
మనసులో గురుసంజ్ఞ మాయలడంచును
మాయలుడిగినంత మహిమయగును ।
మహిమ జూపును గురుసేవ మననమందు ।
మననమందిన భక్తుడే మాన్యుడగును ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

సీ. నియమించిశిలలను నెక్కొనిజనులెల్ల
నేర్పుతోపూజించి నీతిగనరు ।
చపలత్వమునబుట్టి జచ్చెడుజీవులు
వేడితంత్రముమాయ జాడగనరు ।
నిర్మలహృద్వీధి నిలకడమననంబు
నిగదమౌగురుజ్ఞప్తి నెమ్మిగనరు ।
తత్పదగురునాజ్ఞ తలపుననుంచరు
తథ్యమౌగురుపూజ తావుగనరు ।
గురుముఖంబునసాధింప గోప్యమమరు
. గానబ్రహ్మైక్యసంధాన కాంక్షగోరు॥ వసుధ॥

సీ. సకలవిద్యలుభక్తి చదివిన నేర్పున
తత్త్వంబుగనరాదు తలపునందు ।
గురుకీలుదెలియక గుర్తించిగనరాదు
తనుదెల్పగురువుచే తలపునందు ।
మేలుగాత్రిపుటిలో మెలగెడుసూత్రంబు
తక్కొనిగనరాదు తలపునందు ।

వాదభేదములకు వశపడికనరాదు
తన్మయగురుజ్ఞప్తి తలపునందు।
కోటివిద్యలుకూటికే కోరఁగించు
నేర్పుగురుసంజ్ఞ దాటుట నిత్యముక్తి॥ వసుధ॥

సీ. మనసుకీదేహంబు మనికిగానున్నది
గురుశిక్షపొందగ కుదురుపడదు।
సతతమీమనసుచే సద్భక్తిగావింప
సాధనలోగాని సఖ్యపడదు।
సఖ్యమేపురికొల్పి సంయోగమొనరించి
నిత్యసమాధిలో నిలుపవలెను।
నిలిపినతోడ్తోడ నిర్మలతేజంబు
శుద్ధమై వెల్గెను సూత్రమెఱుగు।
సూత్రమెఱిగినహృద్వీధి గాత్రమందు
నాతడాత్మస్థితప్రజ్ఞు డనగనొప్పు॥ వసుధ॥

ప్రత్యగాత్మ విచారణ.

సీ. పలుమారుమదిలోన పట్టుపీడనిజ్ఞప్తి
దలచుటగురుసూత్ర ధారణంబు।
తెలివిగురూక్తిచే దెలసినమర్మంబు
ధీజితంబునగాని తేటపడదు।
కనుమూసిగమనించి కనుపాపలోనున్న
కళచిదాకాశంబు గలియనొక్క।
ఫాలభాగమునందు ప్రజ్వరిల్లెడియాత్మ
పరిపూర్ణమందున ప్రతిభగాంచి।
కేవలాకార పరమాత్మ కీలుదెలసి।
ప్రత్యగాత్మను ధ్యానించి ప్రాజ్ఞుడగుము॥ వసుధ॥

సంకర చిత్తులు.

సీ. సంకరచిత్తులు సహజదుర్వృత్తులు
సాధునిందకులు దుస్సంగపరులు।
పరహింసకులు మధుపానమత్తులుశిష్ట
బుద్ధిహీనులును విరుద్ధమతులు।
సద్గురుద్రోహులు సంకులచిత్తులు
గురునాస్తికులు సదా గోప్యహారులు।
జాగద్రోరాసక్త క్రూరమనీషులు
పాతకంబులుజేసి ప్రబలువారు।
భక్తి వైరాగ్యయోగము ల్పాటువడక।
జన్మమరణాద్యవస్థల చిక్కువిడరు।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్సుఖాంభోగి శ్రీనారసింహయోగి॥

భక్తిత్రయములు.

సీ. భక్తిత్రయంబుల యుక్తిగామదినెంచి
రక్తిమింపజేయువాడు రాజయోగి।
పాషాణమృణ్మయ ప్రతిమలర్చించుట
ప్రథమమైయుండెను బాహ్యభక్తి।
తనువనిత్యంబని తలచియున్నింట
తితీక్షుడై యుంట ద్వితీయభక్తి।
ధీవృత్తిసాక్షిగా దివ్యచిన్మాత్రుడై
దీపింపనొంటె తృతీయభక్తి।
మర్మములనెల్లశోధించు మండితుండు
బహ్మమైపోవు పాడగాన బడసుమటుల॥ వసుధ॥

గురూపదేశప్రభావము.

సీ. గురుసేవజేయక కుదురవుగుణములు
మాయలుపదివేలు మర్కటించు।
కనుదానిగనలేక కావిచీరలుగట్టి
బూదిబూసిననేమి బొందవచ్చు।
తన్నుదాగనలేక తాగ్రోనిగాలిని
గనుసరై బిగబట్టి గాంచు టేమి।
అతిపథమెంచక నాలుబిడ్డలుబాసి
చిక్కులుపడనేమి దక్కవచ్చు।
గాన దుర్వేషభాషల గాసిపడక।
గురుకటాక్షంబు గనువాడె గోప్యజనుడు॥ వసుధ॥

నిజభక్తులు.

సీ. చిత్తవృత్తినిజిక్కి తత్తరపడనేల
వృత్తది భ్రమలన్ని మిత్తియగును।
గాఢతామసమందు గలిగెనీజగమని
తపనుడౌగురుజేర దగ్ధమగును।
అజ్ఞానతమమూడ్చి సుజ్ఞానమందిన
ప్రజ్ఞానబ్రహ్మంబు ప్రత్యగాత్మ।
ఆత్మదర్శనమందు నపరోక్షమందిన
చిత్తమేనిర్మల చిత్తమగును
నిర్మలంబైన చిత్తమే నిరుపమంబు
నిరుపమానంద మననమే నిత్యపదవి॥ వసుధ॥

గురూపదేశము.

సీ. చిత్తమందున మోహ చింతచేభక్తులు
యంతరాశముననందు స్వాంతముంచి।

యభ్యాస్మ యోగంబు ననువొందగాపూని
భక్తిచేగుణములు బాఱదోలి।
హృదయమధ్యంబున శ్రీగురుబూజించి
రక్తింపంచెముజ్ఞప్తి యుక్తిఁగంది।
సంతతాభ్యాసిమై సాధించిహంసను
విమలమాకళలంటి విజ్ఞుడగుచు।
నీల జలదకటిల్లతా నియతమంది
వాటమైయు బ్రహ్మంబు బొలపిడరు।
ననుభవముత్యాల వంశపావనవికాస।
చిత్కళాభోగ శ్రీనారసింహయోగి॥

భక్తిలేనివారు.

సీ. వేదాంతమొఱుగక విపరీతములుబల్కు
బుధుడైన సద్గురు బోధలేక।
యుక్తిచేఁష్టాంగ యోగసదానంద
మందునేసద్గురు నండలేక।
ధనమదగర్వ సంతతిబాసి మోక్షంబు
బొందునేసద్గురు పూజలేక।
నేర్పుచేతనవిద్య నిరసించివిజ్ఞాన
ఘనుడైనెసద్గురు కరుణలేక।
దేశికోత్తముడాత్మలో దెలుపకున్న
నిరతిశయసౌఖ్యరూపమా పరముగనదు॥ వసుధ॥

సన్యాసులు.

సీ. సంధ్యాద్యనుష్ఠాన సహితసద్విజులైన
సకలయాత్రలుజేయు స్వాములైన।
బ్రహ్మరుద్రేంద్రాది ప్రముఖదేవతలైన
తపమాచరించెడు ధన్యులైన।

సన్యాసులైన బరి సంవిత్తులైనను
శాస్త్రపురాణ ప్రశస్తులైన ।
అన్నదానఫలంబు లెన్ని పొందిననైన
నిజమార్గగురుజ్ఞప్తి నెఱుగకున్న ।
ముక్తిగనబోరు మదిలోన రక్తిబూని
దేశికస్వామికృపలేక తెలియబోరు॥ వసుధ॥

తర్కవాదముల నిష్ప్రయోజనము.

సీ. వేదశాస్త్రములెల్ల వెదకిచూచినగాదు
విజ్ఞానగురుసంజ్ఞ వేద్యమగును ।
వేషభాషలనేర్పు విద్యలంబునగాదు
విమలవిప్రజ్ఞలో విదితమగును ।
మంత్రతంత్రములైన మాయలుగరాదు
మైమఱపుసజ్ఞప్తి మఱుగనగును ।
జపమాలద్రిప్పెడి యుపముచేగనరాదు
గురుభక్తియాత్మలో కుదురవలెను ।
తర్కవాదంబులనుగాదు తలపరాదు ।
భావనాతీతబ్రహ్మంబు భాటయగును॥ వసుధ॥

మోక్షసిద్ధి.

సీ. సతతంబు శ్రీగురుస్వామిని మదినెంచ
కరతలామలకంబు గాదె ముక్తి ।
నియమనిష్ఠలుమాని నిజగురుసేవింప
కరతలామలకంబు గాదె ముక్తి ।
పలుమారుసంయోగ పరిపూర్ణమందిన
కరతలామలకంబు గాదె ముక్తి ।
కనుప్రియమాత్మలో గదసినిర్భయులంద
కరతలామలకంబు గాదె ముక్తి ।

అట్టిగురుసిద్ధసంయోగ మందిపట్టి
నిట్టనిలువగు మోక్షంబు బట్టుమెపుడు।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

జన్మదుఃఖనివారణ.

సీ. దూషణభూషణ తోట్టు దేహమందాక
నాత్మకెన్నటికైన నంటబోదు।
ఆత్మకేయనిమన యనుగతమైన పో
నాత్మకుహర్షంబు నాదిలేదు।
సర్వదూషణములు సర్వదుఃఖంబులు
దేహంబుకొందును దృఢముగాను।
గాన దేహముచూచి జ్ఞానముగురుసంజ్ఞ
ధ్యానముముక్తికై దగులునాత్మ।
యన్మయమయమైన ధ్యానాత్మ ననుసరించి।
జన్మదుఃఖనివారణ జూడగనుము॥ వసుధ॥

సద్భక్తి.

సీ. మనసునివాసంబు మర్మమెంచెనుయోగ
గురుముఖంబునజూడ గుర్తుగాంచు।
సతతమచ్చటనిల్వ సద్భక్తియనదగు
సద్భక్తిగలిగిన సత్యమమరు।
సత్యసామ్రాజ్యంబు స్వాధీనమైనపో
నిత్యమానందంబు నిలచియుండు।
ఆనందమేతన కనుభవమందిన
యదియిదియనిజెప్ప నలవిగాదు।
చూచిచెప్పగరానిది శుద్ధతత్వ।
మంతటను నొక్కరూపుగా నమరియుండు॥ వసుధ॥

భవభయహరం.

సీ. కోటిసూర్యులకాంతి కూడిన హృద్వీధి
సూటిపొందించును మేటిగురుఁడు ।
విద్యుల్లతా పరివేష్టితంబగు బయ
ల్ఘనచిత్ప్రకాశంబు దనుపుగురుఁడు ।
ప్రణవాంతమైనట్టి ప్రజ్ఞలో వెలిఁజూపి
బ్రహ్మతన్మయుమని బలుకుగురుఁడు ।
గురుకృపచేగన్న గోప్యమే పరబయ
ల్గుణశూన్యనిష్ఠ గూర్చుగురుఁడు ।
ఆదిమధ్యాంతశూన్యంబు నందఁజూపి ।
భవభయంబులనెల్లను బాపుగురుఁడు॥ వసుధ॥

ఈషణత్రయములు.

సీ. ధనధాన్యములమీద దగులుచిత్తమ్ము ధ
నేషణమ్మంద్రు మనీషిజనులు ।
పుత్రులపై యాశ పూనియుండుటజూడ
పుత్రేషణంబని బుధులెంతురరసి ।
భార్యపై భ్రమచేత పరితపించుటజూడ
దారేషణంబని దలతురార్య ।
లిట్టిదుఃఖదములు నీప్రాకృతంబులౌ
నీషణత్రయముల నీడ్చిపట్టి ।
పట్టపసలేని పెనుబయల్బాక నేర్చి
అచల సంపూర్ణతత్త్వంబు నందవలెను॥ వసుధ॥

రాజయోగము.

సీ. తీర్థావగాహము సార్థకమన్న చో
జలచరంబులుబుట్టి చచ్చునందె ।

వేషభాషలుదండ కాషాయములుగట్టి
 రోషభీషణముల నోర్వరె ।
అన్నముదినక పర్ణాశనులగువేల
 మేకలాకులు మేసి మేలుగినెనె ।
ఫలములుదినువేల ప్రబలునా మోక్షంబు
 పక్షులుదినుచుండు ఫలముగనెనె ।
ముక్తిగల్పించు గురుభక్తి యుక్తిబూని ।
రక్తిమించిన నాదేపో రాజయోగి ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

మాయావిచారణ.

సీ. ఎంచరానివ్రతంబు లెన్ని జేసినగాని
 మనసులోనున్నట్టి మాయవిడదు ।
అన్నాదిదానంబు లెన్ని జేసినతన
 మనసులోనున్నట్టి మరులువిడదు ।
యజ్ఞయోగక్రియల్ యజ్వయైమొనసిన
 మనసులోనున్నట్టి మంకువిడదు ।
తీర్థయాత్రలుచేసి దేశముల్దిరిగిన
 మనసులోనున్నట్టి మయిలవిడదు ।
మనసుమనసున గురినిల్పి మట్టుబెట్టి ।
మానితంబైన మనసంబు బూననగును॥ వసుధ॥

జీవన్ముక్తుడు.

సీ. బుద్ధినూహించెడి పూర్ణసమాధిలో
 ప్రణవంబువినిదాని ప్రతిభగాంచి ।
సచ్చిదానందాత్మ సన్నుతోర్ధ్వద్వార
 సౌధమధ్యస్థిత చంద్రకాంత

బ్రహ్మపీఠంబుపై పదిలంబుగా నెక్కి
తన్మయసంయోగ తలపునంటి
పట్టుగాలక్ష్యంబు బరికించి మించిన
పరిపూర్ణమచలంబు ప్రాప్యమగును ।
అంతటనుయొక్క రూపుగా వెలసియుండు ।
నట్టివాడె జీవన్ముక్తుడనగ జెల్లు॥ వసుధ॥

మోహపాశము.

సీ. మూలమేమియులేని మూలప్రకృతియందు
ప్రణవనాదముబుట్టి ప్రజ్వరిల్లె ।
దానియందాకాశ శక్తి దాక్కొనిమాయగా
బుట్టెనులోకము ల్పొర్తిగాను ।
లోకమహంకృతి పాకమైయభిమాన
రాగాదిగుణములు రహింజనించె ।
కోర్కెలుకర్మము ల్కొనసాగిజీవులై
జీవులేజగమందు దోవగనరు ।
తనువు మొదలగునవి నిజమనుచునమ్మి
మోహమునజిక్కి మృత్యువుమొనయుచుంద్రు॥ వసుధ॥

ఎఱుకనుమరచుట.

సీ. వేదాంతమననంబు విజ్ఞానయోగంబు
నాదాంతగురుమర్మనావయెఱుక ।
సాధులహృదయంబు సంపూర్ణతేజంబు
బోధలోగురిమించ బొలియునెఱుక ।
ద్విదళాబ్జమధ్యమం దుదయమై బ్రహ్మంబు
తెలియు తెల్వికిసాక్షి దెల్పునెఱుక ।
అఖిలప్రపంచంబు నద్వయోహమ్మని
నిష్కళపరిపూర్ణ నిగదమెఱుక ।

మేరుశిఖరంబుపై జేర్చి మెచ్చనేఱుక ।
ధీయుతంబగు కిచ్చలో తెలియనేఱుక ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

అజ్ఞాన క్రతువులు.

సీ. తనలోని దేవుని దఱచిచూడగలేక
దేశయాత్రలు జేసి గాసివడుట ।
తనలోని ప్రణవంబు తావినసేరక
క్షుద్రమ్ణులనుబడి సాక్కివడుట ।
మదిలోనగురుసంజ్ఞ మర్మంబుగానక
మనసువృత్తులు మానకుంట ।
విమలమనస్కుడై యమమునెంచగలేక
వేషభాషలు దాల్చి వెతలువడుట ।
ఇట్టియజ్ఞానక్రతువులు వట్టిభ్రమలు ।
మోక్షసాధనగురుచేర ముక్తుడగును॥ వసుధ॥

బ్రహ్మవిద్వరునిక్రమము.

సీ. కర్ణములుమూసియు క్రమముగ వినుచున్న
ప్రణవనాదముబుట్టి ప్రజ్వరిల్లు ।
ఘోషంబులోదశ ఘోషంబులై తోచు
నాదమే బ్రహ్మంబనాదియగును ।
నాదమందునబిందు నాటించిలయమైన
నదికళారూపమై యమలమగును ।
నాదబిందుకళలు నయమారజూచితే
యింద్రియంబులుతన కెఱుకబడవు ।
యెఱుగరానిదాని నెఱుగుటే బ్రహ్మంబు ।
బ్రహ్మవిద్వరుండు బడయుచుండు॥ వసుధ॥

ఐక్యభావము.

సీ. విన్నపై విను కెంపు వేంచేయుటకునై
 సీరుహాంబులు నిరీక్షించునట్లు।
చెరుకువిల్తునిమామ కొరకుచకోరముల్
 కువలయునివహము గ్గోరునట్లు।
ముక్తాగ్రహమ్ములు మోదంబుతో మరు
 ద్వృష్టిధారకలనును వేచునట్లు।
అహమస్మి గురిబూని యంతర్ముఖంబున
 జీవబ్రహ్మలకైక్య భావమునకు।
గురుకృపాదృష్టి తన్మధ్య గోనకోనంగ।
మోక్షమటంచేతి దైయుండు ముఖ్యముగను। వసుధ॥

బ్రహ్మవిదుండు.

సీ. అద్వైతవాక్యము కర్థంబు దెలియక
 యపరోక్షభావంబు నందరాదు।
ముందునకారంబు పొందుగానున్నది
 దానినిర్ణయమెంచ తరముగాదు
ద్వయమన రెండని తలపోసినంగట
 నారెండుయేవేవొ యరయరాదు।
దేహిదేహముమధ్య తెరబయలుగానుండి
 స్థిరరూపశివుడని జెప్పరాదు।
శివుని జేరిన జీవుడే శ్రేష్ఠుడైన।
బ్రహ్మవిద్వరు డద్వైత బ్రహ్మవిదుడు॥ వసుధ॥

మనోభ్రమ.

సీ. పలురోగములచేత బాధింపబడుచున్న
 పాపిష్టిఘటమును పామమనను।

కలిమిలేములకోర్చి కష్టముల్పడుచున్న
పాపిష్టిఘటమున పాడుమనసు।
దారాసుతులనమ్మి దలగనిదుఃఖాబ్ధి
పడిమున్గుచున్నది పాడుమనసు।
యెపుడుజూచినగాని ఇహచింతలోబడి
పరచింతబూనదు పాడుమనసు।
నమ్మరానట్టిఘటమును నమ్మినమ్మి।
దృఢతరాద్వైతజ్ఞానంబు దెలియనివదు।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

ముక్తిభావము.

సీ. తారకగురుసూత్ర తపమాచరించిన
తత్పదంబునయుక్తి దనరముక్తి।
ఆసనంబులువేసి ఆయాసపడరోత
అంతరాత్మజ్ఞాన మందముక్తి।
కనురెప్పవేయక కానవిబయలంది
కంటికింటికిమధ్య గనుటముక్తి।
ఆకాశమార్గ్వీధి నాత్మలోకైవల్య
మందిరాంబెడ్ప్రి యందెముక్తి।
పవనయోగంబుముక్తికి ప్రాభవంబు।
ధ్యానముశుద్ధ బ్రహ్మమై దనరుముక్తి॥ వసుధ॥

ముక్తసంగుడు.

సీ. అణువుకణువుగాన నాధారకమలంబు
నందుపట్టినయోగి యమలుడగును।
కంటిమింటికిమధ్య కన్నాపలోజ్యోతి
ఖం బ్రహ్మమయముగా గనునుయోగి।

గురుపాదసేవచే గుణశూన్యమగుభ_క్తి
పట్టుబట్టినవాడు పరమయోగి।
ము_క్తిభావమునంటి మురియుచుండెడిజ్ఞాని
ము_క్తసంగుడుయోగ మూ_ర్తిఘనుడు।
మొదలుతుదిలేక వెలెగెడు మోక్షమంది
నిట్టనిలువగు పరమంద నేర్చుయోగి॥ వసుధ॥

అచలవృ_త్తి.

సీ. సూన్యతబ్రహ్మంబు సూక్ష్మమై యుండెడి
జాడసద్గురుసంజ్ఞ జూడవచ్చు।
కనువిచ్చిచూచిన కనుమూచిచూచిన
తత్పదగురునిష్ఠ దవరవచ్చు।
వెలిలోనపూర్ణమై వెల్గుచున్నదియాత్మ
బ్రహ్మాస్మిచిచ్ఛ_క్తి బడయవచ్చు।
చి_త్తవిశ్రాంతిని స్థితమగుప్రజ్ఞచే
అహమస్మిభావంబు నందవచ్చు
నచలుడై కొండవలెనిండి యమరవచ్చు
గలసిమదిలోనహంసను గదియవచ్చు॥ వసుధ॥

దేహత్రయ విచారణ.

సీ. స్థూలదేహమనంగ సూక్ష్మదేహమునాగ
కారణతనువునా గలవుమూడు।
యీమూడుదేహము లెంచిచూచినతోడ
మూటికవస్థలు మొనసియుండు।
స్థూలముజాగ్రత సూక్ష్మముస్వప్నంబు
కారణంబుసుషు_ప్తి గలిగియుండు।
స్థూలదేహమునందు సూక్ష్మంబుగనరాదు
సూక్ష్మంబునందు సుషు_ప్తిగనదు।

కారణంబున రెంటిని గనుట లేదు ।
గాన గురుబోధ నెఱిగిన ఘనతఁ జెందు ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

జాగ్రస్స్వప్న సుషుప్తుల క్రమము.

సీ. ధీసహాయముచేత దినచర్యలెల్లను
జర్పుచుండుటఁగాఁ జాగరంబు ।
నిద్రలోఁగనుచున్న నిజబుద్ధిచర్యలు
కల్పనలవిచూడ కలయనంగ ।
నిద్రజాగ్రతలందు నెఱుఁగకజ్ఞప్తి సు
షుప్తిగా నెఱుఁగుట సూక్ష్మబుద్ధి ।
సరవితోఁనీమూఁడు సంజ్ఞలుమదిలోన
నెఱిఁగెడియెఱుకయే యిరవుగాను ।
యెఱిఁగి మఱిగెడి ఱిచ్చయే యేకతంబు
సనుభవజ్ఞానదృష్టిచే నందవలెను॥ వసుధ॥

నిశ్చలసమాధి.

సీ॥ తపముజేయుచువన ముపగమించినగాదు
పనుపడగురుకీలు బట్టవలెను ।
యోగమార్గముబూని రాగమందుటగాదు
మదిసంశయంబులు మాన్పవలెను ।
గుడిగుహామఠముల గూరుచుండినగాదు
మననశుద్ధోహంబు మహతియగును ।
సకలశాస్త్రములెల్ల చదివినగనరాదు
నికరమౌగురుశిక్ష నిగదమగును ।
గాన గురుమర్మ ధర్మంబు బూనివిడక
నిశ్చల సమాధినిష్టలో నెఱుకగనుము॥ వసుధ॥

ఆత్మసమాధి.

సీ. ఈలోకసుఖమును నీసొంపు పెంపును
లోలోననగనిదాని లోతెఱింగి।
నానాగుణన్యాయ నటనలుతలపోసి
చేటొనర్చెడుదాని చేరననుచు।
ఉదరపోషణకొఱ కుద్యోగములుజేసి
భయదమౌ క్రియలలో పట్టుబడక।
వాద భేదంబులు వాంఛచేబూనక
బూటక ప్రజ్ఞలు కూటికనుచు।
సతతమాత్మసమాధిలో సంచెఱింగి।
వాటమైయున్న బ్రహ్మంబు భాటగనును॥ వసుధ॥

గురుశిక్ష.

సీ. భక్తులరక్షించు పరమాత్మునెఱగనలేక
భ్రిష్టులై తిరిగిన ఫలములేదు।
దుర్బుద్ధులడచెడు దొరగురుగానక
జపమాలత్రిప్పిన జాడగనరు।
సర్వజీవులయందు సాక్షినిగనలేక
యుపవాసముండుట తపముగాదు।
యెందుజూచినగాని పొందియుండెడియాత్మ
గురుశిక్షనందక కుదురబోదు।
భ్రాంతిజశరీర బంధంబు బాపిగురుడు।
నిరతిశయ బ్రహ్మ సూత్రమౌ పరముజూపు॥ వసుధ॥

మాయగురు లక్షణము.

సీ. బూరుగ మ్రానిపై జేరి యాసక్తిచే
ఫలముగాననియట్టి చిలుకరీతి।

తనయిల్లుసతమని ద్వారముల్బంధించి
పోర్లుచుమృతిబొందు పురుషురీతి ।
యెండమావులుమంచి నీరనిభ్రాంతిచే
నమ్మిపరువులుబారు నరునిరీతి ।
విషయాదిలోలుడై విరివిగావర్తించి
కడగానరానట్టి కలుషురీతి ।
మాయ గురుజేరినంతట మదిగలంగు ।
మోసపోవుట గురుభక్తి మొక్కచేయుట ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

ముక్తిలక్షణము.

సీ. చీకటితనువులో జీవాత్మయున్నాడు
వెదకిజూచినగాని వేద్యపడడు ।
అంధకారముజేరి యగచాట్లుపడరాదు
మెఱుకగుదీపంబు గురుతుబెట్టి ।
భ్రమలన్నితరిగియు భాటచక్కగజేసి
గురుకీలుమదినిల్పి కుదియబట్టి ।
యచటపరంజ్యోతి యానందభావంబు
పట్టపగటనుండు పట్టువిడక ।
నిశ్చలాత్మానురాగుడై నిలచిజూడ
ముక్తిసంయోగ పరతత్త్వ మూలమగును॥ వసుధ॥

తన్మయతత్త్వము.

సీ. జగమువిచిత్రమా సరణివర్ణింపంగ
హరిహరబ్రహ్మల కలవిగాదు ।
పలువిధ జన్మము ల్పలువిధరూపము
ల్పలువిధ నామము ల్పలుకరాదు ।

పలువిధవర్ణము ల్పలువిధశబ్దము
ల్పలువిధవృక్షము ల్గలయరాదు ।
పలువిధపక్షులు పలువిధమృగములు
బరికింపవేశ్వర దెలియరాదు ।
అలవిగానట్టి చిత్రము లాత్మయందె ।
గలసి తన్మయ తత్త్వమై యలరుచుండు॥ వసుధ॥

జీవవిచారణ.

సీ. తనువనుగుహాయందు తగిజీవుడున్నాడు
మనసురాజై యుండు మహిమగనుము ।
నదులకడ్డముగట్టి నడిపించుచున్నాము
మనసును బంధించి మఱుపలేము ।
పర్వతంబులనెల్ల పడగూల్చుచున్నాము
మనసు పొమ్మ్యొడిపోక మార్చలేము ।
వనమృగావళులను వధియించుచున్నాము
మనసులోవృత్తులు మాన్పలేము ।
మనసు గురుకీలు మరపిన మాయయడగు ।
మాయ యడగిన తోడ్తోడ మహతియగును॥ వసుధ॥

జీవసంయోగము.

సీ. దేహరాజ్యముజేరి సోహం స్వరూపమై
పరిపాలనముజేయు ప్రభువుజీవి ।
తనువునగురుకీలు దలచినెమ్మదిసాక్షి
సాధనాతీతమగు సాక్షిజీవి ।
కాలత్రయములందు గలసియన్నిటనిండి
విజయుడై మెలగెడు విభుడుజీవి ।
స్వాత్మానుసంధాన సారాంశమెఱుకచే
శోషించకనువెల్గు శివుడెజీవి ।

యంతరాత్మను గతమఖిలాత్మజీవి ।
బ్రహ్మమందున సంయోగ పరుఁజీవి ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

తత్త్వవేత్త.

సీ. సకలశాస్త్రంబులు చదివిచెప్పగవచ్చు
గురుకీలుమదిలోన గూర్చరాదు ।
దివ్యస్థలములెల్ల దిరుగాడగావచ్చు
పరిపూర్ణభావంబు బట్టరాదు ।
తీర్థయాత్రలుజేసి తిరిగి బ్రదుకవచ్చు
దేహాత్మవిభజన దెలియరాదు ।
అకలంకమూర్తిని బ్రకటింపగావచ్చు
అనుభవజ్ఞానంబు నందరాదు ।
గురుని దయ్యనమాత్రైక్య గోప్యమంది ।
సన్నుతా దెలియుచునుండు తత్త్వవేత్త॥ వసుధ॥

అచలగురుడు.

సీ. ఆత్మలోగురుతెరుంగి యానందమొదవించు
నచలప్రపూర్ణుడౌ నాత్మగురుడు ।
భద్రంబుగానిద్ర భరిమలచిన్ముద్రచే
బ్రహ్మమున్మనిజూపు భవ్యగురుడు ।
వాయురేచకమూని వరుసను బూరించి
కుంభకాత్మైక్యంబు గూర్చుగురుడు ।
మేరుశిఖరిపైని మెలగెడుజ్యోతిని
మిన్నకమదిజూపి మెచ్చుగురుడు ।
ఆత్మసేవింప జూపుచు నచలగురుడు ।
అనుభవాగమ్యుడై యుండు నమలగురుడు॥ వసుధ॥

నిరతిశయము.

సీ. తపముకై కొందరు తలక్రిందులై పోరి
ముక్కులుబిగబట్టి మూర్తిగనరు।
దొంగలై గురులని బంగిదాగెడువారు
వాయుకుంభకమూని వార్తగనరు।
మౌనముద్రలుబూని మాటలాడనివారు
మదిలోని నిజరూపు మంతుగనరు।
పూరించి రేచించి పూర్తిగాబిగబట్టి
కుంభించిగాలితో గుణముగనరు।
జననమరణంబు లొందని జాడగనరు।
నిరతిశయ బ్రహ్మభావంబు నెమ్మిగనరు॥ వసుధ॥

రేచకపూరక కుంభకములు.

సీ. పద్మాసనస్థుడై పట్టిరేచకమూని
పూరకంబునవాయు పొందుపరచి।
కుంభకస్థితిలో కుదురుగానిలుకను
గుర్తించిహంసను కుదురుపరచి।
నిర్వికల్పసమాధి నేర్పుగగురించి
తన్మయబ్రహ్మంబు తలపునుంచి।
గగనాదిభూత సంఘాతసమోపహ
వహ్నియై బ్రహ్మ భావంబునొంది।
యున్నయోగి తన్మయుడై యొప్పుచుండు।
చిత్స్వరూపమునంటిన చిన్మయుండు॥ వసుధ॥

బ్రహ్మైక్యము.

సీ. ఎఱుకయను దీపంబు నెదలోన వెల్గింప
నేదేదొ గురుకీలు యెంచనగును।

సుషిరమధ్యమునందు సూక్ష్మంబుపొడగాంచి
సారగితన్మయమంది సాక్షినగును ।
చంద్రకాంతినిజూచి చలపట్టిరేచించి
పూరించికుంభించి పొందనగును ।
ఆత్మానురాగుడై హంసయోగముపూని
అసిపదసంయోగ మందనగును ।
ముక్తిజీవికి బ్రహ్మైక్య మూలమగును
భక్తిబ్రహ్మైక్య సంధాన భానుసము ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

సర్వము బ్రహ్మమయము.

సీ. కామాదిరాగ సంకల్పవర్జనముగ
స్వాంతంబునెఱిగియు స్వస్థపఱిచి ।
యనిలమానసముల హంసనిర్ణయమూని
హృదయనభంబున హృద్యపఱిచి ।
సర్వదృశ్యములకు సాక్షియౌనెఱుకను
నేకాగ్రచిన్మింట పాకపఱిచి ।
రూపురేఖలులేని రూఢితత్త్వముజూచి
తానుదానై యుండు తలపుమఱచి ।
భ్రాంతి దొలగించి సర్వంబు బ్రహ్మమనుచు ।
శ్రుతులుజెప్పెడి వృత్తిలో సాక్షియుండు॥ వసుధ॥

నిత్య సన్యాసము.

సీ. ద్వేషంబుమదిలోన తెగటార్చియోగులు
నిత్యసన్యాసులై నెగడువారు ।
సంసృతిబంధము ల్సమయించుయోగులు
నిత్యసన్యాసులై నెగడువారు ।

కాంక్షయించుకరైన గలుగనియోగులు
నిరుపమానందులై నెగడువారు।
బ్రహ్మచిత్తమునందు బరికించుయోగులు
నిజమన్మయుంబంది నెగడువారు।
తనువు నింద్రియ మానసాద్యములుజ్ఞాన।
వహ్నితోఁగాల్చి బ్రహ్మ భావమునసుంద్రదు॥　　　　వసుధ॥

జీవేశులకైక్యము.

సీ. జీవేశ్వరైక్యంబు భావించుయోగులు
సర్వేశుమననంబు సంజ్ఞవిడరు।
అట్టిసుజ్ఞానులు యనుభవాగమ్యులై
బాలురపోలిక బఱగుచుందు।
రొకచోటనాడుచు నొకచోటపాడుచు
నొకటమై మఱచితా మొదగియుందు।
రాత్మపరాత్మల నైక్యంబుగానెంచి
పరిపూర్ణభావంబు పట్టువిడరు।
హరిహరాదులకైనను నలవిగాని
బ్రహ్మతన్మయుపరులగు బ్రహ్మవిదులు॥　　　　వసుధ॥

తన్మయము.

సీ. అన్నియోగములకు నాధారమననంబు
దెలిసెడిదృక్కులో తెలివినీవు।
సర్వేంద్రియములకు సాక్షియైసుజ్ఞాన
మెఱుగుచున్నట్టియా యెఱుకనీవు।
పంచకోశములను పలుమారుచింతించి
గోచరించెడిదాని గూడుమీవు
పమ్ముదలుమది బరికించినిజజ్ఞప్తి
సాక్షియాతన్మయ సాక్షినీవు।

గుర్తులన్ని యునెఱిగెడి గుర్తునీవు।
సర్వమందు ననీవగు సత్యమీవు।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

చిత్సుకము.

సీ. సంయోగమందెను సదసద్వివేకంబు
సంపూర్ణచిత్సుఖ సాధనంబు।
శివజీవులేకమౌ చిహ్నసూత్రంబు
భవహారంబగునట్టి బ్రహ్మబోధ।
బ్రహ్మభావమునను ప్రబలగాంచెనుజ్ఞప్తి
నికరమైవెల్గును నిరుపమంబు।
నికరమాజ్ఞప్తిలో నిండియుండెడిజ్యోతి
సత్యస్వరూపమై నిత్యమగును।
నిత్యమారీతినభ్యాస నియతినిడక
పక్వమై మనంబడగును బ్రహ్మమందు॥ వసుధ॥

నాల్గు మహావాక్యములు. పంచరత్నములు.

సీ. మూడారుత్రోవలు మునుకొని మెచ్చి మహా
వాక్యములునాల్గు సర్థమెఱిగి।
కుండలిఛేదించి గురుసంజ్ఞలోనెంచి
బ్రహ్మోహమస్మియన్భావమంది।
ఆరుచక్రములకు నందనిపరమాత్మ
గోప్యమునంటెను కుహరమంది।
ప్రజ్ఞానకళలందు భావించిచిన్మయ
మండితాకాశంబు మఱుగుజేరి।
హరిహరహిరణ్యగర్భుల కందరాని
సమరసజ్ఞాన సంయోగ సహితుడగును॥ వసుధ॥

సీ. యోగసాధనజేసి బాగై నచిత్తంబు
 చపలత్వముడిగిన చక్కబడును ।
చపలత్వముడిగి పి దపహారమునంటి
 కేవలపరమాత్మ భావమమరు ।
భావమున్మనిజేర్చి పరికించునీలోన
 వాక్యముల్నాలుగు వరుసగాను ।
లక్ష్యలక్ష్యార్థంబు లక్ష్యుడై శోధించి
 సర్వాత్మసంయోగ సరణిగాంచు ।
నాల్గువాక్యార్థములసిద్ధి నందిపొంది
సాధనంబేమియునులేక సాక్షియగును॥ వసుధ॥

సీ. వేదశాస్త్రపురాణ వేద్యమైసాధ్యమై
 బోధ్యమైయున్నట్టి భూతిగాంచి ।
సకలచరాచర జంతుజాలములందు
 వెలసిప్రకాశించు వెల్గుగాంచి ।
ద్వాదశారసమధ్య సదయుడై వెల్గెడు
 హృదయాంతరంగుని వెదకిచూచి ।
దేహేంద్రియస్వాంత ధీచిత్తములకెల్ల
 గోచరించనిశుద్ధ గోప్యమూని ।
జ్ఞాతయైయుండు నిష్కళభూతిగాంచు ।
ఒదిమె శైవోహమనియెంచు మాత్మయందు॥ వసుధ॥

సీ. లోకంబులెల్లను లోవెలిపూర్ణమై
 చైతన్యశూన్యమై చెలగునాత్మ ।
అశిపదాతీతమై యాదిపరంజ్యోతియై
 యకళంకమై యమరునాత్మ ।
భవరోగశూన్యమై ప్రకృతిద్వయాంతమై
 బరగెడునాత్మయే ప్రత్యగాత్మ ।

గురుభావకల్పంబు గుణరహితాంతంబు
గురుజ్ఞప్తిచిత్పర గోప్యనూత్మ।
నిరుపమానంద భావమే నిర్మలాత్మ।
నిష్కళానందపూర్ణమై నెగమనాత్మ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

సీ. తెలివిగురూక్తిచే తెరచాటుమించెడి
తెల్వితన్మయతీచ్చ తేజమాత్మ।
తెల్వికన్నాపలో దెలిసెడిలోకంబు
తెలివిసాక్కడిజ్ఞప్తి తేజమాత్మ।
తెలివిరూపముగాంచ తెలియదుకంటికి
తెట్టతెఱగుబయ త్తేజమాత్మ।
తెలివిమాయలలోన తెందెప్పలై దోచు
తెల్వితెల్వికిసాక్షి తేజమాత్మ।
తెల్విలోనున్న తెల్వికి తేజమాత్మ।
ధీజితాంతర పరమాత్మ తేజమాత్మ॥ వసుధ॥

చిద్బ్రహ్మము.

సీ. భానుకోటిప్రభా భాసితహృద్యమై
నిగమాంతవేద్యమై నిత్యమగుచు।
ఆదియంత్యములేక నమరిచిన్మింటను
యమలమైసత్యమై విమలమగుచు।
స్వప్రకాశాత్మయై స్వజ్యోతిరూపమై
సర్వాత్మమైబ్రహ్మ సాక్షియగుచు।
వేదాంతవేద్యమై విద్యోతపూర్ణమై
నిర్గుణానందమై నిజమునగుచు।
భావనాభావ్య శూన్యచి ద్బ్రహ్మమగుచు।
నున్నపరమాత్మ సంయోగ మెన్నుచుండు॥ వసుధ॥

మౌనముద్ర.

సీ. తానుతానగునట్టి తలపుహృద్వీథిని
తన్మయపురిజేర్చి తాకుచుండు।
తనలోనిగురికీలు దలపోసితత్త్వంబు
నెత్రిగెఱుదాని నీనెఱుగుచుండు।
మరణభయంబును మదిలోననుంచక
నిజసమాధిమనను నిల్పుచుండు।
అంటియుండుమునిత్య మంతర్ముఖంబున
మౌనముద్రాత్ముడై మఱిగియుండు।
పరమపరిపూర్ణ సుస్థిత ప్రజ్ఞుడగుచు।
నీలతోయద విద్యుద్వ నియతకాంతి॥ సువధ॥

జీవన్ముక్తుడు.

సీ. ఎవనిభావనగివి నెసగుదీపముమాట్కి
దేహములోపల తేజరిల్లు।
హృదయపంకజవర్తి విదితతేజస్స్ఫూర్తి
సదమలగుణమూర్తి సత్యకీర్తి।
నెంచిసౌఖ్యమునోసి మించినయోగియై
యతినిర్మలుండైన యాత్మగురుడు।
బ్రహ్మమయుండైన పరిపూర్ణచిత్తుండు
ఆనందరూపుడై యలరుననెడు।
నట్టివాడె జీవన్ముక్తుడనగనొప్పు
బ్రహ్మవిద్వర్యుడనెడు సద్బ్రాహ్మణుండు। వసుధ॥

ఐక్యభావము.

సీ. పరిపూర్ణులమటంచు భ్రమపడిపల్కెరు
పరిపూర్ణతత్త్వంబు బడయుటరుదు।

మనసు నిల్చెనటంచు మఱియులుబల్కేరు
మనసు నిల్చినతోడ మాయయరుదు।
మాయదాటితిమంచు మంకులుబల్కేరు
బాగైన యమనస్క భావమరుదు।
అమనస్కభావుల మనిజనుల్బల్కేరు
అమనస్కపరిపూర్ణ మంటరుదు।
అందిమన్మయమానుట యరుమునుమ్మి।
అందిపొందెడు వారైక్యులనగి జెల్లు।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

జాగ్రస్స్వప్న షుషుప్తులు యింద్రజాలము.

సీ. జలదర్పణాదుల చెలగెడిరూపము
లగుచుండుచిత్రమై యణగుచుండె।
యింద్రజాలములందు సాంద్రమహాక్రియలన్ని
మాయకుమాయమై మహిమదోచు।
స్వప్నంబులోపుత్ర సాంగత్యమునునుండి
మేల్కొన్నతోడనే మిణుకరించు।
జాగ్రతలోపల జరిగినవార్తను
షుప్తిలోనిజముగా త్రిప్తిదప్పు।
రెండవదిలేని బ్రహ్మంబు నిండుమతిని।
యుండగనుమింక నిచ్చలు నుండబోవు॥ వసుధ॥

ప్రత్యగాత్మానుభవము.

సీ. రాకపోకలులేని రాజయోగముపూని
పట్టుగానచలంబు మట్టుచుండు।
నామరూపములేక నడయాడుతత్త్వంబు
భూతంబులైతోచు పుడమియందు।

వెల్గులోహృద్వీధి వేద్యమౌగురుసంజ్ఞ
యాద్యంతశూన్యమై యలరుచుండు ।
మనసముద్రైక్యంబు మజ్గించిగురునాజ్ఞ
మన్మయమగునాత్మ మఱుగియుండు ।
నట్టిచిచ్ఛక్తిజ్ఞప్తిలో ముట్టిపట్టి ।
ప్రత్యగాత్మనుయెన్నుట నిత్యసుఖము । వసుధ॥

త్రిగుణ నిరసనము.

సీ. త్రిగుణంబులందున దృఢమతిశోధించి
సాధువృత్తినిబూన సత్వమబ్బు ।
రాజసగుణమంద రజ్జులాడించును
తామసగుణమంద తమకమబ్బు ।
నీమాటలోపల నియమించినసాత్వీక
యోగమందినగాని బాగుగాదు ।
రాజసతామస రహితుడౌసుజ్ఞాని
తత్పదగురియుండె దగిలిజ్ఞప్తి ।
తనరుసాత్వికరాజస తామసముల
బొందిపొందదు నిర్గుణానందపరుడు॥ వసుధ॥

ఐక్యసంధానము.

సీ. అంతరాత్మజ్ఞాన మందగోరుచువిశ్వ
మయునినిరంజను మదినినిల్పి ।
భావనాతీతుని దేవాదిదేవుని
స్వప్రకాశుని శివు శాశ్వతుడజు ।
నిఖిలాంతరాత్మను నిర్ణయప్రజ్ఞలో
నిజముగాధ్యానించి నిర్గుణంబు ।
దాశితన్మయమందు తలపునైక్యముజేసి
పరిపూర్ణుడైయుండు భావమందు ।

తాను దనలోన హంసను దనరజూచు।
నట్టివానికిమరుజన్మ మవనిలేదు।
వసుధ ముత్యాల నంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

సీ. పాత్రలలోనీరు బరికించవేర్వేరు
నీరుదానొక్కటై నిండియుండు।
బంగారుసొమ్ములు శృంగారముల్వేరు
బంగారమొక్కటై బరగుచుండు।
దీపముల్వేర్వేరు దేదీప్యమైవెల్గు
వెలుగుదానొక్కటై వెలయుచుండు।
ఘటములువేర్వేరు గన్పించుచుండును
మృత్తికయొక్కటా యత్తమగును।
దేహములుచూడ వేర్వేరు దేహియొకడు
ధ్యానమున జీవుడేకమై దనరుబ్రహ్మ॥ వసుధ॥

సీ. లేదులేదనిజూడ లేకపోవుజగంబు
కద్దుకద్దనిజూడ గలుగుజగము।
కలయందుదోచెడి గజతురగాదులు
లేచిచూడ మతిదోచవయ్యె।
మెలకువలోనున్న మేలైనసంపద
ల్నిద్రలోనష్టమై నిలువవయ్యె।
యీరెండవస్థలు యెవినిజమనిచూడ
కలయెరెండును చెల్లవెచట।
భ్రాంతిలేనట్టిపరమాత్మ భావమెఱిగి
భ్రాంతిశూన్యంబెఱుంగుటే బ్రహ్మమయము॥ వసుధ॥

యోగప్రభావము.

సీ. సుస్థిరప్రజ్ఞలో సారగుచుండెడిజ్ఞప్తి
పాదుజూచినవాడె పరమయోగి।
బోధరూపములగు బుద్ధ్యాదులకుసాక్షి
నియమించుహంసను నిత్యయోగి।
నేననుగురుకీలు గాంచంగరానిది
తనకుతానై మించు తత్త్వయోగి।
అన్నిటిలోనుండి యెన్నకుమానక
రాణించుహృద్వీది రాజయోగి।
మొదలుకొనలేక వెల్గును ముక్తయోగి।
బ్రహ్మమయమంద గోరును భవ్యయోగి॥ వసుధ॥

హంసజపము.

సీ. నిర్వికల్పసమాధి నిర్గుణధ్యానంబు
నియతిదప్పనిజ్ఞప్తి నిజముగనుము।
బుద్ధిబుద్ధినిజేర్చి పూర్ణసమాధిలో
నచలుడై యుంచు హంసజపము।
మాటలింకినతోడ మనన్మయగురునిష్ట
బ్రహ్మోహమస్మియ స్వరమపదము।
వెలివిషయమునాపి విజ్ఞానదృష్టిలో
నిజమూర్తిగనుచుంట నిత్యతపము।
సర్వదృగ్దృశ్య ములకెల్ల సాక్షివగుము।
కొండవలెనిల్చి నచలుడై యుండగనుము॥ వసుధ॥

అవ్యయ బ్రహ్మము.

సీ. పరమైనబ్రహ్మంబు గురిదాటిచూడగా
తరముగాకెదియుంచు స్థిరమదేను।

బోధరూపంబున బుద్ధ్యాదులకుసాక్షి
  జిరకాలమొకరీతి స్థిరమదేను ।
నేనునేననుజ్ఞప్తి నెక్కొనియున్నది
  తరచిచూడగరాని స్థిరమదేను ।
అన్నిరూపులయందు యమరియేయున్నది
  నిరుపమంబైనట్టి స్థిరమదేను ।
పరమచిదచిద్విలాసమహా స్థిరమదేను।
బ్రహ్మమద్వయమనిచెప్ప బలుకుశ్రుతులు।
వసుధ ముత్యాల వంశపావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

బ్రహ్మమేనీవనుభావము.

సీ. ఆడువారెవ్వరు పాడువారెవ్వరు
  గూడువారెవ్వరో గుర్తుగనుము ।
జూచువారెవ్వరు బ్రోచువారెవ్వరు
  వినెడువారెవ్వరో వెదకిగనుము ।
తిరుగువారెవ్వరు తినెడువారెవ్వరు
  మెరుగువారెవ్వరో మెఱకగనుము ।
పలుకువారెవ్వరు పలికింతురెవ్వరు
  స్వప్రకాశంబైన సాక్షిగనుము ।
ఏది సంతోషదుఃఖంబు లేకమగునో।
యదియెబ్రహ్మంబునీవని యందిగనుము॥ వసుధ॥

తన్మయ బ్రహ్మము.

సీ. సకలయోగీంద్రుల సన్మనోనిలయుని
  సంచెతింగినజ్ఞాని సత్యసముడు ।
జాతినీతులురోసి జన్మదుఃఖముబాసి
  జటిలుడై తిరుగును జైత్రుడెపుడు

పంచవింశతితత్త్వ పరచిదాకాశంబు
ప్రతిభగాంచెనుమాని ప్రాజ్ఞుడతను ।
యెప్పుడు పరిపూర్ణ మిరవుగానెంచెను
యెఱుకబుచ్చినవాడు విధిరెముడు ।
ఘనన భోజ్యోతి బెనగెను ఘనుడతండు ।
తన్ను తాజూచి తన్మయం బెన్నుచుండు॥ వసుధ॥

అద్వయానందము.

సీ. దేహపంజరమందు ద్రిమ్మరైయెఱుక
తత్త్వంబుమఱచితా నణుడు జీవి ।
విమలబోధాకార వృత్తిచే కేవల
పరమాత్మ సంయోగ పరుడు జీవి ।
భూమిమధ్యదేశ నభోవీధి చిక్కి
విశ్వరూపాత్ముడై వెలయుజీవి ।
పరిపూర్ణ దృశ్యయ బ్రహ్మంబు వ్యాప్తమై
తన్మయానందుడై దనరుజీవి ।
వివిధ విషయేంద్రియములకు విరతిజీవి ।
యద్వయానంద పూర్ణుడై యలరుజీవి॥ వసుధ॥

హంసమహిమ.

సీ. లయమంత్రసాంఖ్యాది లక్షణంబులకంటె
నధిక ఫలంబిచ్చు హంసమహిమ ।
శివవిష్ణుబ్రహ్మల చేరిమ్రొక్కుటకంటె
నధిక ఫలంబిచ్చు హంసమహిమ ।
సకలతీర్థస్నాన సంకల్పములకంటె
నధిక ఫలంబిచ్చు హంసమహిమ ।
తలక్రిందులై యుండి తపముజేయుటకంటె
నధిక ఫలంబిచ్చు హంసమహిమ ।

ప్రజ్ఞలో వెలిపూర్ణమౌ బయలుహంస ।
భావనాతీత చిద్బ్రహ్మ పరమహంస ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

బ్రహ్మానందము.

సీ. ఉత్కృష్టమగువేద ముంభితజ్ఞానంబు
నరయబ్రహ్మానంద మందిపొందు ।
వుదితమై వేదము లుద్ఘాటముగజెప్ప
నాప్రజ్ఞనిలయమే నధిగమించు ।
స్వాత్మైక్యమననంబు సత్యవ్రతంబుగా
వెలియైజగమునకు వెలుగుపొందు ।
సర్వమునీలోన సాధించిహృన్మధ్య
పరిపూర్ణచిద్బ్రహ్మ ప్రతిభనెంచు ।
నిన్నునీలోనగనిమెల్లు నిగ్గుమనసు
పోలియుతనయందె యింధనానలముపగిది॥ వసుధ॥

పరిపూర్ణము.

సీ. నిర్మలాకారమౌ నిగమాంతవేద్యంబు
నిత్యసత్యజ్ఞాన నిర్ణయంబు ।
నిష్ప్రపంచజ్ఞాన నిష్క్రియాసంపూర్ణ
నిష్కారణంబైన నిర్గుణంబు ।
నిస్సంగనిర్మోహ నిష్కళాజ్ఞానంబు
నిగమాంతవేద్యమౌ నిరుపమంబు ।
నిర్మత్సరంబైన నిజగురుధ్యానంబు
నిర్వికల్పంబగు నిర్మలంబు ।
ఆత్మకైవల్యపరిపూర్ణ మనుభవంబు
గలసియొక్కటియైమించు ఘుటియలోన॥ వసుధ॥

మహావాక్యవిచారణ.

సీ. నేను నీవనుజ్ఞప్తి నెమ్మినాలోచింప
నేనుప్రజ్ఞానంబు నీవుజడము ।
నేననజీవాత్మ నీవన దేహంబు
నేను ఈశ్వరుడైతె నీవుమాయ ।
నేనుపరబ్రహ్మ నీవుమాయాశక్తి
వద్వయద్వయముల నమరజూడ ।
నేనులక్ష్యార్థంబు నీవువాచ్యార్థంబు
గనుమీమహావాక్య ఘటితసరణి ।
నీవు నీవగువాచ్యార్థ నియతిమాని ।
నేను నేనగు లక్ష్యార్థ నేతవగుము॥ వసుధ॥

సీ. తత్త్వమే నిత్యమా తాత్పర్య మరయంగ
సోహమస్మైక్యంబు సూత్రమయ్యె ।
ప్రజ్ఞానమేబ్రహ్మ సంజ్ఞగాగొనిన జీ
వోహమస్మియన బ్రహ్మోహమయ్యె ।
అయమాత్మయనుబ్రహ్మ మంతరాత్మజ్ఞాన
మన్మయసంయోగ మహిమయయ్యె ।
అహమస్మిబ్రహ్మ తదంతరాళముజూడ
కంటిమింటికిమధ్య ఘనమదయ్యె ।
నిర్గుణానంద పరిపూర్ణ నిష్కళంక ।
భావమందిన బ్రహ్మంబు బట్టబయలు॥ వసుధ॥

తన్మయ బ్రహ్మము.

సీ. గురుభావమెుకచే గుర్తించిమించిన
గురుశిష్యులకుమధ్య గుర్తులేదు ।
గుర్తుగానిష్ఠలో గుణశూన్యమందిన
గుహ్యమేయచలంబు కోర్కెలేదు ।

కోర్కెలంటెనుజ్ఞప్తి కుంభించిచూడగా
    నిమిషమాత్రం జ్ఞప్తి నిలువలేదు ।
నిలువనిమెఱుకను నిర్మించిసాక్షిన
    కేవలపరమాత్మ కిట్టిముట్టు ।
నిరవధి బ్రహ్మ తన్మయ పరుడవగుచు
భోగపరవశుడై యుండు పూర్తిగాను ।
వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

నిర్వికల్పము.

సీ. ఏయుపాధియులేక నెద్దానినంటక
    లోకమందునజ్ఞాని లోలుడగుచు ।
తిరుగుచుతన్మధ్య దృష్టిచేరగనిల్పి
    పరగురుభావ నిష్పత్తివిడక ।
తననీడతోబాటు తాను బ్రహ్మమునంటి
    నిర్గుణానందంబు నేర్పువిడక ।
గడచిపోయినవన్ని గమనించకను సచ్చిదా
    నందమొందు సత్యముగలోన ।
నిర్వికల్పసమాధిలో నిగుడముట్టి ।
బ్రహ్మతన్మయ మానును భవ్యయోగి॥ వసుధ॥

బ్రహ్మైక్యము.

సీ. ప్రత్యగాత్మనుజూచి పనుపడమదినిల్పి
    ధ్యానసంయోగంబు బూనవలెను ।
కనుపడునవియెల్ల కానుకానని వ టి
    ఖం బ్రహ్మ మయమందె గాంచవలెను ।
తత్త్వమసిన్యైతి తాత్పర్యమార్జించి
    తన్మయానందుడై దనరవలెను ।

అయమాత్మ బ్రహ్మైక్య మనువుగా గూడెడి
హంసయోగంబులో నందవలెను ।
బ్రహ్మమందునదోచెడి భ్రాంతులడచి ।
శ్రుతియథార్థములో నెంచు ప్రతిభముక్తి॥ వసుధ॥

సీ. బ్రహ్మసంయోగంబు బరికించుసుజ్ఞాని
యెక్కువసుఖమంది సాక్షియుండు ।
పూరూరుతిరుగుచు నుపక్రియలందక
పరిపూర్ణుడై తాను బరగుచుండు ।
నొకచోటజ్ఞానియై యొకచోటమత్తుడై
యొకచోటనాడుచు నొదిగియుండు ।
సూర్యునినీడను చూడనిక్రియ తాను
స్థూలదేహమునంటి సాగియుండు
పరచిదానందనిలయుడై పరగుచుండు ।
నట్టిపరిపూర్ణుడవనిలో బుట్టుటరుదు॥ వసుధ॥

సర్వము బ్రహ్మము.

సీ. యోగియైనెమ్మది భోగసామ్రాజ్యంబు
ప్రజ్ఞలో గురుకీలు బలిమిగనుము ।
తనువుదూష్యమటంచు తగుధ్యానమందుచు
మెప్పుగా గుణములు మెదపిగనుము ।
నేనుజీవుడగాను నియమాత్మశివుడనే
నియతిదప్పనియుక్తి నేర్పుగనుము ।
అంతరాత్మజ్ఞాన చింతనీలోనుంచి
నేనునేననువాడ నేనటన్చు ।
భ్రాంతినిరసించి సర్వంబు బ్రహ్మమనుచు ।
మంత్రతంత్రములడచి స్వతంత్రుడగుము ।

వసుధ ముత్యాల వంశ పావనవికాస ।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

కేవల బ్రహ్మము.

సీ. అచలసమాధిలో నభ్యసించినజాలు
నఖిలముద్రలపైని యాసలేల ।
కేవలబ్రహ్మంబు కీలుగాంచినచాలు
పలుమారుయోగము ల్బట్టనేల ।
ద్వాదశాక్షరిమంత్ర తత్త్వమందినచాలు
మంత్రతంత్రంబుల మచ్చికేల ।
గురుతుగాబ్రహ్మంబు గురినిల్పితేచాలు
యితరగుర్తులపైని యిచ్ఛయేల ।
పరచిదాకాశ బ్రహ్మంబు నెఱుగువెన్క ।
సకల సంశయములువీడి సమయునచట । వసుధ॥

ద్వాదశాక్షరి భావము.

సీ. అచల సంపూర్ణంబు నాత్మసమాధిలో
ద్వాదశాక్షరిబూని దలగకుండు ।
మూలమేమియులేని ముక్తికై కూర్చొడి
షోడశాక్షరిగుట్టు గూడియుండు ।
కలనుదోచినవన్ని కల్లదేహములని
పంచదశాక్షరి పమ్మిచుండు ।
కోరియీమంత్రము ల్కుదురుగామదినెంచి
పట్టువీడనియోగి పావనుండు ।
గానబ్రహ్మైక్య సంధాన మానబూను ।
నట్టియోగికి మరుజన్మ మవనిలేదు॥ వసుధ॥

సాక్షిత్వము.

సీ. సర్వజీవులయందు సంపూర్ణముగనిండి
సర్వేశుడున్నట్టి జాడజూచి।
నామరూపక్రియ లేమియులేనట్టి
యంతరాత్మజ్ఞాన మమరజూచి।
కర్మసంచయమందు కర్తవ్యమెంచక
గాలుచున్నట్టియా ఘనముజూచి।
స్వప్నజాగ్రత్సుప్తి సంధులమెదలక
కనుచూపుకందని కాంతిజూచి।
అందునిందన కనుబయ లందజూచి।
సర్వమందునవేకమా సాక్షియగును॥ వసుధ॥

జీవన్ముక్తుడు.

సీ. ఈపద్యముల్విన పాపముల్నశియించు
చదువువారాత్మైక్య పదవిగందు।
రాయురారోగ్య సరై వైశ్వర్యములగూర్చు
నద్వైతసంసిద్ధి యమరుచుండు।
ధనపుత్రపౌత్ర సంతతిబాంధవాదిగా
పశుగజతురగ సంపదలుగలుగు।
శాంతిధాంతిక్షమా సత్యధర్మోపేత
బలయశస్తేజముల్ ప్రాప్తమగును।
నిర్వికల్పక సమధిక నిత్యసత్య।
భవ్యపదమబ్బు తిరిగి యెప్పటికిరారు॥ వసుధ॥

సీ. ఈసీసపద్యము ల్వ్రాసిన చదివిన
పరమకైవల్య సంప్రాప్తిగలుగు।

దీనియందున్నట్టి దివ్యతత్త్వమునెంచ
సర్వదుఃఖంబులు సమయఁగల్గు।
స్థిరమైన గురుభక్తి సిద్ధింపనొరకొని
క్రమముక్తిమార్గంబు కదియఁగల్గు।
విశ్వరూపాకృతి వెలయంగమదిఁజూపి
ధ్యానశుద్ధబ్రహ్మ తత్త్వమమరు।
దినకరశశాంక పావకాది ప్రభుతులు।
నుంచు నందాక నీకృతి యుంచుభువిని।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

మంగళము.

సీ. పరమగురూక్తిలో ప్రణవాంతమగునట్టి
మననచిదాత్మకు మంగళంబు।
సకల దృఙ్మయరూప సారాంశమైయొప్పు
మన్మయబ్రహ్మకు మంగళంబు।
నిత్యసత్యజ్ఞాన నిర్ణయమైనట్టి
మనమధ్యహంసకు మంగళంబు।
గురుశిష్యులకుమధ్య గుణరహితాత్మస
న్మాన్యతత్త్వమునకు మంగళంబు।
మంగళాకార పరమాత్మ మంగళంబు।
మహితమా కేవలాత్మకు మంగళంబు।
వసుధ ముత్యాల వంశ పావనవికాస।
చిత్కళాభోగి శ్రీనారసింహయోగి॥

చిత్కళాసంపత్తి సంపూర్ణము.

ఓం.

శ్రీగణేశాయనమః.

శ్రీ మహాభారతమునందలి శాంతిపర్వంబున
(భీష్ముండు ధర్మరాజునకు)
వార్ష్ణేయుండను మునీశ్వరునికిన్ని
ఆయనశిష్యునకున్ను జరిగిన సంవాదము.

3. అధ్యాత్మ విద్యాసంసిద్ధి.

శ్రీశారదాంబస్తోత్రము.

శ్లో॥ నమస్తే శారదాదేవి కాశ్మీరపురవాసిని ।
త్వామహం ప్రార్థయేనిత్యం విద్యాదానంచ దేహిమే॥

శ్రీగణాధిపతి స్తోత్రము.

వృత్తం॥ గణాధీశ సామ్రాజ్య సింహాసనస్థం ।
సమారాధ్య మబ్జాసనాద్యైః సమస్తైః ।
ఫణాభృత్య మాబద్ధ తుండం ప్రసన్నం ।
భజే విఘ్నరాజం భవానీతనూజం॥

స్వగురుస్తోత్రము.

పంచపాది గీత పద్యములు.

పంచరత్నములు.

గీ॥ శరణుదైవశిఖామణి శరణు శరణు ।
శరణుశరణాగతత్రాణ శరణు శరణు ।
శరణు బ్రహ్మోపదేశిక శరణు శరణు ।
శరణు యస్మద్గురుప్రభో శరణు శరణు ।
ఆగమాంతర్య నరసింహ యోగివర్యా॥

గీ॥ స్వామిదైవ శిఖామణి స్వాంతమహిమ।
నేమిజెప్పుదు దిగంబరు నిశ్చగింత।
నెట్లువర్ణింతు మద్గురు నీళెతంబు।
సన్మనో నిలయపూర్ణ మే సత్యమయ్యె।
ఆగమాంతర్య నరసింహ యోగివర్యా॥

గీ॥ షోడశాక్షరి మననంబు జాడబట్టి।
యందె అష్టాక్షరములలో ననువుమీర।
ద్వాదశాక్షరి మంత్రంబు తలపునంటి।
వేదచతురాక్షరానంద వేత్తనైతి।
ఆగమాంతర్య నరసింహ యోగివర్యా॥

గీ॥ బ్రహ్మవిజ్ఞాన గురుతనూ భవులగలసి।
బ్రహ్మగురుబోధ మననుడై భవమువిడది।
బ్రహ్మ భూతాంతరాద్యంత పరమసత్య।
బ్రహ్మమండైక్య మగుటయే పరమపదవి।
ఆగమాంతర్య నరసింహ యోగివర్యా॥

గీ॥ అచలబ్రహ్మబోధ ఆత్మసమాధిలో।
దలచిదలచియోగ తల్పమందు।
సచలితంబులేని సర్వసుఖానంద।
పరవశత్వమంద బ్రహ్మమదియె।
ఆగమాంతర్య నరసింహ యోగివర్యా॥

వ. ఓధర్మరాజా పాష్ణేయుండను పేరుగల మునీశ్వరుండు సుఖగోష్ఠిలో నున్నప్పుడు అతని శిష్యుం డొకడు వచ్చి ముకుళితహస్తుండై నమస్కరించి వినయముతో నిట్లనియె.

ఓ మహాత్మా? మోక్షమార్గము నాపై కృపగలిగి జెప్పుమని పాదములమీదబడె ఆమహాదివ్యజ్ఞాని శిష్యునితో నిట్లనియె.

ఓశిష్యా? నీవునాయందు భక్తిగలిగియున్నావు జ్ఞానవంతుడయ్యె
ధవు మోక్షమార్గమును ఉపదేశించుటకు నీవుయోగ్యుడవు. నేను జెప్పెడి
మాటలను సావధానముగా చిత్తంబున నిలిపి వినుచుండుము ఈకాల
చక్రము పరిమితి లేనిది ఈకాలమువలన సృష్టి పరంపరలును ప్రళయ
పరంపరలును జరుగుచుండును జలప్రళయమైన పిమ్మట పరమాత్మను
ప్రకృతినిబొంది మరియు భూతముల సృష్టింపుచుండును అట్లు భూతములు
పుట్టినపుడు మునులు యేర్పడి వారలు ప్రళయమందుదాగిన అజ్ఞానియుం
డెడి సర్వవేదశాస్త్రములను తిరుగాయేర్పరచి సకలజనులకును [illegible] అను
ష్ఠింపఁజేయుచుందురు సకలవేదశాస్త్రములును (బ్రహ్మజ్ఞానమును) దె
ల్పుటకుసాధనములై యున్నవి ఆబ్రహ్మస్వరూపమును దేవతలును ముని
లును తెలియఁజాలకుండిరి విష్ణుదేవుని మూలమును (అనగా బ్రహ్మ
మును) యెరిగియుండె ఆ బ్రహ్మజ్ఞానము సకలదుఃఖములను పోగొట్టు
టకు దివ్యౌషధ తుల్యమై యుండును ఆబ్రహ్మజ్ఞానమును అనాదిపురు
షుడగు శ్రీవిష్ణుదేవుని కృపవలన మునులు దెలిసికొనిరి, ఆమునుల
వలన క్రమక్రమముగా జనులు దెలిసికొనిరి అంతట కేవల శుద్ధుండగు
పరమాత్మయందు మొదట వొక (చైతన్యము) శక్తి బుట్టినది ఆశ
క్తివలన ప్రకృతిగలిగినది ప్రకృతివలన బుద్ధిగలిగినది (బుద్ధిని) మహాత
త్త్వమని జెప్పుదురు ఆమహాతత్త్వమందు (అహంకారము) కలిగినది
ఇవియన్నియు (చేతనశక్తిపొంది) చిత్తునందు కూడియున్నవి (అహం
కారము) వలన ఆకాశముపుట్టె, ఆ ఆకాశమువలన వాయువుపుట్టె, ఆవా
యువువలన అగ్నిపుట్టె, ఆఅగ్నివలన జలముపుట్టె, ఆజలమువలన పృథ్వి
పుట్టెనివియన్నియు చేతనాంశముగలిగి సత్వరజస్తమోగుణ స్వరూప
ములై యున్నవి మరియు (మహత్తత్త్వము) మొదలుకొని భూమిపర్యం
తముగల యేడును సప్తవికృతులనబడెను వీనివలన బుట్టిన జ్ఞానేంద్రియ
ములైదును కర్మేంద్రియములైదును శబ్దస్పర్శాది విషయములైదును
మనస్సువొకటియు కూడగా పదియారు అగుచున్నవి యివియే షోడశ

వికారమువలనంబడుచున్నవి యీపదియారింటికి (లింగశరీర) మనియు, (స్థూలశరీర) మనియు రెండుపేర్లుగలవు యీలింగశరీరము పరమాత్మను గోచనియ్యక దాచిపెట్టినదై నను కరుణారూపమైనపుడు ఆపరమాత్మను ఉపాసించునది యగును, మరియు ఓశిష్యా? తొమ్మిది ద్వారములుగల దేహమనెడి దివ్యపట్టణమందు చింతింపశక్యముగాక వ్యాపకుడై యుం డెడి (పరమాత్మ) నివసించియుండును ఈదేహమందుగల సకల భావ ములతో గూడియున్నందున (ఆపరమాత్మ) పురుషుడని చెప్పంబడును ఆపురుషుడు మృతిలేనివాడగును పరిమితిలేనివాడగును నిర్మలస్వరూపు డగును వృక్షమం దగ్నియున్నట్టు పురుషుడనెడి (పరమాత్మ) దేహమం దుండును ఈపురుషుని బుద్ధిచేతతెలిచి యెరుగవలయును మరియు ప్రకా శరూపమగు ఆ పురుషుడు యోగమధనముచేత బుద్ధికి తెలియబడును మధనమనగా (పెరుగు) నందు వెన్నతీయుటకు చిలికినట్లు, అనగా మన స్సులోనే మనన దృఢంబుచేత తెలియందగు ఆ పురుషుని స్వరూపము (ప్రత్యక్ష స్వరూపమై యుండును) అది సకల జీవులచేతను ఆశ్రయింప దగినదగును గనుక శ్రవణ మనన నిధిధ్యాసలచేత ఆ పురుషస్వరూపము తెలియం బడును సకల భూతములును (అవాఙ్మానస గోచరుండగు) పరమాత్మయందు బుట్టుచు వృద్ధిబొందుచు నశించుచున్నవి ఆపురు షుడు భూతముల ఉత్పత్తి మొదలగు కార్యములకు సాక్షియైయున్నాడు గాని (ఆపురుషునకు) వికారములు యేవియునులేదు. ఓశిష్యా? ఆత్మ చేత ఒకకాలచక్రము పట్టుకొనబడి కాలవశమువలన దిరుగుచుండును ఆచక్రమునకు మహత్తత్త్వములు మొదలగు యేడువికృతులకును అంచు లుగానున్నవి పదియారు వికారములును చక్రమునకు బొడ్డుచుట్టుగల ప్రదే శములోనున్నవి (మధ్యబొడ్డు తెలియం బడని) మాయాస్వరూపము గానున్నది నిశ్చలరూపము ఆచక్రమునకు ఆధారముగానున్నది ఈకాల చక్రమునందు సకలమగుజంగమస్థావరరూపప్రపంచమంతయు స్వాధీనము తప్పి కదలబడుచున్నవి ఇట్లున్నవని తత్త్వజ్ఞానముచేత చూచుకొనవల

యును. ఓశిష్యా! దుమ్ముఁవాయువు పొందినట్లుగా సత్వరజ స్తమోగుణములు పరిశుద్ధుడగు (ప్రత్యగాత్మను) పొందుచుండును. (ఆత్మజ్ఞాన) ము కలిగిన పిమ్మట పండితుండగువాడు వివేకముచేత ఆ సత్వాదిగుణములు ఆత్మయగు (తనకు) పొందనివ్వడు లోకమందు వేదాంతవేత్త దుర్లభుడై యుండును జనులకు సాధారణముగా కర్మమును జెలిపెడి మార్గమందే శ్రద్ధ గలిగియున్నదిగాని మోక్షమార్గ సౌఖ్యమందు బుద్ధిప్రవేశించుట లేదు మరికొందరు పెద్దలగువారలు కర్మలక్షణములగు కార్యములనుజేసి కీర్తికొరకు గ్రహింపదగిన విషయములయందు కామక్రోధాదులను విడువక ప్రవర్తించుచున్నారు. దేహామందభిమానముగలవాని కెంత శాంతచిత్తముండినను కామక్రోధాదులు గలిగియున్నయెడల (బ్రహ్మజ్ఞానము) పుట్టనేరదు అందుచేత వేదాంతవేత్తయగువాడు ఏవిధముచేతనైనను దేహాభిమానము విడిపించెడి మార్గమును అభ్యసించియుండవలెను మరియు అడవికిపోయినవాడు అడవియందంతట తిరుగుచు నవ్వులాటగా వేడుకలకును అడవినిచూచుచున్నట్లే సంసారమనెడి అరణ్యమందు సంచరించెడివారి పద్ధతియు అటువలెనేయుండును. మరియు వ్యాధిగలవాడు తనవ్యాధిని పోగొట్టుకొనుటకై ఔషధమును తినునట్లు అజ్ఞానమువలన కలిగిన (సంసార) బంధమును పోగొట్టుకొనుటకు (సత్యముపరిశుద్ధము మనోనిగ్రహము ఇంద్రియ నిగ్రహము) వీటిని అభ్యసింపవలయును భూమి మొదలు అయిదుభూతములకును శ్రోత్రము మొదలు సకలేంద్రియములకును సాత్విక రాజస తామస గుణములకును సకల లోకములకును ఆలోకాధిపతికిని సర్వమునకు (అహంకారము) మూలకారణమగును పూర్వముచూచిన విషయమును స్మరించుటయు సంతోషించుటయు అనుగ్రహించుట మొదలగు నట్టిగుణములు సత్వమువలన బుట్టినవగును రాగము లోభము రోషము క్రోధము మొదలగునవి రాజస గుణమువలన బుట్టినవియగును గర్వము దుఃఖము మొదలగునవి తామస గుణమువలన బుట్టినవియగును యీ ముందుచెప్పబడిన స్వా

భావ గుణములన్నియు (జ్ఞానమునకు) భంగములై యుండును గనుక (బ్రహ్మజ్ఞానమును) కోరువాడు అధిక ధైర్యశక్తిగలిగి సాత్విక గుణ మునుమాత్రము ఆశ్రయించి తక్కినగుణములను నిగ్రహించి విడువవల యును అట్లుసాత్వికగుణమును మనస్సునందుధరించినయడల ఆసాత్వికగు ణము అధికమైనప్పుడు అది బ్రహ్మజ్ఞాన హేతువగును అహంకారమువలన కర్మము పుట్టగలుగును కర్మవలన దేహసంబంధమును విడువక ప్రవ ర్తింపవలసినప్పుడు ఈప్రకారమే అనేకజన్మపరంపరలు గలుగుచుండును శుక్లశోణితములతోజేరి పుట్టుచుండుట (జన్మమనంబడును) అట్లుశు క్లశోణితములతో జీవుడుకూడుకొని గర్భమందుగల మూత్రపురీషము లలో వృద్ధినిబొందును స్త్రీయొక్కమర్మస్థానమునుంచి బయలుపడి సంసా రదుఃఖసముద్రమునమునిగి మనుష్యుడు దుఃఖించుచుండును ఇట్టిసంసారము కలుగుటకు (ఆశయనెడి) తీగెయే మూలకారణము ఆశయనెడితీగె ప్రాణి వృద్ధిబొందుటకు స్త్రీ జననమే ఆధారమైయుండును వివేకియగువా డు పైవిషయములను దెలుసుకొని ఆశను విడిచి సంసారబంధ విముక్తు డగును జ్ఞానాజ్ఞానములకు (ఆత్మయే) ఆధారము బుద్ధికిని అహంకార మునకును సాక్షివిధముగనుండెడిదై ఇట్టిదట్టిదని చెప్పరానిదియుననగు బోధచే (జీవాత్ముడని) శ్రుతులుజెప్పుచున్నవి అట్టిజీవుడు పూర్వజ న్మమందు చేయబడిన కర్మములచేత సంసారమందుండి సుఖదుఃఖము లనుఅనుభవించును అజ్ఞానమందుమునిగియున్నాడు స్వప్నమందు మను ష్యుడు నమ్మిన సుఖదుఃఖములను అనుభవించినట్లుగా (జీవుడు) యిం ద్రియములతో గూడుకొని సంసారమును అజ్ఞానభ్రాంతిచేతనమ్మి సుఖ దుఃఖములను అనుభవించుచున్నాడు కామముచేతగలిగెడి యింద్రియ భోగములనువిడిచి ఆత్మవిచారమువలన బ్రహ్మజ్ఞానమును సంపాదించిన యెడల (పునర్జన్మదుఃఖము) గలుగనేరదు సకల జీవులయందు మను ష్యుడు శ్రేష్ఠుడు మనుజులలో బ్రాహ్మణుడు శ్రేష్ఠుడు ఆ బ్రాహ్మణులలో వేదార్థమెరిగినవాడు శ్రేష్ఠుడు వానికంటే ఆత్మజ్ఞానమెరిగినవాడు శ్రేష్ఠు

ను (జ్ఞానము) నేత్రమువంటిది (నేత్రములేనివాడు చూపులేకయుండు ను) కాబట్టి జ్ఞానమార్జించదగు. మనసు ... శక్తితో గూడియుండు చిత్తమునకు ఓర్పును సత్యమును ... శుద్ధము ... ట్టివే, మంచి ధర్మ ... గును. బ్రహ్మచర్యము మిక్కిలిపరమధర్మమ... ... చిక్కుపర్చక జాగరూకతగలిగి యుండవలెను మరియు ... ము నిలచి యుండుటకు పదినాడులు మూలకారణమై యున్నవి ఇంద్రియములు సంచరించుటకు అయిదునాడులు హేతువులై యున్నవి ఈ చెప్పబడిననాడులలో పదిస్థూలములై యున్నవి అయిదు సూక్ష్మములై యున్నవి మరియొకనాడి మిక్కిలి పరమసూక్ష్మరూపముగానుండి హృదయముయొక్క నడుమ వ్యాపించియున్నది అదిచూడగా (సర్వవ్యాపియగును) ఆసూక్ష్మనాడి మరిగినచిత్తము మరియొకస్థానమునకు పోజాలదు ఒకానొకప్పుడు పోయినను త్రిప్పుకొనవచ్చును ప్రపంచసుఖముమరచి హృదయమందున చిత్తమును నిలిపి (పరమాత్మను) చూడవచ్చును (శుక్లము) దర్శించిన చిత్తమునిల్చును ఆశుక్లమనేబిందుదర్శనము చేయనివారికి (పరమాత్మ) గోచరముకాదు శుక్లముయొక్క పొగరువలన కామముగలుగును కామమువలన సకలేంద్రియములకు పొగరుబుట్టును మనస్సంకల్పమువలన శుక్లము చిక్కులోబడి చెడిపోవును పురుషబీజమగు (శుక్లము) యింద్రియమనియును (బిందువని) చెప్పంబడును సకల ధాతువులకు (శుక్లమే) మూలమైనది శుక్లము మనస్సునకు సూక్ష్మమైనరూపమై తోచుచుండును అట్టిమనోరూపము అపుటకు పరిపక్వమగుబుద్ధి సమర్థతయుండవలెను. యవ్వనవంతులునువృద్ధులును అజ్ఞానముచేతదుర్బుద్ధిగలిగి తెలివిమాలి తమ మనోవేగమునుఆపజాలరు శుక్లమునురక్షించుట దేహమునుండి వెలుపలికి రాకుండెడి స్థితినిగలిగించుకోవలయును అట్లుచేయుటకై యమము నియమముమొదలగు యెనిమిదియోగములు సాధనములుగలిగి పూర్తిగానుకర్మమునుచేయుచు ఆయమనియమాదులు అభ్యసించుచు విషయ (సుఖకర్మములను) గోరక ప్రవర్తించవలయు విషయములవలనగలిగెడు దుఃఖ

ములకు అంతములేదు గోరినవారికి కీడేవచ్చుచుండును విషయాభిలాష వదలినవారికి (మోక్షము) నిస్సంశయముగా గలుగుచుండును జనన మరణ నానావిధ దుఃఖములు జనులు పొందుచుండగా అట్టి జనులను పండితులగువారుచూచి భయపడి మోక్షమునకు ప్రోవజూపించుచుండందగు మోక్షేచ్ఛ గోరెడువారు దేహపరిశుద్ధతయు వాక్పరిశుద్ధియు మనోపరిశుద్ధియు జేసికొని అహంకార స్వభావములేనివాడై నిర్మలబుద్ధిమంతుడై యేకోరికలేనివాడై సకల జంతువులయందును దయగలిగి మెలగిన యెడల (జ్ఞానము) గలుగుచుండును ధైర్యవివేకములుగల బుద్ధినిపొంది బుద్ధిచేత మనస్సుగెలచి మనస్సుచేత యింద్రియముల నిగ్రహించి నిలిపి విషయములు విడచిపెట్టిన వారికి దేవతలు అనుగ్రహించెదరు నిర్మలమైన యోగమార్గము లభించును బుద్ధినిశ్చలమై నిలచును మోక్షస్థానముసిద్ధించును యోగియగువాడు జ్ఞానాభ్యాసముచేత సర్వదా జాగరూకుడై యుండవలెను ఒకానొకప్పుడు అజాగ్రత నిద్రలో స్వప్నమువలె వచ్చినను జ్ఞానాభ్యాస బలముచే జయించనగును జాగ్రదవస్థయందు అనుభవించిన విషయంబులు స్వప్నంబున దోచుటలేదు స్వప్నంబున దోచినవన్నియు జాగ్రతయందుదోచవు ఆత్మరెంటికి (సాక్షియై) యున్నాడు జాగ్రత్స్వప్నసుషుప్తులనెడి మూడవస్థలు విడిపించుకొని తుర్యావస్థయందు యుండెడి యోగికి నీమూడవస్థలు గలుగంజాలవు (వ్యక్తము) (అవ్యక్తము) అనురెంటిని తెలియనివానికి (మోక్షమార్గము) లభించనేరదు వ్యక్తమనునది (మాయాకార్యములగు) వికారములును, అవ్యక్తమనునది (ఆత్మస్వరూపమగును) గనుకనే ప్రజ్ఞానంద ఘనుడగు స్వరూపవిష్ణుండు (వ్యక్తమనునది) మృత్యువనియును (అవ్యక్తమనునది) అమృతమనియును జెప్పియున్నాడు సత్యజ్ఞానానందా ద్వితీయమగు పరమాత్మ (స్వరూపము) శ్రేష్టమైనదగును అట్టి తత్త్వమును బొందదగినదని వేదంబులు మొరపెట్టుచున్నవి గనుక శిష్యునికి నిర్గుణానంద పరిపూర్ణసుఖం బనుభవించుమని (పాక్షిణయుండెను మునీశ్వ

రుండు) అనేకవిధంబులుగా అధ్యాత్మ విధ్యాసంసిద్ధిని బోధించి శిష్యుని కృతార్థునిజేసెనని భీష్ముండు ధర్మరాజునకుజెప్పి ఓ ధర్మరాజా యీచె
ప్పబడిన వాక్యార్థములను నీవువిని మనస్సునం దుంచుకొంటివి
గదాయని అడిగిన నాధర్మరాజువిని సదానందభరితాం
తరంగుడనై ఆనందించితియనెను ఆగురుశిష్య
సంవాదంబును అధ్యాత్మ విద్యాసంసిద్ధి
సర్వంబును సంపూర్ణము.

చ॥ చదివినవారికిఁ గలుగు సంపదసౌఖ్యము లాయువృద్ధియుఁ ।
కుదురును జ్ఞానయోగసుఖ గుప్తములిందున నిర్భయంబులై ।
పదిలపరాపరంబునకు బ్రాకెదు భావజితేంద్రియాత్ములో ।
విధిత విధిజ్ఞులై భువిని విచ్ఛలులై విహరింతురెప్పుడుఁ॥

వ. మోక్షాపేక్షులగువారలీగ్రంథము నందలి రహస్యములను సద్గురూపదేశంబుగ్రహించి బ్రహ్మానందసుఖమంద సదానందమందుచుం డెదరుగాత.

ఓం.

శ్రీగణేశాయనమః.

(వ్యాసభగవానులు శుకబ్రహ్మ కుపదేశించిన)

౮. పరబ్రహ్మ సంక్షేపము.

శ్రీ వినాయకస్తోత్రము.

క॥ శ్రీకరముగ నిర్విఘ్నము చేకొనియెద విఘ్నపతిని చింతిలిపిదపన్ ।
ప్రాకటముగ సుజ్ఞానవివేకము ప్రచురింపబుద్ధి వితమరినైతిన్ ॥

శ్రీశారదాంబస్తోత్రము.

క॥ శ్రీవాణి నజునిరాణిని వావిరి వాగ్జృంభణంబు వరకవితోక్తుల్ ।
ప్రావీణ్యముగను బలికెడు త్రోవను వసిగొనుటకేను తొలుతనుతింతున్ ॥

స్వగురుస్తోత్రము.

క॥ పరుడై దిగంబరేశుడు పరతత్త్వము జాడజూపి పాలించిమత్రిన్ ।
స్థిరబుద్ధి నిలువజేసిన గురుమూర్తికి నతులొనర్తు కూరిమితోడన్ ॥

శ్రీ మహాభారతమునందలి శాంతిపర్వములో వ్యాస మహాము
నీంద్రునకున్ను తనకొమారుడైన శుకబ్రహ్మకున్ను జరిగిన (పరబ్ర
హ్మసంక్షేపమును) భీష్ములవారు ధర్మరాజునకు జెప్పినవిధంబెట్లనగా.
ఓ తండ్రీ వ్యాసమునీంద్రా? పరబ్రహ్మప్రాప్తి యజ్ఞము వలనకలుగునో
లేక ప్రజ్ఞాధిక్యతవల్లకలుగునో సాంఖ్యమువల్ల కలుగునో లేక యోగా
భ్యాసమువల్ల కలుగునో ఆవివరమును నాకుచెప్పుమని వేడగా నావ్యా
సమునీంద్రుండు ఓపుత్రుడా! శుకుడా! నీవుచెప్పినవన్నియు మేలునుకలి
గించెడివగును. అయినను చెప్పెదవినుము. విశేషమగు తపస్సుతోగూ
డిన యింద్రియనిగ్రహముగలిగి, రాగలోభగుణములనువిడిపించి, దృఢ
జ్ఞానముగల పుణ్యపురుషుడు బ్రహ్మమును పొందగలడు. అందొకవిశేష
ముకలదు చెప్పెదవినుము. జ్ఞానేంద్రియములగు, శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వా
ఘ్రాణములనెడిఅయిదును, పరమాత్మనుజూచెడి జ్ఞానమునకు అడ్డమై

యున్నవి. ఆయింద్రియములును మొదటజయించగా మనస్సుపరమా త్మనుజూచుటకు సమర్థమైనదగును. మరియుమోక్షమునకు ప్రయత్నిం చెడివాడు, మొదటనే, మనస్సును యింద్రియములను గ్రహించి, శబ్ద స్పర్శాది విషయముల నుంచి మళ్లించగా సకల సిద్ధులును కలుగు చున్నవి.

మరియు, ఓశుకుడా! ఆపరమాత్మ స్వరూపమందు శబ్దస్పర్శాది గుణములులేవు. ఇంద్రియములకు కనబడునదికాదు. నిర్మలమగుబుద్ధి చేత తెలియబడును. మరియు, పండితులగువారు జ్ఞానవైరాగ్యములు గల బ్రాహ్మణునియందును, గోవునందును, యేనుగునందును, కుక్కయం దును, ఆకుక్కనుదినెడి మాలవానియందును, వుండెడి పరమాత్మను చూచుచు సమానదృష్టిగలిగియుందురు. మరియు, స్థావరములగువృక్షా దులయందును జంగమములగు మనుష్యాదులయందును పరమాత్మ యేకరూపముగానుండును. ఆస్థావరజంగమములును పరమాత్మయందు స్వాభావికము గలిగియుండును. అట్టిపరమాత్మనుభావించుటవలన, ఆ పరమాత్మతోటి ఐక్యముకలుగును. మరియు, ప్రపంచమందుండెడి సక ల దేహములలో, క్షరపురుషుండును. ఆత్మ, అక్షరపురుషుడనబడు ను. ఈరెండును ఆత్మకు రూపము లనబడును. క్షరమనునది మృతియ నబడును. అక్షరమనునది నాశములేనిదగును. యీరెండు స్వరూపము లను పండితుడు యెరిగియుండును. మరియు, యీసకలలోకములను కాలముగ్రమింగుచున్నది. అట్టికాలమును ఆత్మగ్రమింగుచున్నాడు. అట్టి ఆత్మ, మృతిలేనివాడును, ముదిమిలేనివాడును, సత్యస్వరూపుడునగును. మరియు, తొమ్మిది ద్వారములుగల దేహమనెడి పట్టణమందు పరమా త్మయనెడి ప్రభువు ప్రకాశింపుచుండును. ఆపరమాత్మను, నాశములేని వాడనియు, అమృతస్వరూపుడనియు మహాత్ములుచెప్పుదురు. అట్టిపర మాత్మను, జ్ఞానవైరాగ్యములను అభ్యసించిన పుణ్యాత్ముడు యెరుగగ లడు. అనియిట్లుచెప్పి వ్యాసుడు మరలనిట్లనియె.

ఓశుకుడా! కామ క్రోధ భయ నిద్ర లోభములనెడి యైదున్ను యోగులకుకూడనివగును. గనుక, యీ యైదింటిని విసువవలయును. సంకల్పమును విడిచినయెడల కామమునశించును. సాత్వికగుణవిచార మువలన, నిద్రామోహములు నశించును. పెద్దల సాంగత్యమువలన లోభగుణము నశించును. మనోనిగ్రహమువలన క్రోధము నశించును. ధైర్యమనస్సుగలిగి జాగ్రతప్రవర్తనముచేత ప్రవర్తించిన యెడల భయ మునశించును. మరియు, నిర్మలమగు జ్ఞానముచేత, వివేకియగువాడు, శిశ్నమును, కడుపును, కాళ్ళను, చేతులను, ధైర్యమును, కండ్లను, చెవు లను, చెడువిషయములయందు ప్రవేశింపజేయక, పరిశుద్ధమనస్సుచేత, రక్షించుకొనును, మరియొకపద్ధతిని చెప్పెదవినుము. ఇంద్రియములలో నొకటైనను పట్టుపడకయుండెనేని, అట్టి ఇంద్రియద్వారా, ప్రజ్ఞనశిం చును. గనుక మనస్సును మొదటనిగ్రహించవలయును. అట్లుమనస్సును యింద్రియములను ఆత్మయగు తనయందునిలపగా, అందుచేతజ్ఞానము గలిగి, అట్టిజ్ఞానముచేత అవాఙ్మానసగోచరుండగు పరమాత్మను బొంది, "పొగలేని అగ్ని హోత్రమువలె" ప్రకాశింపు చుండును. మరియు, సంసారదుఃఖమును పోగొట్టదలచికొనినవాడు, మనస్సునుయేకాగ్రమగు నట్లుజేసి, పామరజనులుండు స్థలములనువిడిపించి, నదీపర్వతదేవాలయ ములు మొదలగు స్థలములయందుండి, ధ్యానయోగము నభ్యసింపవల యును. అట్టివాడు, తనను పరులుసన్మానించినను, అపకారముచేసినను, సంతోషక్రోధములను పొందరాదు. రాళ్లనుబంగారమును సమానముగ చూచుచుండవలయును. అట్లు, ఆరుమాసముల పర్యంతము ధ్యాన యోగముచేత సమాధిని అభ్యసించినయెడల శబ్దబ్రహ్మముస్ఫురించగ లదు. శబ్దబ్రహ్మమనగా సగుణబ్రహ్మమని తెలియవలయును. అట్టి సగుణబ్రహ్మమందు వర్తించుచు సమాధినిష్ఠుడై యున్నయెడల, శీఘ్రి ముగా, పరమానందస్వరూపమగు నిర్గుణపరమాత్మను చూడగలడు. అని వేదవ్యాసమునీంద్రుండు జెప్పగా, శుకుండిట్లనియె.

ఓ మహాత్మా! తండ్రీ! వేదము, కర్మయోగమును సన్యాసయోగమును రెంటిని జెప్పుచున్నది. ఇదిచూడగా, పరస్పరవిరుద్ధమైయున్నట్లు దోచుచున్నది. గనుక ఆకర్మయోగ సన్యాసములలో, దేనికేయేఫలము కలుగుచుండునో అదిస్పష్టముగ జెప్పుమని అడుగగా, వ్యాసుండిట్లనియె.

కర్మమార్గము, సంసారమందు ప్రవర్తింపజేయును. కర్మసన్యాసమార్గము, సంసారమునుంచి నివర్తింపజేయును. గనుక, జ్ఞానవంతులుకర్మములనుచేయుటకు యిష్టపడరు. ఓశుకుండా, కొందరుకర్మమార్గమును మెచ్చుకొందురు. అట్టివారికి జననమరణ రూపమగు సంసారమునందు ప్రవర్తనముకలుగుచుండును. కర్మమును సన్యసించిన జ్ఞానపరులగువారు, సంసారబంధమును విడిపించుకొని బ్రహ్మానందమునుపొందుచుందురు మరియుపుణ్యకర్మమువలన చిత్తశుద్ధికలుగును. అట్టిచిత్తశుద్ధియు, ఆత్మజ్ఞానాపేక్ష లేనివారికి అజ్ఞానరూపమే యగును. కర్మమును సన్యసించి. ఆత్మజ్ఞానవిచారణముచేసినయెడల, అదిపరమధర్మమగును. అట్టివిచారజ్ఞానము వలన మోక్షము కలుగుచున్నది. మరియు, గుమ్మడిపువ్వునందుండుతీపువలెను, తేనెయందుండు తీపువలెను, బావియందుప్రతిబింబించి యుండెడి చంద్రకాంతివలెను, కర్మఫలములు ఉంటున్నవి. జున్నువలెను, పూర్ణమగుయేటవలెను, సంపూర్ణచంద్రునివలెను, నిర్మలమగు జ్ఞానమగుచున్నది. అట్టిఆత్మవిచారణజ్ఞానము పరిపక్వమైనపుడు, అఖండమగు ఆత్మసుఖమునిచ్చుచున్నది. గనుక, కర్మమార్గముకంటె, సన్యాసమార్గముశ్రేష్ఠమగును. మరియు, (మోక్షము)కర్మములవలనకలుగనేరదు. ఆత్మతత్వజ్ఞానమువలన మోక్షముకలిగెడి విధము జెప్పెద వినుము. నీటియందు ప్రతిఫలించినచంద్రునివలె, అజ్ఞానమందు జీవుడుప్రతిఫలించి, మోహముచేత, తాను సంసారినని అభిమానించియున్నాడు. అట్టితనయొక్క అజ్ఞానముపోవుటచేత, ఆజీవుడే, పరిపూర్ణ సత్యజ్ఞానానంద పరమాత్మ స్వరూపుడగుచున్నాడు. గనుక, అజ్ఞాననాశనము, జ్ఞానమువలన కలుగునేగాని, కర్మమువలన కలుగనేరదు.

—{ బ్రహ్మచర్యము బ్రహ్మవిద్యాప్రాప్తికి ముఖ్యకారణమని చెప్పుట. }—

అనివ్యాసుఁడు చెప్పఁగా శుకుఁడువిని, యిట్లనియె. ఓతండ్రీ! వ్యాస మునీంద్రా! జ్ఞానము యెటువంటి జనులకు లభించునో, యెరిగింపుమని యడుగఁగా, అపుడు, వేదవ్యాసుండిట్లనియె. ఓశుకుఁడా! గొప్ప అరణ్యమునకువెళ్ళి, ఆయడవియందుండెడి మునులదగ్గిరనిలచి, బ్రహ్మచర్యవ్రతముతోఁగూడిన తపస్సునుచేయుచుండవలయును. అట్లుచేయుచు, తగిన సమయములయందు మునులపర్ణశాలలకువెళ్ళి భిక్షమెత్తుకొని భుజింపుచుండవలయును, మరియు, పరులు, తననుస్తుతించినను నమస్కరించినను గర్వించక, సుఖదుఃఖములనుబొందినపుడు, మనోవికారముజెందక, జనులున్న స్థలమందునిలువక, యుండినయెడల, అదిమంచివ్రతమే యగును. యీవ్రతము ఆత్మజ్ఞానమును కలుగజేయును. అనియిట్లుచెప్పఁగా, శుకుడిట్లనియె.

ఓతండ్రీ! వ్యాసమునీంద్రా! కొందరు వేదవేత్తలగువారు, కర్మమును నిశ్శేషముగా విడుచుటకు యెవ్వరికిని సాధ్యముగాదనిచెప్పెదురు. అట్టిపెద్దలమాటను నమ్మఁతగదా! అనిఅడుగఁగా సర్వజ్ఞుఁ ఁ వేదవ్యాసుం డిట్లనియె. ఓశుకుఁడా! కర్మమునువిడువకుండుటయు, విడ టయుంగలదు. ఆవిశేషములను జెప్పెదవినుము. బ్రహ్మచారియు, గ స్థుఁడును, వానప్రస్థుఁడును, సన్యాసియు, వీరునలుగురును, తమతమ ఆశ్రమములకు విధించియుండెడి కర్మములనుచేయుచు, సిద్ధిబొందెదరు. యీనాలుగాశ్రమములచేత, అరువదినాలుగు విద్యలనెడినిచ్చెనతో, అంత్యమునకు యెక్కవచ్చును. ఇట్లు క్రమముగా నాలుగాశ్రమములనుపొందుట సులభమార్గమైయుండును. మరియు, బ్రహ్మచారియొక్కనడవడికను చెప్పెదవినుము. యిరువదియైదు సంవత్సరముల పర్యంతము బ్రహ్మచర్యవ్రతమందుబ్రాహ్మణుండుండవలయును. ఆబ్రహ్మచారి, గురువుదగ్గిర దాసునివలెనుండి, సర్వదా, ఆగురువునకు యిష్టమగు పనులు చేయుచుండవల

యును. గురువు, భోజనముచేసినపిమ్మట, తానుభుజించవలయును. గురువుపండుకొనునపుడు, ఆగురుని పాదములను తనచేతులతో పిసుకుచు, గురువు నిద్రించినపిమ్మట, తానునిద్రించవలయును. మరియు, గంధము చందనము పుష్పములు మొదలగువానియందు బ్రహ్మచారికి యిష్టముకలుగరాదు. సమయముచూచి, గురునివలన వేదము చదువుచుండవలయును. ఇట్లు బ్రహ్మచారి ప్రవర్తించవలయును. యీ బ్రహ్మచారి, గృహస్థాశ్రమమునందుండెడి విధమును జెప్పెదవినుము. అట్లు, యిరువై యైదు సంవత్సరములవయస్సువచ్చెడి పర్యంతము బ్రహ్మచర్య వ్రతమందుండి, పిమ్మట తనశక్తికొలది గురునకుదక్షిణయిచ్చి, ఆగురువనుగ్రహముపొంది, సమావర్తనమనెడి క్రియనుజేసికొని, వివాహమైన పిమ్మట, సత్యముగా మాటలాడుచు ధనములనుసంపాదించి దేవతలకు హవ్యకవ్యములిచ్చుచు, అతిథులను సంతోషపరచుచు, బంధువులను పోషింపుచుండవలయును. అట్లుండి, తనభార్యయందు రమించుచు పుత్రులను కలిగించుకొని, పుత్రులను వృద్ధిబొందించుచు, యిట్లు యిరువదియైదు సంవత్సరములు గృహస్థాశ్రమమందుండవలయు. అప్పటికి యేబదిసంవత్సరముల వయస్సు అగును. అట్లుగృహస్థధర్మమును నడిపి, అగ్నిహోత్రములను విడువకనే, అడవికిపోయియుండుట వానప్రస్థాశ్రమమనబడును. అట్లువానప్రస్థాశ్రమమందుండి, అడవియందు ఫలించెడి ధాన్యములను, కందమూలఫలములనుదెచ్చి, సన్న్యాసులగు యతులకుపెట్టి పూజించుచు, మిగిలినవి తానుభక్షింపుచు, తపస్సుచేయుచుండుట, వానప్రస్థాశ్రమధర్మమగును. ఇట్లుయిరువదియైదుసంవత్సరములు వానప్రస్థాశ్రమమందుండవలయును. అప్పటికి డెబ్బదియైదుసంవత్సరములవయస్సుఅగును. అట్టివాడు, అప్పటికి శాంతచిత్తుడగును. గనుక, అట్లు వానప్రస్థధర్మమునుజరిపి వెనుక, సన్న్యసింపవలయును. అట్లుసన్న్యాసాశ్రమమందుయిరువదియైదుసంవత్సరము లుండవలయును. ఇట్లుమనుష్యునకుగల ఆయువుసంవత్సరములనూటిని, నాలుగు పాళ్లుచేసి ఒక్కొక్క భాగమునకు ఒక్కొక్క

ఆశ్రమమువంతున జరుపవలయును. ఇట్లు జరుపుట శ్రేష్ఠమగు ధర్మస్వ రూపమగును. ఇట్లుడెబ్బదియైదు సంవత్సరములపర్యంతము, బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థాశ్రమములు జరుపగా, అప్పటికి పరిపక్వచిత్తుడై, నాలుగవ ఆశ్రమమగు సన్యాసధర్మమును పొందుటవలన కృతార్థుడగును. ఆసన్యాస ఆశ్రమముయొక్క పద్ధతిని యెరిగించెదవినుము. సన్యాసియగువాడు, ఆత్మయందు అగ్నినికల్పించుకొని, మనోయజ్ఞమును చేయుచుండవలయు. ఇది, అంతర యజ్ఞమనబడును. మరియు, సన్యాసియగువాడు. పరులతోడి మైత్రికలహములు చేయక, పరులవలన యేమియుచేసికొనక, నివాసగృహములేనివాడై, వృక్షములక్రిందనివసించుచు, ఒంటరిగానుండవలయును. మరియు, కామక్రోధ దుఃఖములులేనివాడగుచు, నిందాస్తుతులను తనమనస్సునందు చేరనివ్వక, తానుపరులతట్టు చూచిమాట్లాడక యుండవలయును. మరియు, తాను, ఆకాశము అంతటనునిండియుండినట్లు చూచుచుండవలయును. మరియు, తనకు, యేపదార్థము దొరకిననుభక్షించుచు, యేదైననుకోరిక, యేదియైనను కట్టుకొని మానమునుకాపాడుకొనుచు, యెక్కడైననుపడి నిద్రించుచుండవలయును. ఇట్టిసన్యాసినే, బ్రాహ్మణుడని దేవతలుచెప్పుదురు. మరియు, అట్టిసన్యాసి, జనుల సాంగత్యమును "సర్పమువలె" దలచికొని మానియుండును. స్త్రీనిచూచినయెడల "పీనుగవలె" తలచియుండును. విషయసుఖములను "నరకమువలె" దలచివిడిచియుండును. మరియు, సకలజంతువులపాదములును, యేనుగుపాదములో అణగియున్నట్లు అహింసయందు సకలధర్మములు నణగియుండును. సన్యాసికి, సకలభూతములయందును దయగలిగియుండుట పరమధర్మమైయున్నది. ఆభూతదయయే, అహింసా స్వరూపమగును. గనుక, సన్యాసియగువాడు, సకలజగత్తులకు సేవింపదగినవాడగుచు, అమృతముతో తడపబడిన మనస్సుగలవాడై "ఆకాశమువలె" కల్మషములేనివాడై, సర్వలోకపూజ్యుడై యుండవలయును. అని యిట్లు, వ్యాసమహాముని శుకునకుజెప్పి, మరల నిట్లనియె.

శ్లో॥ వందే మను దర్మవిభుం రామం తద్ధర్మపాలకం ।
వేదవిన్యాసకం వ్యాసం కృష్ణం వేదాంత బోధకమ్॥

జీవుడే బ్రహ్మమని యెరింగి భేదబుద్ధి విడిచి సకల జీవులను తనవలెనే సమముగానెంచుచు జీవకారుణ్యముగలిగి మనస్సన్న్యాసమును బొంది సదా ఆత్మానుసంధానపరుండై యుండుటే బ్రహ్మజ్ఞానము ఈవిషయము దెలియక కొందరువిష్ణువే సర్వేశ్వరుడనియును మఱికొందరు శివుడే సర్వేశ్వరుడనియును వొకరితోనొకరు వాదించుచు ఈర్ష్యాసూయలు గలవారై ఒకరి నొకరు దూషించుకొనుచుందురు (జీవబ్రహ్మైక్యము) అద్వైతుల యభిప్రాయము తప్పనియు జీవుడు పరమాత్మకు దాసుండనియు ఒకప్పుడున్ను (జీవుడు) పరమాత్మలో సంయోగముకాడనిన్ని (ద్వైత) సిద్ధాంతులు తమశిష్యులకుబోధించియున్నారు అద్వైతులనుద్వైతులు పరిహాసము జేయుచున్నారు గనుక ఈగ్రంధములోనిశ్రుతులనున్ను పూర్వము ఋష్యాదులయేర్పాటులున్ను భగవద్గీతలలోని మర్మములున్ను భారత భాగవతములలోని వ్యవహారములు చక్కగాగురువులవల్ల దెలిసికొనినవారలు ద్వైతమతాచార్యులబోధ నంగీకరించుటలేదు శరీరమునెడి తోటలోనుండు ప్రాణాదివాయువులు శబ్దించుచుండును అట్లుశబ్దించుచుండు కాలమునందు శరీర మాద్యంతమును వ్యాపించియుండు ధనుంజయవాయువు మాత్రము యెప్పుడును శరీరమునందుండి తప్పించుకొని యధాస్థానమునకు పోదునాయని చింతించును గాని: మనన్ను తననస్థానమునకే చేరును. అట్లే అద్వైతవిధ్యావిశారదుండగు జీవుండు బ్రహ్మములోనైక్యమగు సాధనస్థిరపడి పరబ్రహ్మమునందు కలియుస్థితిని బొందును.

గీ॥ ఆకసముమాట్కి చిత్తము నడ్డగించి ।
నిర్మలజ్ఞానపరిపూర్ణ నిలయమందు ।
నాత్మదర్శన పరతత్త్వమందవలెను ।
ఆగమాంతర్య నరసింహా యోగివర్యా॥

తా. ఆకసము యుండునట్లుగా చిత్తమును స్వాధీనముచేసుకొని ఆత్మదర్శన మందుచుండిన పరతత్త్వమందవచ్చును.

శ్రుతి॥ సోకామో నిష్కామో ఆప్తకామ ఆప్తకామో నతస్య ప్రాణా ఉత్క్రామంత్యత్రైవ సమవలీయంతే॥ బ్రహ్మైవసన్ బ్రహ్మా ప్యేతి అశరీరో నిరింద్రియో అప్రాణోహ్య మనస్సచ్చిదానంద మాత్ర స్సస్వారాడ్భవతి॥

తా. బ్రహ్మమేఆత్మ ఆత్మయేబ్రహ్మమని అభేదఐక్యజ్ఞానముగ లిగి ఆత్మధ్యానముచేయుచుండు బ్రహ్మజ్ఞాని మరణించినతోడనే శరీరము యింద్రియములు ప్రాణము మనస్సు మొదలయినవి లేనట్టివాడై కేవలనిరాకార సచ్చిదానందపరబ్రహ్మమునందు ఐక్యమగుచు ఆపరబ్రహ్మమే యగుచున్నాడని అద్వైతులు వేదోక్తులున్నూ అనుభవమున్నూ వొప్పుకొని దృఢచిత్తులై యుండెదరు.

శ్రుతి॥ పరజీవోపాధీ మాయావిద్యే విహాయ తత్త్వంపద లక్ష్యం ప్రత్యగ్భిన్నం బ్రహ్మ తత్త్వమసీతి॥

తా. మాయాప్రతిబింబమగు ఈశ్వరునికి అధిష్టానమైన సాక్షిగానుండు చైతన్యమే (పరమాత్మ) అంతఃకరణ ప్రతిబింబమగు జీవునకు అధిష్టానమై సాక్షిగానుండు చైతన్యమే (ప్రత్యగాత్మ) ఒక్క ఆకాశమే ఘటోపాధివలన ఘటాకాశమనియు మఠోపాధులవలన మఠాకాశమనియు గృహోపాధివలనగృహాకాశమనియు గోపురోపాధివలన గోపురాకాశమనియు నానావిధములుగా చెప్పంబడును (పరబ్రహ్మమగు ఆత్మ ఒక్కడే ఈ జీవజంతువుల శరీరములందు వసియించుటవలన ప్రత్యగాత్మయనియు బ్రహ్మరుద్రేంద్రాదుల శరీరములయందు వసించుటవలన (పరమాత్మ) యనియు చెప్పంబడును మహాకాశమే ఘటాకాశమైనట్లు ఘటాకాశమే మహాకాశమైనట్లుగా ప్రత్యగాత్మయే పరమాత్మగాను పరమాత్మయే ప్రత్యగాత్మగాను సమరసైక్యమును బొందుచుండును. ఈరెంటికిన్ని సత్యజ్ఞానానందలక్షణములు సహజములుగాన

ఇవివేకమేగాని ఏమాత్రమున్ను భేదములేదు. అయితే మేఘజలమునందు ప్రతిభింబించిన ఆకాశమున్ను కల్పితంబగుటవలన నీటికి ఐక్యముగలుగం జాలదు యిట్లుమాయయందు ప్రతిఫలించిన ఈశ్వరుడున్ను అంతఃకరణ ములయందు ప్రతిఫలించినజీవుడున్ను ప్రతిబింబములగుచు మిథ్యాస్వ రూపములగుటవలన రెంటికి ఐక్యము గలుగంజాలదు కాబట్టి జీవస్వరూ పంబుకల్పితంబు ఆత్మస్వరూపమే నీనిజస్వరూపముగాన నీవు జీవుడను భ్రాంతినివిడిచిపెట్టి నీవుప్రత్యగాత్ముడవని నీవే పరమాత్మయని సమరసై క్యము పొందుచుండందగు. ఇదే సత్యముగా పరబ్రహ్మసంక్షేపముగా నెఱుంగుము.

వి. సాధారణముగా ఎల్లవారికిగలుగు అవసానకాలము బ్రహ్మ వేత్తకు మృత్యువుగాజాలదు బ్రహ్మనిష్ఠయందు దేహము మఱచి యుం డుటే మృత్యువు తటాకజలమునందు పాచినియెంతదూరము పోగొట్టినను మరల వెంటనే ఆపాచి యథాప్రకారముగా ఆనీళ్లను కమ్ముకొనునట్లు ఎంతటి బ్రహ్మవేత్తనైనను బ్రహ్మనిష్ఠాభ్యాసమునందు శ్రద్ధలేనివారికి సారా కుగానున్నప్పుడు మాయావరణ విక్షేపస్వరూపమునకు మాయ అప్పుడ ప్పుడు ఆవరించుచుండును అట్టిస్థితిలోనుండు బ్రహ్మజ్ఞానిని జన్మమరణము లకు దెచ్చుచుండునుగాన నీవు వొకప్పుడైనను బ్రహ్మ నిష్ఠాభ్యాసము మఱవకుమని ఆశీర్వదించి (అహం బ్రహ్మాస్మి) అని ఆత్మానుసంధానము జేయుచు అభేద దృష్టిచేత వర్తించుచుండుమనెను గదా యని శుకుల వారికి వ్యాసుండుపదేశించిన నీరహస్యమును ధర్మరాజునకు భీష్ముండు పర బ్రహ్మ సంక్షేపముదు సంపూర్ణముగా దెలిపిరి.

క॥ ముక్తినిగోరితివొగద భక్తికిమార్గంబుగురుని భావించుటయా ।
సక్తిని హృద్యాభిమణగురు భక్తిని సశరీరముక్తి బడయగవచ్చున్॥

క॥ హితమతి నీకృతివ్రాసిన సతతము వినజదువజూడ సంపదలమరున్ ।
వెతలెల్లదీరు సతిసుత మతిసౌఖ్యము గల్గుభువిని మనుజులకెల్లన్॥

ఓం.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

౫. పరమాత్మ సంహితము.

సర్వేశ్వర ప్రార్థనము.

క॥ శ్రీమించుసదాశివునిఁ బ్రేమించెద శంకరునకు బ్రియభక్తుడనై ।
భూరిమధ్యభుజగభూష శ్రీమూర్తిని నిలిపికొలతు స్థిరమతితోడన్॥

సరస్వతిదేవి ప్రార్థనము.

క॥ ధీరస్తుతముల్ మంజు స్వారములై నాదువచన జాలములలరన్ ।
నారదపారదమూర్తిన్ శారదభజియింతునెమ్మి సంరంభుడనై॥

గణేశ్వర ప్రార్థనము.

క॥ గజముఖునారాధించెద గజకర్ణుని విఘ్నపతిని గౌరీతనయున్ ।
త్రిజగత్పూజ్యునిస్కందాగ్రజు లంభోదరునిరంత రంబునుమదిలోన్॥

స్వగురుస్తోత్రము.

క॥ శ్రీగురుకరుణన్ తత్త్వము
బాగుగరచియింపబూని భయునయములనా ।
నాగమ వేద్యగురూక్తము
యోగులకిదిసులభమగు నుత్సాహముగాన్॥

క॥ మృదువచన రచననార్యులు విదితంబుగ దెల్పిరదియె వివరించెదనే ।
తుదిమొదలుగురుతు లేనిదిఇదెయదియనిభావపరమునిలభక్తులకున్॥

బ్రహ్మజ్ఞాని అసంగుడనుట.

శ్లో॥ జ్ఞాతామనోహం కృతివిక్రియాణాం దేహేంద్రియప్రాణకృతక్రియా
ణాం అయోగ్నివత్తా ననువర్తమానో నచేష్టతే నోవికరోతి కించన.

తా. ఇనుమునందు (అగ్ని) సమ్మంధించి ఆ యినుమువలెనే
గుండ్రము నిసుపు మొదలగు వికారములు గలిగినట్లు తోచుచున్నను
యదార్థముగా ఆవికారములు (అగ్ని) కి లేనట్లున్ను మరియు కరముల

వాడు ఆయినుమును సుత్తితో గొట్టుచుండగా ఆదెబ్బలు దానికి తగు లును గాని అందుసంబంధించియుండు (అగ్ని) కి కొంచమైనను తగలనట్టు న్ను అహంకారమునకే చంచలత్వ కర్తృత్వాదివికారములనియు ఆకలి దప్పులు ప్రాణవాయువుయొక్క ధర్మములనియు చూచుట వినుట స్పృ సించుట నడుచుట మాట్లాడుట ఇచ్చుట భోగించుట మలమూత్రము లువిసర్జించుట మొదలగుకార్యములు చేయక దేనితోడ సమ్మందించక కేవలసాక్షిగానున్నాడని తెలిసి తనలో తాను ఆనందించుజ్ఞాని ఆయహం కార ప్రాణదశేంద్రియములను అనుసరించి వాటి వికారములున్ను కార్య ములున్ను తాను చేయువానివలె తోచుచున్నను సదా తాను ఏవికార ములు లేక ఏకార్యముచేయక దేనినియనుభవించక అకర్తగా అభోక్త గా సాక్షిమాత్రుడై బ్రహ్మస్వరూపుడుగానె యుంటున్నాడు స్వదృష్టి వలన తన్నుదా జూచుచు బ్రహ్మానందస్వరూపుడై యుండును గాన (అన్యదృష్టికి) ఆత్మజ్ఞాని స్నానశౌచాదికార్యములు చేయువానివలె తో చుచున్నను అందు వలన అతనికి యేమి భాదలేదు అగ్నివలె యెర్రగా నుండుటవలన భ్రమించి దానిని అగ్నియని భావించి నప్పటికిన్ని దానికి అగ్నివలె దహించు శక్తిలేనట్లు లోకులకంటికి (ఆత్మజ్ఞాని) సకల వికార ములున్ను సంసారధర్మములున్ను కలవాడుగాదోచినను యధార్థముగా అతడు యేవికారములేక సంసారిగాక కేవల బ్రహ్మస్వరూపముసందే ఆనందించువాడగును.

పరమాత్మ ధ్యానము.

శ్లో॥ అంగుష్టమాత్ర మాత్మాన మధూమజ్యోతి రూపకమ్ ।
ప్రకాశయంత మంతస్థం ధ్యాయేత్కూటస్థ మవ్యయమ్॥

తా. అంగుష్టప్రమాణముగలవాడు పొగలేని జ్యోతిస్వరూపము గలవాడు, హృదయమునందుండి (సర్వమును) ప్రకాశింప జేయువాడు ను, నాశములేనివాడును, అగు ఆత్మయైన (కూటస్థుని) ధ్యానముచే యుచుండవలయును.

వి. పరమాత్మను హృదయ కమలమునందు భావింపవలయును ఇదే పరమాత్మస్థానము. (కూటస్థుడనగా) నిర్వికారస్వరూపుడు (అసంగు డు) అంగుష్టప్రమాణమనియును జీవుడు అణుమాత్రుడుగాను హృదయ మధ్యంబున నిలిపి సదాధ్యానము చేయుచుండందగు శబ్దార్థ జ్ఞానముల జ్ఞాపకము మరచి ధ్యాన వస్తువును మాత్రము అభిముఖమైయుండునట్లు నిర్వికల్ప సమాధిలో ధ్యానించందగు (అధ్యాత్మ) ప్రసాధమగును లోకములో యిదివరకు జరిగియున్న సకలవ్యాపారములు ఒక్కమాఱుగా తనలో (ఆత్మలో స్ఫురించును) క్రమేణచిత్తము దృఢమైన స్థిరత్వమును కొచ్చును బుద్ధినిర్మలమైనదో వికల్పము నొందదు సత్యముతోగూడిన ప్రజ్ఞగలిగియుండును ఆత్మప్రజ్ఞకలవాడు నిజస్వరూపమును చక్కగా తెలుసుకొనువాడై యోగమునందు ఆయత్తమమైన స్థితిని పొందును చిన్మాత్రుడైన పురుషునియొక్క విశిష్ట స్వరూపము ప్రత్యక్షముగా తెలియును బహిర్ముఖ జ్ఞానమును నిరోధించవలెను చిత్తము చలించుటవలన సంసారము గలుగుచుండును నిర్మలమైన (మోక్షమే) యగుచుండును శరీరములోని రోగము నివర్తిచుకొరకు ఔషధమెట్లవశ్యమో అట్లు గురువైన వైద్యుని వెదకి యోగామృతరసమనెడి ఔషధమును భుజించి (మోక్షమును) అనగా (పరబ్రహ్మానందసుఖమును) అనుభవించవలెను.

తా. పరమాత్మ ఆకారముకలదికాదు యెవ్వడు రాగద్వేషాదులువదలుచున్నాడో వాడే (కేవలుడు మంగళాకారుడు) అగు (పరమాత్మ అనగా జీవాత్మపరమాత్మలకు) భేదములేదని యెరుగుచుండందగు.

శ్లో॥ సర్వం జగద్విద్ధి నిరాకృతీదం సర్వం జగద్విద్ధి వికారహీనం।
సర్వం జగద్విద్ధి విశుద్ధదేహం సర్వం జగద్విద్ధి శివైకరూపం॥

తా. ఈసమస్తము ఆకారములేనిది పరబ్రహ్మముగానెరుగుము ప్రపంచము వికారములు మాయ గనుక అనిత్యము శరీరములేని (పరమాత్మ) నిత్యము కేవలుండును మంగళాకారుడును అయివున్నాడు గను

కే సదానిశ్చలసమాధిలో బ్రహ్మాత్మైక్య యిచ్ఛగలిగిన నీవే (పరమాత్మ) సందేహము లేదనిభావము.

తే॥ బ్రహ్మవిజ్ఞాన సమదృష్టి భవహరంబు।
బ్రహ్మభూతాంతి సాధ్యంతె పరవశంబు।
బ్రహ్మమందైక్య మగునాత్మ పరవశంబు।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

తా. బ్రహ్మమందు ఐక్యమగుట విశేషానందము భవహరంబుగా నెరుంగవలెను.

శ్లో॥ కేవలతత్త్వనిరంతరసర్వం యోగాయోగౌకథమిహసర్వం
ఏవం పరమ నిరంతర సర్వం ఏవం కథమిహ సారాసారమ్॥

తా. సమస్తస్వరూపుండగు తాను అద్వితీయుండును తత్త్వస్వరూపుడును నిత్యుడును సమస్తస్వరూపుండగు పరమాత్మయని తెలిసికొనినట్లయితె సుయోగదుర్యోగము లెక్కడివి, జ్ఞానాజ్ఞానము లెక్కడివి, తాను ఉత్కృష్ట మయినదియు నిత్యమయినదియు సమస్తమయినదగు (పరమాత్మ) అని తెలిసికొనినట్లయితె రసవిరసములు లెక్కడివి అని భావము.

గీ॥ సత్యసౌభాగ్యమునుగోరి సద్వజింపు।
నిత్యనిరతిశయానంద నిపుణుడగుచు।
సత్యసమమగు జ్ఞప్తికి సాక్షియగును।
రమ్యగుణభోగినరసింహరాజయోగి॥

గీ॥ తనకుదాస్వప్రకాశమై వనరుబయలు।
మరిగియుండుము నిత్యమా మార్గమిదియె।
సత్యమానందపరిపూర్ణ ప్రత్యగాత్మ।
రమ్యగుణభోగినరసింహ రాజయోగి॥

గీ॥ ఆత్మ పరిపూర్ణబోధుడై యుంటిబ్రహ్మ।
ముండియాడెను నిజరూప మూనిబట్టి।

పంచువెన్నెల బయలందె బ్రాకసగును।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ బ్రహ్మమయమండె విశ్వంబు బ్రహ్మమందె।
లయముగావించి మఱినిలిపి లక్షణముగ।
చింతజేయుచు నుండుచే చిన్మయంబు।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ రాజయోగీంద్రుఁ డెప్పుడు రమ్యముగను।
యాత్మభావము తనలోన నైక్యమొనర।
జెంది పరవశుడై భువి జెలగుచుండు।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ అచలయోగంబు నందాత్మ రుచిరముగను।
నిలిపి నిర్గుణ పూర్ణుడై నిష్కళంక।
బ్రహ్మనిర్వాణ పదవిలో ప్రబలుచుండు।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ సర్వపరిపూర్ణ చిత్కళా సారమాని।
సచ్చిదానంద బ్రహ్మ మందెను శక్తిబూని।
సర్వమందున నచలుడై సన్నుతించు।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ సకలదృశ్యంబు నెల్లను సమయజూచి।
నీవు పరిపూర్ణమౌగురి నెఱయజూడు।
లింగజీవైక్య సంధి ప్రసంగమదియె।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ తానునేనను మానాభి మానముడిగి।
బూని మదమత్సరాబ్ధిలో బొసగనీదె।
స్వానుభవతీర నిర్గుణ సారమాను।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ శ్రీసదానందమగు జ్ఞప్తి చెదరనీనక।
నిత్య నిర్గుణబయలంద నేర్పుతోడ।
సత్యమగు తేజమందుచే శాశ్వతంబు।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ చిత్రదీపమున నతమను చెడనిమాట్కి।
చిత్రదీపంబు వలెనిల్పి చెరకరయాత్మ।
నిష్టతోజూచు దృఢమైన దృష్టిబూని।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

శ్లో॥ సాకార మన్వతం విద్ధి నిరాకారంతు నిశ్చలం।
ఏత త్తత్త్వోపదేశేన పునర్భవసంభవః॥

తా. రూపముతోగూడిన పూర్వాపర సమస్తపదార్థములు అబద్ధము, ఆకారములేనట్టి పరబ్రహ్మ మొక్కటియే స్థిరమైనదను జ్ఞానోపదేశమునల్ల పునర్జన్మరహిత మగుచున్నది అనగా (జీవన్ముక్తి) యని యెఱుంగనగు.

వి. ఆత్మసమాధి అనాత్మసమాధి విశిష్టసమాధి ఇవియన్నియు తెలియుట దృఢచిత్త మమరువరకె పిమ్మట అవశ్యములేదని సమస్త ప్రపంచకోటి నొక్కటియేయను నిశ్చయించునట్టులయిన (ముక్తిస్వరూపమగు సాక్షాత్కారము) (తానే) యనుభవించుచుండును శరీరములేనిదియు ఉత్పత్తిలేనిదయు నాశములేనిదియు ఛేదములేనిదియు నగు (జ్ఞానస్వరూపము) నీవే యగుచుండగా (కేవలపరమాత్మనునెఱుగుదుననియు) నెఱుంగనవియు తలంచుచుంట భ్రమలోచేరునుగదా తత్త్వమసి అహమస్మి సర్వం ఖల్విదంబ్రహ్మ అహంబ్రహ్మాస్మి ప్రజ్ఞానంబ్రహ్మ మొదలగుమహావాక్యములు జీవాత్మయేపరమాత్మయని చెప్పంబడుచుండగానిట్టిఅభేదజ్ఞానము అనిత్యమైనశరీరము నేనుగానని వేదంబులు మొరవెట్టుచున్నవి.

శ్లో॥ సాకారాంచ నిరాకారం నేతినేతిచసర్వదా।
భేదభేద వినిర్ముక్తో వర్తతే కేవలశ్శివమ్॥

వి. తాను కేవలుడును తత్త్వస్వరూపుడును నిరంజన స్వరూపుడును సర్వాత్మకుండునైన (పరమాత్మ) (ఆకాసముబోలి) సంగాసంగము లేనట్లు అనురాగ విరాగములు లేకట్లు (సమాధిలోగాని నిర్గుణబ్రహ్మలో గాని) తన్మయమందుచుండి నట్టులయి నిగమగోచర (పరమాత్మ) యే యగుచుండును అట్టి సుఖానుభవసిద్ధిగలవాని మనస్సుచే గల్పింపబడిన సహజానందము శుద్ధజ్ఞాన సమస్వరూపంబగు సుఖానుభవమందే లయమందునని భావము.

గీ॥ ఆదిమధ్యాంతమనగాని దచలస్ఫూర్తి।
లేదు లేదనిమదిదోచె లేనిజగము।
పాదుకొనిపూర్ణమెయుండు నాకమేల।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ అద్వితీయోహమనగ సనాతనంబు।
నిత్యశుద్ధోహమనునది నిర్మలంబు।
స్వప్రకాశ శివోహమే శాశ్వతంబు।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ ఏకమేవా ద్వయోబ్రహ్మ మితిఘటించి।
ఖల్విదం బ్రహ్మసర్వంబు గాస్మరించి।
సర్వసమమగు గురిచేసి శాశ్వతంబు।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

జీవన్ముక్తి.

శ్రు॥ ప్రజ్ఞాన ఘన ఏవైతేభ్యో భూతేభ్యస్సముత్థాయ తాన్యేవాను ప్రవిశ్యతి నప్రేత్య సంజ్ఞాస్తి॥ అవినాశీవా రేయమాత్మాను చ్ఛిత్తి ధర్మేతి॥ మాత్రా సంసర్గ స్త్వస్య భవతి॥

తా. ప్రారబ్ధకర్మము నశించినతోడనే దేహేంద్రియాదులు నశించును అప్పుడు ఆత్మ తనకు గలిగిన జీవత్వాభిమానమునశించి తాను నిత్యముక్త పరబ్రహ్మస్వరూపముగానే యగుచున్నాడు అట్టిమోక్షదశ

యందు (అంతఃకరణప్రతిబింబమగు చిదాభాసుడను జీవుండును నశించిపోవుచున్నాడు) అనగా బ్రహ్మమునందు లయించిపోవుచున్నాడు. కర్తృత్వభోక్తృత్వ వికారములులేక సాక్షిమాత్రముగానుండు టవిదేహముక్తియనబడుచుండును. ప్రారబ్ధకర్మము నశించినతోడనే దేహేంద్రియాదులున్నూ చిదాభాస జీవుడున్నూ నశించి ఘటము పగిలినతోడనే ఘటాకాశము మహాకాశములో గలసినట్లు ఆత్మ పరబ్రహ్మమునందు గలిసి అభేదబ్రహ్మస్వరూపమగుటచే (విదేహముక్తియనియు, విదేహకైవల్యమనియు,) చెప్పంబడుచుండును. కాబట్టి వ్యవహారికమందు సత్యముగా ఒక్కొక్క మనుష్యుడున్ను తాను మోక్షముజెందుటకుగాను గురుభక్తి దేవతాభక్తి జీవకారుణ్యము వైరాగ్యము వేదాంత శ్రవణమననాదులు చేయుటవలన పరమాత్మ సంసిద్ధి గలుగుచుండును.

గీ॥ మానజపవృత్తిలోనైన మరుగుజేరి ।
నిరతమాత్మ చిదానంద నిలయమందు ।
భోగపరవశుడై యుండు పూర్తిగాను ।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ జూచునెడ బ్రహ్మమయముగా జూడనగును ।
వినికి నిశ్శబ్దపరిపూర్ణ విలయమందు ।
తలపు సర్వత్రబ్రహ్మమై దనరజూడు ।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ కుంభగతదీపశోభాని కుంభలీల ।
త్రిపుటిపై చూట్కినిల్పుచు దృఢముగాను ।
మిన్నకుండుమునీలోన నిన్ను దెలసి
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

శ్లో॥ యత్రతత్ర మృతోజ్ఞానీ యేనవాకేన మృత్యునా ।
యథాసర్వగతం వ్యోమ తత్రతత్ర లయంగతః ।
ఘటాకాశ మివాత్మానం విలయం వేత్తితత్త్వతః॥

తా. జ్ఞానియైనవాడు ఏస్థలములయందైన నేవిధముగా మృతి నొందినను, సర్వత్ర వ్యాపించియుండు ఆకాశమువలె, ఆస్థలమునందే లయమొందుచున్నాడు. వాస్తవముగా (మహాకాశమునందు కలిసిపోవునట్లు) ఆత్మపరమాత్మలో లయమొందును. శుద్ధముగా బ్రహ్మోపాసనము చేయువాడు ఎచ్చటకుపోవుటలేదు, ఆబ్రహ్మజ్ఞానియొక్క జీవముఅనగా ప్రాణము జలమునందు వుప్పు గలిసినట్లు పరమాత్మయందె గలిసిపోవుచుండును.

గీ॥ నీదు మదిక్షేత్రమా ప్రజ్ఞ పాదుగనుము।
కష్టమగుయోగసంసిద్ధి తుష్టిపరచి।
పరమహంసను గీలించి ప్రాజ్ఞుడగుము!
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ పలికి పలుకడు తానైన బ్రహ్మవేత్త।
జూచిచూడడు తనలోని చోద్యములను।
వినియు వినడట్లు వేద్యుడై వెలయుచుండు।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ వేదవిద్యాధికుడు యోగి విధమెరింగి।
కోరి ప్రాణాదివాయువుల్ గుదియబట్టి।
మిన్నకుండుము సీలోన నిల్చు దెలసి
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

క॥ ఇదిమోక్షపదవిజూపును। చెదరనిహితమతినివ్రాయ వేకురుపుణ్యం।
బిదివినజదివినవారికి। బదిలంబుగి యోగసిద్ధి ఫలమగుచుండున్॥

పరమాత్మ సంహితము సర్వము సంపూర్ణము.

ఓమ్.

శ్రీరామచంద్ర గురు పరబ్రహ్మణేనమః.

౬. కైవల్య సంభోగము.

సర్వేశ్వర ప్రార్థనము.

క॥ శ్రీమించుసదాశివునిన్ । బ్రేమించెదశంకరునకు బ్రియభక్తుడనై ।
భ్రూమధ్యభుజగభూషు । శ్రీమూర్తినినిలిపికొలుతు స్థిరచిత్తమునన్॥

సరస్వతిదేవి ప్రార్థనము.

క॥ వాణిన్ వీణాపుస్తకపాణిన్ బానేమ్మె ప్రాణి బాలిక భక్తశ్రేణిన్ ।
మాద్యశ్చరిపురి వేణిన్ వినుతింతుమనని విచ్ఛలవిడిగాన్॥

గణపతి స్తోత్రము.

క॥ శ్రీగణనాథుగజాననుయోగిజనధ్యానగమ్యు నూర్జితకరుణా ।
సాగరునిముక్కెదగావ్యము బాగుగనెరవేరియిలనుప్రాగ్భారమగున్॥

క॥ గురుపాదమందుభక్తిని సరిగానురినిల్పియోగసౌఖ్యముగంటిన్ ।
గురుడద్వైతశిఖామణి దరిజూపు దిగంబరుండు తథ్యముగాగన్॥

జీవన్ముక్తి లక్షణము.

శ్లో॥ క్రియానాశాద్భవేత్ చింతానాశో స్మాద్వాసనా క్షయః వా
సనా ప్రక్షయోమోక్షః స్సజీవన్ముక్తి రిష్యతే॥

తా. సకల వ్యాపారములు నశించినయెడల చింతలేకుండును, చింతలేకుండుటవలన వాసనాత్రయము నశించును, అట్లునశించుటే జీవన్ముక్తియనబడును.

వి. బ్రహ్మమునందు లీనమైన బ్రహ్మవేత్త నిర్వికారుడుగాను నిష్క్రియుడుగానుండును. బ్రహ్మమేఆత్మయనియు, ఆత్మయేబ్రహ్మమనియు, తత్త్వవిచారణచేతదెలిసి సమరసైక్యభావమునొంది సకలసంకల్ప

ముంబునశించి సకలమున్మఱచి తానుతానై కేవలసాక్షిమాత్రమైయుండు వృత్తియే (ప్రజ్ఞయనంబడు) అట్టిప్రజ్ఞగలవాడే జీవన్ముక్తుడు, బ్రహ్మ మనకున్ను ఆత్మకున్ను భేదమొకప్పుడైనను కలుగనేరాలదు. బ్రహ్మ మేఆత్మ,ఆత్మయేబ్రహ్మము, అనియెవడుజ్ఞానముచేత మెలగుచున్నాడో వాడేముక్తుడు, దూషణ భూషణ లేనివాడై సర్వత్ర సమబుద్ధిగలవాడే జీవన్ముక్తుడు.

శ్రుతి॥ పురుషస్య సుఖదుఃఖాది లక్షణ చిత్తధర్మః క్లేశరూపత్వాత్ బంధో భవతి తన్నిరోధనం జీవన్ముక్తిః॥

తా. నేనుయజమానుడను సర్వము నావల్ల జరుగుచున్నది యనెడు (అహంకారము) గలిగిచేయుట (కర్తృత్వ)మనంబడును. ఆఫలము ననుభవించుట (భోక్తృత్వ)మనంబడును. మనస్సుచేతనే నానావిధసుఖ దుఃఖము లనుభవించబడుచున్నవి గాన నేను యేదిచేయుట అనుభవించుటలేదని సాక్షిమాత్రుడనని మనోవికారములనాశముచేసి కేవలసాక్షి మాత్రుడై చిన్మాత్ర బ్రహ్మముగా నుండుటే జీవన్ముక్తి యనంబడును.

వి. వ్యాపార శూన్యముగానున్న జీవన్ముక్తుడు గానేరడు.

శ్రుతి॥ ప్రారబ్ధకర్మ పర్యంతం మహీ నిర్మోకవత్ వ్యవహరతి చంద్ర వచ్చరతే దేహీసముక్త శ్చానికేతనః॥

తా. ప్రారబ్ధకర్మము నశించువరకును ఎట్టివారికిని దేహమునశించదు గాన జ్ఞానిప్రారబ్ధమునశించువరకు దేహధారియైయుండును. కోసిన పైరు మరల మొలవకుండా యున్నట్లు జ్ఞానాగ్నివలన యిఖను పునర్జన్మమురాకుండాచేసుకొని పున్నమచంద్రునిలీరుగా నిష్కళంకుడై కుమ్మర పురుగురీతిగా బురదనంటనియట్లు సంసారమునంటక వసీకృతమాన సేంద్రియుడై సుఖదుఃఖములువచ్చినను సంతోషమున్ను చింతయులేనివాడై ప్రాప్తించినవాటితో సంతోషించుచు సదా బ్రహ్మైకాన్యాను సంధానుడై యుండువాడే జీవన్ముక్తుడని జెప్పంబడు.

వి. సర్వలోకస్థులచేత స్తుతించబడ్డవారై యథేచ్ఛగా నిర్భయముగాబట్టబయలైన (బ్రహ్మాండపిండబ్రహ్మమే) నేననిబుద్ధినిలిపిసర్వము తానని సహజామనస్కయోగనిద్రాపరుడై అఖండానందస్ఫూర్తిలో నుండు జ్ఞానియే (జీవన్ముక్తుడు) సర్వమునూసర్వపరిపూర్ణుడై యద్వైక్యమగుచున్నాడు. జ్ఞానాజ్ఞచేద్ధమైన శరీరమును విడిచినయెడల అట్టిశరీరమునకు కర్మక్రియలు చేయరాదు సమాధిక్రియలు చేయవలయును అట్టిజ్ఞానులు మరణించిన తర్వాత శుద్ధనిర్గుణ నిరాకార పరిపూర్ణ బ్రహ్మమునందు కలిసి అఖండముగా యేకమైపోవుదురు. ఇదియే (విదేహముక్తి) విదేహకైవల్యమనంబడును.

శ్రుతి. వివైరాగ్యా ద్విశోకాసిద్ధయే కైవల్యమ్ ।

తా. అ (విశోకా) నామకసిద్ధియందు వైరాగ్యము కలుగుట వలన రాగాదిక్లేశములకు కారణమైన అవిద్యానాశనమైనముక్తికలుగును.

వి. (విశోకా) సిద్ధియందు వైరాగ్యముచే క్లేశాదులు బీజమైనఅజ్ఞానము క్షీణమైనందువలన నిరతిశయానంద స్వరూపమైన కైవల్యముసిద్ధించుచున్నది. వశిష్ఠులవారు (శ్రీరామమూర్తికి) దెల్పిన శాంబరికోపాఖ్యానంబున చపలమనస్సు నశించుటే కైవల్యమునకు మార్గమని దెల్పియున్నారెట్లనగా భూమియందు నూరామడలుగల ప్రదేశము ఒకగోవుపాదముకొలదియగు ప్రదేశముగాను గోష్పాదముభూమి శతయోజనముల నిడుపుగలదిగానగును మనోవిలాసమునందు కల్పములయొక్క సమూహము క్షణకాలమై తోచుచుండుననుట అనగా జాగ్రదవస్థయందుగలిగిన (అరఘడియకాలము) స్వప్నావస్థయందు (యాభై అరువై సంవత్సరములు) జీవించియున్నట్టు (అనేకకార్యములుజేసినట్టున్నా) (జాగ్రదవస్థయందు) స్వల్పకాలమగుచుండును కాబట్టి (జాగ్రత్స్వప్నములు) మనఃకార్యములని నిగ్రహించమని బోధించియున్నాడు మనోజాలములనుగురించి (హరిశ్చంద్రమహారాజు) వంశంబున (లవణ మహారాజు) కథను (శ్రీరాములవారికి) వశిష్ఠుండు బోధించినదెట్లనగా ఒక

నాడు (లవణమహారాజు) సింహాసనముమీదయుండి నిండుపేరోలగంబున ఆకాశమందు పౌర్ణమచంద్రునివలె ప్రకాశించుచుండెను. అట్టికాలమందు (శాంబరికుండొకడు) ఆరాజసభకు (జయము కలుగుగాక యనుచు) వచ్చిరాజుయెదటనిలిచి (ఓరాజా) నేనొకచమత్కారమును జూపించెద జాగ్రతతోజూచిన జనులు భళీభళీయని మెచ్చుచుందురు. గాన అట్టి విచిత్రమును తమకే జూపెదనని పలికి తనచేతనున్న (నెమిలికుంచను) రాజుతలపై ద్రిప్పెను. ద్రిప్పినతోడనే సూర్యకాంతికి సమముగావెల్లుచున్న నొకగుఱ్ఱపువాడు గుఱ్ఱముతోకూడా రాజుకంటికి గోచరుండాయెను. ఆకనుపడిన గుఱ్ఱపువాడు రాజునుజూచి ఓరాజా స్వర్గమందలి (ఉచ్చైశ్రవమునకు సమానమైన యీగుఱ్ఱమును) నన్ను రక్షించునట్టిరాజు నీకుయిచ్చిరమ్మనెను కాబట్టి దీనిపరిగ్రహింపుమనగా రాజు సంతసించి ఈగుఱ్ఱమువల్ల గలుగు మహిమను జెప్పుమనగా యీగుఱ్ఱము నెక్కినతోడనే లోకమంతయు సంచరింతును తలచినచోటికి చేర్చును. అనిపల్కినతోడనే (ఆలవణమహారాజు) అశ్వమును స్వప్నప్రాయము లో భ్రమావస్థయందు దేహవ్యాపారముమాని ధ్యానమందు రెండు మూడు నిమిషములు మూర్ఛిల్లిగనుచుండెను. ఆయింద్రజాలకుని వైపుకమందు (లవణమహారాజు) రెప్పవేయనిచూపుచేత మైమరచియుండుట సభవారెట్టింగి నిశ్శబ్దులై సమర్థతలేనివారై యుండిరి. యిట్లు రెండు మూహూర్తములవరకు సింహాసనమున రాజు వ్యాకులచిత్తుడై యేకంబుగానుండి భ్రమనుజెంది మేల్కొని అంతలో తానుగన్న ఆశ్చర్యమును సభవారికి దెలియజెప్పె. ఓసభికులారా! ఆనందామృతముతో గూడిన స్థిరచిత్తులరై ఆకర్ణింపుడు. ఈక్షణమందు నేజెప్పబోయెడి నీయింద్రజాలమహిమను నేను మైకముజెందినతోడనే మహాచిత్రమయిన గుఱ్ఱము వచ్చె. దానిచూచినతోడనేనేనుయెక్కితి. నేయెక్కినతోడనే వేటాడుటకుబుద్ధిపుట్టె. ఆగుఱ్ఱము అతివేగముగా పరుగెత్తి దూరముగా తీసుకొనిపోయె. పదునాల్గులోకములుత్రిప్పె పక్షివృక్షసమూహశూన్యమైన బ్ర

హార్మ్యాండముజేర్చె. అక్కడమంచుతో గూడిన అడవిగాదోచె నిర్జలప్రదేశమైయుండె అస్తమానమునకు ఆగుఱ్ఱముయెక్కడనిలువక పోవుచునేయుండగా నేను బహుబడలికెనుజెంది తెల్విదప్పి బహు దుఃఖముతో నుంటిని. ఆత్మజ్ఞానముగల బ్రహ్మవేత్తచేత దాటబడిన సంసారార్ణవమువలె గొప్ప భయంకరమైన అడవినిదాటితిని అట్టిగుఱ్ఱము మీద నుండి జూచిన మహాదారణ్యమును నేనువర్ణించి జెప్పజాలకయున్నాను గుఱ్ఱము పొయ్యెడి లఘువున పైననిలునలేక దుఃఖించుచు నొక నిమ్మచెట్టు తీగెలతో నిండియుండు దానినికని ఆతీగెలను హస్తములతో పట్టుకొని గుఱ్ఱమును వదిలినాడను అగుఱ్ఱము ప్రవాహమునబడి కొట్టుకొనిపోవు దానివలె నన్నువిడిచివెళ్లిపోయినది తీగెనుజారి భూమిమీదపడితి నన్నాదరించువారులేక భ్రమపడి బ్రహ్మకల్పమైనట్టు ఆరాత్రియంతయుగడిపితి యిఖను జరిగిన ఆశ్చర్యమును బహుశ్రద్ధతో నాలకించుడని చెప్పందొడంగె (నేనుజలకమాడుట దేవపూజభోజనముచేయుట) లేకపోయినను ఆయడవిమృగములలోచిక్కి(జచ్చుటయు) లేకరాత్రియంతయుజీవించితి గాఢాంధకారములో ఎడతెగని చలివల్ల వణకుచుంటిని సూర్యోదయమయినతోడనే నలుప్రక్కలకుపోయిచూడగా నాగొప్పఅరణ్యమందు పక్షులశబ్దము వినవచ్చుచుండెనుగాని కంటికిగోచరించలేదు అట్లుండగా రాత్రిఅయ్యె ఆరాత్రి కాలంబున వారికంటె చూపుగల (నొకస్త్రీని) జూచితి ఆస్త్రీచేత అన్నముయుండెను నేనుదానిని నీచేతయున్న అన్నమును నాకుయివ్వమనిన్ని నాకు మరణస్థితి గల్గుచున్నదనిన్ని విశేషముగావేడుకొనగా (శ్రీదేవి) పాపాత్ములకు (ధనమొసంగనిరీతిగా) అది యివ్వకవెళ్లుచుండె నేనున్నూ దానివెంబడిపోవుచుంటిని అదినన్ను ఓదివ్యాభరణములుగల చిన్నవాడా నావెంట యేలవచ్చెదవు నే (చండాలస్త్రీని) కాబట్టియీఅన్నమును నీకుయివ్వతగదనిపోపొమ్మనిబిగ్గరచెప్పెను నాకుఆశబుట్టించునట్లు అనేక వైయ్యారపునడకనడుచుచూ సాయంకాలమువరకు నామనస్సు మిక్కుటముగా కల్తనొందునట్లు జేసినది.

ఆఅన్నము నాతండ్రికి తెచ్చితిని నీవు నాకు భర్తవైన యెడల నీకుసగము అన్నమిచ్చెదను శీఘ్రముగా జెప్పుమనెను నేనుఒప్పుకొని యీక్షణమందే నీకు భర్తనయ్యెదనని చెప్పి సగము అన్నమునుతీసుకొని భుజించితిని సొరకాయలోనున్న నీళ్లుత్రాగి నేరేడుపండ్లరసమును పానము చేసి బడలికదీర్చుకొంటిని నన్నుతనచేత పట్టుకొని తనతండ్రివద్దకి పోయెను. వానిచూచినతోడనే(యమునివలెతోచెను) వానికినన్నుజూపి యిది మొదలు యితనునామభర్తయని తండ్రితోజెప్పెను. నేనుఆచండాలస్త్రీయునుబోయపల్లెకుచేరితిమి ఆపల్లెయందుండెనుబాలురచేత మాంసఖండములు అసహ్యముగాయుండె ఆఖండములు యీగలు దోమలు ముసరియుండె అవిచూచి అసహ్యపడి వ్యాకులచిత్తుడనై యుండగా పచ్చసందిలిమొదలగు అలంకారము ఆబోయవానియింటివద్దతయారు చేయబడియుండె మామిడాకులతోరణములుగట్టియుండె అత్తగారియిల్లు ప్రవేశించితిని చొక్కరక్తకండ్లుగలస్త్రీ నన్నుజూచి యిదుగోఅల్లుడు వచ్చెననెను. అత్తనన్నుజూచి సమ్మతించెను ఆపెండ్లికివచ్చినస్త్రీలు నల్లగాయుండిరి. పాపియగువానికి (యమపురంబున) గల్గుచందంబున నాకుదోచుచుండె ఆచిన్నదాన్ని నాకుకన్యాదానమొసంగిరి ఆపల్లెలోనిబోయవారు విశేషముగాబొబ్బలుపెట్టిఅరచిరి. నాకు పెండ్లిఅయినదిమొదలు తొమ్మిదినెలలు వారియింట్లోనేయుంటిని. ఆస్త్రీకిగర్భమైనది ఆమెపిల్లనుకనెను. అట్లుమూడుసంవత్సరములైనది తిరుగాకొమారునికనెను. ఈయడవియందు దారాపుత్రాదులు యెట్లుజీవింపగలరోయనెడు వ్యాకులముతో దినములుజెందుచున్న నాకు ఆశవృద్ధిఅయ్యె ఆపల్లెయందె ముసలివాడను అయితిని అప్పటికి కరువుసంభవించె అక్కడ అన్నోదకములుగాని పర్ణములుగాని తినుటకుచిక్కకపోయెను జీవించవలెనని చాపల్యతననుసరించిఅక్కడివారు వింధ్యపర్వతమువద్ద జలమున్నట్లు తెలుసుకొని అక్కడికి వెళ్లిరి. దావాగ్నితోగూడినగాలికొట్టివర్షములేక గెడ్డియునులేకపోయినిప్పుతగుల్కొనిఆయడవిమండుటజూచిభయపడి సంకటములోనుండునప్పుడుకొం

దయశోషించి కొందరుఆనిప్పులోకాలి కొందరుసహించకూడనిఅరుపుల చిఱచ్చుచుంటజూచితి ప్రళయకాలమనిదోచె నాభార్యాయిలాకా నాది కుటుంబమువారుమాత్రము బ్రతుకుటకై యెచ్చటికోపోయిరి నేనునాబిడ్డలిద్దరిని బుజముపై నెక్కించుకొని భార్యతోగూడి నేదోనొకదేశమునకు పోదామనిపోవుచుండగా నొకతాటిచెట్టువద్దబిడ్డలదించి (నరకమందుండి తప్పించుకొనినవానివలె) నాచెట్టుక్రింద చల్లగాపండుకొనినిద్రపోయినాడను నాభార్యాబిడ్డలు నిద్రించి శ్యాతిజెందిరి నాబిడ్డలకు ఆకలి దప్పులచే ప్రాణాంతమగుననిదోచె. యిట్టిదురవస్థలు పడుటకంటే జచ్చుటమేలని తలంచి (కట్టెలచితిపేర్చితిని) అదితగులబెట్టితిని అదిఅగ్నిజ్వాలల ప్రకాశమై ఆయగ్ని మధ్యంబుననుండి నేనుకండ్లు తెరచిచూడగా మీయెదుట యీసింహాసనము మీద నున్నాను. ఇట్టి మూఢత్త్వమును యింద్రజాలకునివల్ల నాకుజరిగి భ్రమచే అజ్ఞానాకర్షణమున యిట్టివిచిత్రము పొందితిననెను కాబట్టి ఓ రామచంద్రా ఈకనబడెడు నామరూప ప్రపంచము అంతఃకరణ కార్యమే గనుక మనస్సు యెల్లెట్లో వ్యాపించును. ఆవిధముగా ప్రపంచములుయేర్పడి క్షణకాలంబున అనేకవృత్తులుగల్పించును. విశేషార్థము (మనస్సే) ముసుచుకొనుటకు విప్పుకొనుటకుగానున్నవి ముసుచుకొనుట (చాపు నిద్ర మరుపు) విప్పుకొనుట మెళకువ జన్మములనియును, గ్రహించందగు (మనస్సే) మాయా (మాయయే) మనస్సనియు, ఊహించనగును.

గీ॥ సత్తుచిత్తైక్య మచల హంసప్రకాశ ।
వశమునొందక తన్మనో యశము లేదు ।
గాన యమనస్క యోగము న్బూనవలెను ।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ నీవెనిర్గుణపరమైన నీతిదెలసి ।
విశ్వమెల్లను సగుణమై వెలయజూచి ।
గన్నవాటెనిగణుతించి మిన్నకుండు ।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

గీ॥ సత్యగుణమందు సద్రూప సత్యమబ్బి ।
భక్తియుతముగచిత్తంబు పరిణమించి ।
యుక్తి బయలునజేర్చుట ముక్తిసిరవు ।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

రామశబ్దార్థము.

(రమతీతి రామః) అనగా జ్ఞానుల హృదయమందు రమించువాఁడు రాముఁడు.

శ్రుతి॥ అన్యోన్యం తత్పదార్థస్యాత్ మకారస్త్వంపదార్థవాన్, తయోస్సంయోజన మసీత్యర్థే తత్వవిదో విదుః అనగా (రా) తత్పదలక్ష్యార్థమైన నిరాకారబ్రహ్మము (మ) త్వంపదలక్ష్యార్థమైన (ప్రత్యగాత్మ) కాబట్టి (రామ) అనగా నిరాకార (పరబ్రహ్మమే) ఒక్కొక్క జీవజంతువునందు సాక్షిమాత్రుఁడుగా ఆత్మరూపముగా నున్నాఁడు. బ్రహ్మాత్మ అభేదఐక్యము అర్థమగుచున్నది. కాబట్టి దేహత్రయసాక్షిగా నుండు ఆత్మయే రాముడని యెరుంగనగును.

శ్రు॥ రమంతే యోగినోనంతే నిత్యానందే చిదాత్మని ।
ఇతిరామ పదేనాసౌ పరబ్రహ్మాభిధీయతే ।
చిన్మయస్యాద్వితీయస్య నిష్కళస్యాశరీరిణః॥

అనగా కేవల సత్యజ్ఞానానంద నిత్యనిర్మల నిరాకార పరబ్రహ్మస్వరూపమును బ్రహ్మజ్ఞానులు తమయొక్క ఆత్మస్వరూపంబుగా నెఱింగి సదా అట్టి నిజస్వరూపమగు (రామ) శబ్దబ్రహ్మమును ఆత్మయందే రమించుచున్నారుగాన (రామ) అనెడు పేరుగలిగెనని యెంచందగును.

బ్రహ్మలక్షణము.

౧. ఏకమేవాద్వితీయం బ్రహ్మ, అద్వితీయమే బ్రహ్మము.
౨. సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ, సత్యజ్ఞానానందమే బ్రహ్మము.
3. చైతన్యం బ్రహ్మ, నిర్విశేష శుద్ధజ్ఞానమే బ్రహ్మము.
౪. విజ్ఞానమానందంబ్రహ్మ, కేవలజ్ఞానానందస్వరూపమేబ్రహ్మము.

ఇట్లనేక ప్రమాణములుండుటేగాక ౪ మహావాక్యములు బ్రహ్మమేఆత్మయని దృఢముగా జెప్పుచున్నవి. (ఆపరబ్రహ్మ) పరిపూర్ణము ఆదిమధ్యాంతములులేనిది అప్రమేయమైనది నిత్యమైనది ఆనందమైనది నాశములేనిది ప్రత్యగాత్మగా నున్నది అఖండజ్ఞాన స్వరూపమైనది అంతములేనిది సర్వపరిపూర్ణమైనది సర్వోత్కృష్టమైనది నిరాధారమైనది శుద్ధనిర్గుణమైనది నిర్వ్యాపారమైనది అతిసూక్ష్మమైనది నిరంజనమైనది చిద్రూపమైనది తనకుతానేయుండునది పరిశుద్ధమైనది ఒక్కటియైనది తనకంటె రెండవపదార్థములేనిది వాక్కు మనస్సునకందరానిది యిన్నిపేర్లచేత (పరబ్రహ్మమను నామమును) ఉపచారవార్తలుగా చెప్పంబడియున్నది.

వి. అట్టి పరబ్రహ్మమునందు లీనమైన బ్రహ్మవేత్త నిర్వికారుడుగాను నిష్క్రియుడుగాను బ్రహ్మమే ఆత్మయనియు ఆత్మయేబ్రహ్మమనియు తత్త్వవిచారణచేత దెలిసి సమరసైక్యభావమునొంది సకలసంకల్పములునశించి సకలముమరచి తానే తానై కేవలసాక్షిమాత్రుడై యుండు వృత్తియే (ప్రజ్ఞ) యనంబడును. అట్టి ప్రజ్ఞగలపురుషుడే జీవన్ముక్తుడగును.) అట్టిజ్ఞాని కాశీరామేశ్వరములందైనను పుణ్యతీర్థములయందైనను అడవి గుహ మొదలగు స్థానములయందైనను మాలవాని యింటనైనను ప్రారబ్ధము నశించినతోడనే శరీరమునువిడిచి పరబ్రహ్మైక్యమునుజెందునుగాన యెచ్చోటజీవమును విడచినా (ఆబ్రహ్మజ్ఞానికి) యేదోషము గలుగంజాలదు. గంగానదులుప్రవహించి సముద్రముజేరునట్లుగా సముద్రముజేరిననదులు నామరూపములువిడిచి సముద్రస్వరూపమైనట్లు (బ్రహ్మజ్ఞాని) పరమాత్మస్వరూపమందే లయమగుచుండును.

ఇట్లు వసిష్ఠమహామునీంద్రుండు శ్రీరాములవారికి జ్ఞానవాసిష్ఠమందు పదేశించిన చిత్తోపాఖ్యానములో మనస్సునన దేయున్నట్టు అదవినావేరేమియు యదార్థమైనది లేదు. పరమాత్మయందునిష్కల్మషమును నాశరహితమును వేరొకటియునులేదు. అన్ని సామర్థ్యములు మనస్సునకే గలి

గియున్నది ఆమనస్సువల్ల, పరమాత్మను సాక్షాత్కరించుకొనుచు సంక ల్ప వికల్పములులేక నీవు యోచించి ఆమనస్సును పరబ్రహ్మమునందు, లీనపరుచుచు కైవల్యోపాయమును సాధించి, నిష్కల్మషమైన బుద్ధి యుంచుము. అని బ్రహ్మదేవుఁడు నాపై కరుణించి నిష్కల్మషబుద్ధితో నాకుపదేశించిన దానిని, నీకు దెలియపరచెదను. (యోజన శతంబుల దెచ్చట నొక్కమూలకుఁ) అనుట యందు, లెక్కలేని సంకల్పము లను, లెక్కలేని జాగ్రదాద్యవస్థలును సృష్టి మొదలుకొని వచ్చిన జన్మ ములును, అన్నియు, దశదిక్కులలోని, వ్యాపారములే యగుట, వీని నన్నిటిని అతిక్రమించిన స్థలమే, (గజేంద్రమోక్షమందు చెప్పబడిన లోకంబులు లోకేశులు లోకస్థులు, తెగినతుది నలోకంబగు, పెంజీక టిననెడిస్థలము, ఒకమూలకుం అనుటయందు దానియందొకమూలను, హెచ్చించుటకును, తగ్గించుటకును నలవిగాని భయంకరమైన చీకటిఅ రణ్యమొకటిగలదు. చూడచూడ అనగా బ్రహ్మవేత్తలచేత, విచారణ చేయచేయ యద్భుతము అట్టి మనోదృష్టిలో (సహస్రశీర్షా పురుష సహస్రాక్ష స్సహస్రపాత్, అను మొదలు సహస్రశీర్షం దేవం) అను నా రాయణోపనిషదర్థమున్ను, పరబ్రహ్మతటస్థలక్షణమని గ్రహించ తగ్గది (పురుషుఁడనగా) పురుషము (శరీరము) దానియందునివసించియున్నాఁడు. గనుక (పురుషుఁడని) పేరుగలిగె అట్టి పురుషుని వృత్తులేహస్తములు, అట్టి పురుషుఁడు మనస్సుఁడు తానే చెఱుచుకొని ప్రతిశరీరమునందు వొక నిమిషమైనను నిలవక నేను నాది యనుకొనుచు పరుగులిడుచున్నాఁడు. యిట్టి మనోరూపమైన (చిత్తమును) అట్టి చిత్తమును మఱచుకొనుట యేకైవల్యమువికశించుటయే ఉత్పత్తిస్థితులుకాబట్టిమనోనిగ్రహమును బొంది నిర్వికల్పసమాధిని పొందుచుండుటయే కైవల్యమం దిచ్చుమా ర్గమని శ్రీరాములవారికి వసిష్ఠమునీంద్రుండు చిత్తోపాఖ్యానంబున దెల్పిన రహస్యమును సంగ్రహముగా దెలిపి యున్నాడను.

రాజయోగము అభ్యాసింపబూనెడువాడు జనక మహారాజువలె

భార్యాబిడ్డలతో సంసారముచేయుచున్నను ఇంద్రియములను వశపరుచు
కొని నిష్కాముండై దానధర్మముల యజ్ఞశ్రాద్ధాది సత్కర్మములనుచే
యుచు బ్రహ్మానందపరుండై యుండనగు కాబట్టి మనస్సన్న్యాసముబొం
దినవారికి గృహమే తపోవనముగానుండును ఎట్లనగా పూర్వము మిథిలా
నగరములో జనక మహారాజు రాజ్యముచేయుచుండగా అతనిచిత్తము
నుశోధించుటకు సులభయనెడి నొకస్త్రీ తనయోగబలముచేత అతిశయ
మ్వైన సుందరరూపముదాల్చి ఆరాజ సభకు వచ్చి ఓరాజేంద్రా! నీవుమ
హాజ్ఞానసంపన్నుడవని వినబడి నిన్ను దర్శించవచ్చితిని నేనొక యోగిని
స్త్రీని మనమిద్దరమున్ను జ్ఞానమార్గమునందే యున్నాము గాన నీతోడి
సాంగత్యమే నాకు తగునుగాని పామరసాంగత్యము నాకుతగదు. నీయం
దే నామనస్సు లయించియున్నది. కాబట్టి నాప్రార్థనచేకొని నాతోడ
భోగించి నాకుతృప్తిచేయుమనిచెప్పగా నతడు (రామరామయని) చెవు
లుమూసికొని చింతాక్రాంతుడై ఓతరుణీ నీవేల్కయిట్లు వెఱ్ఱి వెఱ్ఱిగా
మాట్లాడుచున్నావు.

శ్లో॥ మాతృవత్పరదారేషు పరద్రవ్యేషు లోష్టవత్ ।
ఆత్మవత్సర్వభూతేషు యఃపశ్యతి సపండితః॥

అనునట్లునేను పరస్త్రీలనుకన్న తల్లివలెను, పరులధనమును మట్టి
గెడ్డవలెను, సకలజంతువులనునావలెను సమముగా నెంచువాడను, సత్య
ముదప్పనివాడను, నీవు బ్రాహ్మణివి, పరస్త్రీవి, నీవాడుమాటలు ధర్మవి
రుద్ధములు. అనగా నా (సులభ) కామవికారమును గల్గించునట్టి అనేక
శృంగారచేష్టలుచేయుచు, చిరునవ్వునవ్వుచు, చమత్కారముతో చెప్పి
నది యేమనగా, ఓరాజేంద్రా! నీవు ఆరూఢజ్ఞానివని వినివచ్చినందుకు నీ
భావము బహు చక్కగానున్నది. (ఏకమేవాద్వయం బ్రహ్మ సోహ
మస్మి అహమేవ సర్వం సమస్తః పరమస్యం) అనునట్లు తనకు రెండ
వదిలేక యేకమై వెల్గునట్టి పరబ్రహ్మమేనేను, నాకన్యమేదియులేదు, సర్వ
మునేనేఅని అద్వైతభావమందుండు నీవునన్ను పరస్త్రీయనియు, నాతో

భోగించుట దోషమనియు, చెప్పవచ్చునా? (శ్లో. ఇంద్రియా ణీంద్రియార్థేషు వర్తంతఇతిదారయన్, నైవకించి త్కరోమీతి యుక్తోమన్యేత తత్త్వవిత్.) ఆయా ఇంద్రియములు దానిదాని కార్యములుచేయుచున్నది. ఆత్మ యేమియు్ని చేయుటలేదు, ఏదియునను భవించుటలేదు, ఆత్మ అభోక్త, అకర్త, సాక్షిమాత్రుడు నిర్వికల్పుడుగా నున్నాడు. అట్టి ఆత్మస్వరూపుడవగు నీకు కామమున్ను, పుణ్యపాపములున్ను, గలదా? (నిస్త్రైగుణ్యే పథి విచరతాం కోవిధిః కోనిషేధః॥) త్రిగుణశూన్యమైన శుద్ధనిర్గుణ బ్రహ్మస్వరూపుడగు నీవు యిది చెప్పవచ్చును చెప్పరాదని విధినిషేధములు గలదా? (శ్లో. యథా సర్వగతం సౌక్ష్మ్యా దాకాశం నోపలిప్యతే, సర్వత్రావ స్థితో దేహీ తథాత్మా నోపలిప్యతే.) అను భగవద్వాక్యరీతిని ఆకాశము సర్వత్ర వ్యాపించియున్నను దేని నంటకుండునట్లు ఆత్మ సర్వత్ర వ్యాపించియుండై దేని నంటకయుండునుగదా? మరియు కుండ తోడకుండ ఒకటొకటి ఒరసికొనుచుండగా ఆకుండలోని బయలుకు నేయుపాధిలేక యుండునుగదా? అట్లునీ దేహము నా దేహము యొరసికొని భోగించిన మన ఆత్మస్వరూపము నిర్వికారముగా నిర్దోషముగా నిశ్చలముగా నుండునుగదా? ఇంకనైనను ఇట్టిభ్రమలువిడిచి నిర్వికార పరబ్రహ్మమే నీవని భావించి నిర్భయముగా నాతో భోగించి తృప్తిచేయుమనగా, నతడు చిరునవ్వునవ్వుచు ఓతరుణీ? నీవాడుమాటలెల్లా సత్యమే నాకట్టి భ్రమలులేవు నాకు భోగింపవలెనని యిచ్ఛలేదు. నీవు భోగించుటకు రమ్మని పిలుచుచున్నావు. యిట్టి భేదబుద్ధులు నాకు నేర్పుచున్నావు, ఛీఛీ యిట్టి భ్రమను విడిచి నీలో నిన్ను దెలిసి సుఖమందుమనెను. ఆమాటవిని ఓరాజా నీవు నీలో నిన్ను దెలసి సుఖమందుచు నీభార్యతో భోగించుటలేదా, అనగా నతడు ఓచిన్నదానా రోగికి ఔషధము రుచించకపోయినను దాని భుజించునట్లు నిజభార్యకు ద్రోహము చేయకుండా దాని యిష్టమును దీర్చెదనేగాని కామవికారేచ్ఛలు నాకు లేవనగా నాసులభ సంతోషచిత్తురాలై లోకంబున శుష్కవేదాంతులు

నేనే బ్రహ్మము, అంతా నేనేయని యేమిచేసినను దోషములేదని వాచాజ్ఞానము మాట్లాడుచు కామాతురులై అహంకరించి పరస్త్రీగమనము మొదలగు అనేక పాపకార్యములు చేయుచుందురు. ఆత్మజ్ఞానములేక అక్రమమున ప్రవేసించు మూఢులు నరకప్రాప్తిజెందుదురని శ్రీశంకరాచార్యులు చెప్పియున్నారుగదా? ఆశను విడిచిపెట్టిన మహాత్ముడే సకల కర్మముల నశియింపజేసె ముక్తుడగును సుమా? (శ్రుతి॥ అదివిద్యాయామంత రే వర్తమానాః స్వయం ధీరాః పండితం మన్యమానాః దంద్రమ్యమాణాః పరియాంతి మూఢాః॥ అంధేనైవ నీయమానాః యథాం ధాః॥) అనగా కొందరు అజ్ఞానమునను సరించి అనేకపాశములలో దగులుకొని బ్రహ్మజ్ఞానులమని యందురేగాని ముక్తిని బొందంజాలరు. గుడ్డివాడు గుడ్డివానికి తోడై నట్లు ఫలము బొందం జాలరు. గనుక నీవు మహానుభావుడవు నీచిత్తము శోధించుటకై వచ్చితినేగాని యితరము తలచకుము నేను బహువృద్ధురాలను (సులభ) అనెడు బ్రాహ్మణస్త్రీని అని దాని నిజరూపు జనక మహారాజునకుజూపి అతనిని బహువిధముల కీర్తించి యథేశ్చం జనియె. కాబట్టి బ్రహ్మజ్ఞాని నిర్వికార పరబ్రహ్మస్వరూప చింతనయందు దృఢముగానుండి తాను జేయు సత్కర్మములను బ్రహ్మార్పణముజేయుచు కర్మఫలమును గోరక దామరాకునందు జలంబుపగిది కేవల బ్రహ్మానందపరవశుండై మనస్సన్యాసిగా నుండం దగును.

శ్రుతి॥ దీర్ఘం వాపి మనోరాజ్యం సంసారం దుఃఖసాగరం, చిత్తే చలతిసంసారో నిశ్చలం మోక్ష ఉచ్యతే॥

అనగా చపలమనో రాజ్యమేదో అదే దుఃఖసాగరము, భార్యాపుత్రాదులు సంసారముగాదు, కాబట్టి మనోనాశమే బ్రహ్మానందము, అదే నిజమైన సన్యాసము, బ్రహ్మమువినా వేరే రెండవ వస్తువు లేదని ప్రపంచ మవిద్యగా తానే బ్రహ్మమని నిష్టజెందుటే శివజీవైక్యభావము. యోగియైనను భోగియైనను భార్యాపుత్రులు మొదలగు జనగోష్టిలో

నుండిన వాడైనను సంగవర్జితుడైనాసరె ఎట్టివాడైనను జీవబ్రహ్మై
క్యానుసంధానము చేయుచుండిన అట్టియోగి నిత్యానందమగు మోక్ష
మును జెందును. ఈ జనకసులభ సంవాదముగాగల మనోవాంఛలనెల్ల
తుదముట్టం జదివి కర్ణకుహారంబులచేత గ్రహించి నిస్తరంగవార్ధి సమ
ధైర్య కైవల్యసంభోగ బ్రహ్మానంద సుఖమనుభవించందగు. ఇదియు
నుంగాక. యింకొక దృష్టాంతముగలదు. శ్రీమహాభారత శాంతిపర్వం
బున శ్వేతద్వీపవాసియగు (నారాయణుడు) నారదునకు ఉపదేశించిన
తత్త్వమార్గంబెట్లన. ఓనారదా? ఏకాంత భక్తిదప్ప యితరమార్గము
లతో నన్నుదర్శింపం జాలరు. నీవు యేకాంత భక్తిచేతనే నన్ను జూడం
గలిగితివి అహంకారములేనందున నాదర్శనమబ్బె నని నారాయణుండు
జెప్పి నీవు కోరెడు వరమును గోరుము యిచ్చెదననెను. నారదుండు ఓ
దేవా మీదర్శనమునకంటె నాకు వేరె కోర్కెలేదనెను. ఆ నారదమహా
ముని అభిప్రాయము నెరింగి నారాయణుండు (ఆత్మ) ఆకాశాది పంచ
భూతములు నశించినను నశించదు. యింద్రియములకగుపడదు. మూడు
గుణములలో సాత్వికముతో గూడియుండును. సకలమునకు ఆధారమై
నదియగును. మరియు (ఆత్మ) సర్వసాక్షిగా పుట్టుకలేనిదిగా నిష్క
ళంకముగాయుండి క్షేత్రజ్ఞుడనిపించుకొనుటచే (వాసుదేవుండనంబడు
ను) బుద్ధిప్రతిఫలిత జీవుండు సంకర్షణుండనంబడును. మనస్సు ప్రద్యు
మ్నుండనబడును. అహంకారము అనిరుద్ధుండనంబడును. ఈచెప్పం
బడు స్వరూపములన్నియు నామయములై యున్నవి. యిరువదినాల్గు
తత్త్వములకు అధిపతియగు నిరువదియైదవవాడు క్షేత్రజ్ఞుండు ఆక్షేత్ర
జ్ఞుడను నేనేనని తెలిసికొనుము నాకంటెఅన్యమైనది కొంచమైననులేదు.
ఏకాంతభక్తిచే నేయాత్మను నెరుగునో నాయాత్మయగు వాసుదేవుడను
నేనేయని యెరుగుటచే మేలుగల్గుచుండును. పంచభూతస్వరూప రక్తాది
సప్తధాతువులకంటె అన్యముగా దేహములేదు. అట్టి సప్తధాతు మయ
మగు దేహమందు జీవుండనియడల యేవిషయములయందు దేహము

ప్రవేసించం జాలదు. జీవుడు శరీరమును భిన్నముగా జూడందగు. అట్లు జూచువానికి నా స్వరూపదర్శనమగును. భక్తిచేత నన్నాశ్రయించినవాడు నన్నే పొందంగలడు. అట్టివానికి మోక్షమిచ్చెదను. మఱియు ఓనారదా? సూర్యుడును వాయువును వహ్నియును రుద్ర బ్రహ్మ మొదలగు దేవతలును నాల్గువేదములును యిత్యాదులన్నియు నాస్వరూపములే యగును ఆయావిభూతిచేత గౌరవములను బొందు చుండెదరు. బ్రహ్మను సృష్టించి సకల వ్యవహారములు ఆధీనపరచి నిర్వికారుడనై యున్నాను. జనులకుమోక్షసిద్ధికిని సాక్షినై ఒక్కొక్కకాలమందు జగత్తుకు మేలుకై జన్మములెత్తి భూభారమును మాన్పుచుందును. నేను పూర్వము నరనారాయణులను రెండురూపములు ఋషిస్వభావములతో నున్నా కృష్ణావతారుడనై కేళివిలాసుండుగాను, కంసుడు కాలయవనుడు నరక భాణుండు మొదలగు దుర్మార్గులనుంజంపితి. భాణాసురునిరక్షించుటకై శివుండు సేనాసమేతుడై వచ్చిన జయించితి. భాణాసురునవమానించితి యింతకు ముందు మత్స్యకూర్మ వరాహరూపుండనై అన్ని వేదముల దేవతలకై మేలుజేసియున్నాను. నాచరిత్రము వినగోరెదవేని అద్భుతమై యుండును. కాబట్టి నీవునాయందు (మానసభక్తిపూర్వకంబుగా) ఏకాంతమున నన్నే ధ్యానించిజూచుచుండిన ప్రత్యక్షమగుచుందునని జెప్పి శ్వేతద్వీపపురుషులను నారదునకుజూపి ఓనారదా? ఈపురుషులు ఏకాంతికులనబడును. వీరునాస్వరూపము (ధ్యానము)జేయుచుందురు యిఖనునీవిక్కడనుండరాదు. గనుక నీవు (బదరికాశ్రమమునకు) వెళ్లుమని సెలవిచ్చె నంతట నా నారదమునీంద్రుండు పరమానందభరితుండై బదరికాశ్రమునకువెళ్లి, నరనారాయణ ఋషులనుజూచి నమస్కరించె ఆఋషులను సేవించి నారద మునీంద్రుండు సకల మునులకు (శ్రీమన్నారాయణమూర్తి) దెలిపిన సాంఖ్యరూపమగువాక్యామృతములంజెప్పి అందరినికృతార్థులుగా జేయుచుండె. కాబట్టి భక్తిపూర్వకముగా శ్రీమన్నారాయణమూర్తిని సదా ధ్యానమం దుంచుకొని విష్ణుసాయుజ్య మందుచుండమని భీష్ములవారు

ధర్మరాజుకు దెలిపిరి.. కాబట్టి యీరహస్యమైన నారాయణోపదేశము౹ వినినను చదివినను అట్టివారికి దీర్ఘాయుష్య. లక్ష్మియు సంపదయు ఆరోగ్యమును గల్గుచుంటయే గాక సదా మనోస్మయ బ్రహ్మానంద సుఖము ననుభవించెదరు గావున.

క॥ ఇది మోక్షపదవిజ్ఞాపనము ।
చెదరని హితమతిని వ్రాయ చేసరుపుణ్యాం ।
వినవిని చదివిన వారికి ।
బహులంబుగ యోగసిద్ధి ఫలమగుచుండున్ ॥

ఓం.

శ్రీ శారదాంబాయై నమః.

౭. జీవేశ్వర సంయోగము.

సర్వేశ్వర ప్రార్థనము.

క॥ శ్రీకాంతు నిర్గుణాత్మకుఁ, శ్రీకరమని వేదశాస్త్ర సిద్ధాంతంబై ।
లోకమున వెలయుగావున, నేకాలతుఁ హృదయమందు నెప్పుగ నెంతున్॥

సరస్వతీదేవి ప్రార్థనము.

క॥ వాణిన్ వీణాపుస్తకపాణిన్, బరమేష్ఠిరాణి పాలితభక్త శ్రేణిన్ ।
మాద్యద్భ్రమరీవేణిన్, వినుతింతుమదిని విమలవిజ్ఞప్తిన్॥

గణపతి ప్రార్థనము.

క॥ శ్రీగణనాథ శుభాంగుని, యోగిజనధ్యానగమ్యు నూర్జితకరుణా ।
సాగరు మ్రొక్కెదగావ్యము, బాగుగ నెరవేరుటలను బ్రబలుటకొరకై॥

క॥ పదివేలవందనంబులు, కుదురుగ నేసలిపిగురున కొసగితికరుణా ।
హృదయము సుస్థిరగొని, యదలించక తెలుపగంటి సచలంబెదలో॥

క॥ జీవసమష్టితనుత్రితయ, మూర్తిత్రితయములకు నఖిలాత్మకమౌ ।
యావిష్ప్రాణవిరాట్పురు, షావళికిసాక్షియై పరమాత్ముండొప్పున్॥

తా. ఈశ్వరునియొక్క స్థూల సూక్ష్మ కారణ దేహములకును, వ్యష్టిస్థూల దేహాభిమానులయిన యనేక విశ్వులుగూడి (విరాట్టు) వ్యష్టిసూక్ష్మ దేహాభిమానులయిన యనేక తైజసులుగూడి (హిరణ్యగర్భుడు) వ్యష్టికారణ దేహాభిమానులగు ప్రాజ్ఞులు అనేకులుగూడి అవ్యాకృతుడుగాన వీనికిని (పరబ్రహ్మము) సాక్షియై ప్రకాశించుచుండును.

కందార్థము.

జీవుడవిద్యకులోఁబడి సేవకులై యింద్రియముల చేష్టకులోనై ।
భావింపక సేవింపక కావరము నకిల్బిషంబు గావించునయ్యా॥ యున్మత్తుడై

జీవించునయ్యా॥ భావాభావములందు భావింపరానియా కేవలమూర్తిని గీర్తించక [illegible] దేవగురుడని తెలియజాలక దేహీ దేహముశాశ్వతంబను భావపరమగు బ్రహ్మమెఱుగక పామరుండై పుట్టుచావులు గావించు నయ్యా॥ యున్మత్తుడై జీవించునయ్యా॥

తా. జీవుడు కావరమువల్ల నింద్రియములకులోబడి పాపపు కార్యములు చేయుచుండును. దేహము శాశ్వతంబని పరబ్రహ్మమును మదియందుదలచి (పరిపూర్ణమందక) యున్మత్తుడై చెడిపోవుచున్నాడు.

కందార్థము.

నీరక్షీరములైక్యత జేరెడు క్రియనెరిగినీవు జీవేశ్వరులన్ । వేరని యెంచకమదిలో నారాధన జేయవోడరు మవసానమందు॥ చిన్మాత్రుడై శివమూనిపొందు॥ మవిరతజ్ఞప్తిలో నంతరంగముజేరి చవిగొని బయలందు చలినెఱుంగున జేరు పవన రేచక పూరకములను బట్టినొక్కెడు కుంభకంబున గలియుచుండును హంసమదిలో కాంతయజ్ఞము బ్రహ్మమయమగు నవసానమందు॥ చిన్మాత్రుడై శివమూనిపొందు॥

తా. నీరున పాలుగలియురీతిగా జీవేశ్వరులను అంతరంగంబున వేర్వేరంజూచి యేకమగునట్లు ధ్యానించి వాయువు చెదరక యుండునట్లు బంధించిన గలియుచుండును. అట్టినిలకడ అవసానమందు గలసినట్లుచేయుట మనస్సులయించును. అట్టిలయమే శివజీవులకైక్యంబని చెప్పంబడును.

క॥ పరిపూర్ణహంసరూపులు, మరిమరిపరశివునిగూడి మనమునశింపన్।
ధరజనులచెంతజేరక, స్థిరరూపముగలియుచుంద్రు స్వేచ్ఛగనెపుడున్॥

తా. శివునిలో జీవునిజేర్చెడి యోగులు సదామనస్సును శివుని యందుజేర్చి లోకమునుమరుచుట సాధారణముగా అభ్యాసింతురు.

వి. సత్పురుషులైనయోగులు జీవేశ్వరుల స్థూలసూక్ష్మకారణ శరీరములనున్నా కారణ కార్యోపాధులగు మాయయను అవిద్యనుపరిత్యజింపగానె జీవుడును ఈశ్వరుడును ప్రకాశింపకపోవుటచేత బ్రహ్మ

చైతన్యము ముఖ్యమైనదిగానున్నా భాగింపరానిదిగానున్నా తనకం
టె యితరములేనిదై సంయోగము పొందుచుండును.

క॥ భావాభావములోనగు, భావమె హంసత్వమరయ బడయుమువడిని।
భావములో వెలికుంభక, జీవనమగు నిత్యసుఖము జెందగవచ్చున్॥

తా. భావాభావములను హంసధ్యానముచే కుంభించి నిత్యసు
ఖమును అందవచ్చునని తాత్పర్యము.

వి. పరమశివుడు (పంచభూతములు) జ్ఞానేంద్రియములు కర్మేం
ద్రియములు మనోహంకారబుద్ధి ప్రకృతులు శబ్దాది పంచకము ఇచ్ఛా
ద్వేషసుఖదుఃఖములు చేరెడికూటముకు (ద్రష్టయై) నశించనివాడై మా
యాజీవులకు అంటక సచ్చిదానందచైతన్య (హంసరూపమై) ప్రకాశిం
చుట కుంభకములోనందనగును. అజ్ఞానులకుఆకాశమునల్లగాను, త్రాడు
పాముగాను, దారువుపురుషునుగాను, ఎండమావులుఉదకముగాను, ము
త్యపుచిప్పలు వెండిగాను, తోచెడిరీతి చక్కగా పరిశీలించిన భ్రాంతిచేత
గల్పింపబడినవి. అబద్ధములై దోచునట్లు (ప్రత్యగాత్మ) పరబ్రహ్మ
మయ్యును జీవరూపముగా దోచునట్టిది జ్ఞానము తెలిసికొనిన యోగీం
ద్రులకు జీవరూపమైక్యమై పరిపూర్ణస్వరూప పరబ్రహ్మమై ప్రకాశిం
చుచుండును.

క॥ జీవేశ్వరులొకటేయని, భావించిగురూపదేశ బంధురమగుయా।
నావను వహించినిర్గుణ, భావమున భవాబ్ధిదాట భద్రతగల్గున్॥

తా. గురూపదేశమను నావచే నిర్గుణభావమును పొందిన జనన
మరణ ప్రవాహమను సముద్రముదాటుటకు భద్రముగా నిర్గుణభావముం
డుచుండును.

క॥ అంగము జీవునికిరవగు, లింగము జీవాంశమెరుక లెక్కించినచో।
లింగాంగంబులు రెండును, సంగంబగుబయలునందు సమముగనెదలోన్॥

తా. జీవునికీ దేహము యిరవుగానున్నది. లింగముపరమాత్మయే
జీవాంశమెరుకయై యుండుట ధ్యానమున రెండుచేరిపోయి బయలగుట
యే శివజీవులకైక్యంబని మదిలో నెఱుంగనగును.

కందార్థము.

సగుణంబులోన జగములు యగణితముగ బెరుగుచుండు యావరణంబై । సగుణం బమరుటజీవుని దగులును లోకంబులెలమి తలపోయుమయ్యా॥ నిర్గుణచర్య నిలద్రొక్కుమయ్యా॥ యెలమితోడుత నీవు యేకాంతమమరగ తలకొనిపూర్ణమా తావరమందుము తొలుతనేర్చిన విద్య మర్మముతోంగలించుము నిన్ను మరతువు వలివెలుంగున జేరియుండెడి వర్తమానమగోచరంబని తలపోయుమయ్యా॥ నిర్గుణచర్య నిలద్రొక్కుమయ్యా॥

తా. సగుణమందు జీవునికి లోకావరణము దగులుచుండును. నిర్గుణధ్యానమందు పరిపూర్ణమై చంద్రకాంతిలో తన్మయమంది సాక్షాట జీవేశ్వరైక్యము అట్టి యనుభవమును అట్టిదిట్టిదని చెప్పరానిదై యుండునని భావము.

శ్రీ మహాభారతంబున శాంతిపర్వంబున
భీష్ముండు ధర్మరాజుకు జెప్పిన కథాసంగ్రహము.
జాజలి తులాధారుల సంవాదము.

ఓధర్మరాజా! జాజలియనెడు ముని చలించని తపోనిష్టయందు కూర్చొనియుండె అట్లుండగా జాజలి శిరస్సుమీద పిచ్చికలు గూడుపెట్టుకొని వసించుచుండె. కొన్నాళ్లకు ఆడు పిచ్చుక గ్రుడ్లుపెట్టి పిల్లలు చేసె. కుటుంభము వృద్ధియాయె అవి ఆహారార్థము బయిట సంచరించుచు వచ్చుచుండె. అట్టి పిచ్చికల సంతానమునందు ఆజాజలి కృపగలవాడై ఆపిచ్చికల నెల్లగొట్టక తన నెత్తినయుండు గూడును భంగపరచక వర్తించుచుండె. యిట్లుండి తానొకనాడు తనలో తాను యుండునట్టి నియమమును దలంచి తానె మెచ్చుకొనుచు ఆనందంబుగానుండె అట్టి సమయంబున ఆకాశవాణి ఓజాజలి నీలో నియమమును మెచ్చుకొనుచున్నావుగదా, తులా ారుడను కోమటివాడు నీయంతటి వాడగును. గనుకనిన్ను నీవే మెచ్చుకొనరాదని ఆకాశవాణి అద్భుతముగబలికె

ఆపలుకు జాజలి విని భయపడి ఆతులాధారుని చూడదలచె ఆతులా ధారుడు కాశీపట్టణమందున్నాడని మునిల ఆకాశవాణిపలికె అంతట జాజలి మునీశ్వరుండు మాత్సర్యగుణముగలిగి ఆ కాశీపట్టణముజేరి వ్యాపారముజేయుచుండు కోమటియగు తులాధారుని జూచె, ఆతులాదారుడు జాజలిమునీశ్వరునకు నిగుమర్యాదచేసి యిట్లనియె. ఓమహాత్మా! నీశిరస్సునయందు పిచ్చికలుగూడుబెట్టి నివసించి యుండెగా నీవు మనోవికారములేక యెట్లుండితివో నీయట్టి మహిమను వర్ణించుటకు సాధ్యముగాదు. అనుచుండెగా నాజాజలిముని ఆశ్చర్యపడి తులాదారునితో నిట్లనియె. ఓతులాదారుడా నీవు వ్యాపారము జేయుచుండి యేధర్మముచేత నీకిట్టి దివ్యబోధగలిగినదో చెప్పుమని యడుగగా తులాధారుం డిట్లనియె. ఓజాజలిమునీంద్రా నేను పదార్థములనుకొనుచు అమ్ముచు వంచనలేక ప్రవర్తించుచున్నాను. మోసముచేయక వచ్చెడి లాభమును అనుభవించుచుందును. నాకు లాభము సిద్ధించినను సిద్ధించకపోయినను మనోవికారములేక ప్రవర్తించెదను. నామనస్సు మట్టియందును బంగారమందును నిందాస్తుతులు కలుగునప్పుడును సమముగా నుంచుదును. ప్రాణులను కష్టపెట్టుటయును నే నన్నుపొగడుకొనుటయునులేదు. సకల భూతములయందును దయగలిగియుందును. పరులకు భయము కలిగించను. నేనుపరులవలన భయపడక సమర్థుడనై యుండెదను. సాత్వికగుణముచేత మనోయజ్ఞము చేయుచుందును. విషయభోగములును కీర్తియు కలుగవలెనని అపేక్షించక యుందును. యెవరికైనను మేలుచేసిన యడల యింతమేలుచేసితినని బుద్ధిలోదలచకయుందును. నాకుచూచెడి వస్తువును కావలెనని కోరను దేహేంద్రియములు నావని అభిమానము పడను. వస్తువులపై కోరికెనుగాని అవివద్దనిగాని నా మనస్సున యెప్పటికిని భ్రమయుంచను. యీచెప్పినవిషయములన్నియు నిశ్చయము నేను జగత్తును విచిత్రముగా జూచుచుందును. గనుక మనస్సు యేవిషయములలోచిక్కుపర్చుటలేదు. అను తులాదారుడుమాటలువిని జాజలిమునీం

ద్రుండిట్లనియె. ఓతులాదారుడా! యజ్ఞ తపస్సులు పరమధర్మంబులు అని శాస్త్రాగమములలో చెప్పబడియున్నవి అట్టివినీవువొకటైనను జెప్పలేదు. అవియేమనియడుగగామునీంద్రు పకుతులాదారుండిట్లని జెప్పందొడంగె. ఓజాజిలి మునీంద్రా! అహంకారముతో గూడుకొని అపేక్షచేత తపస్సు చేసినయడల నాతపస్సునందు లోభగుణము స్వాభావికమై యుండును. ఫలాపేక్షచేత జేయుచుండెడి యజ్ఞములయందును లోభగుణముకద్దు. అట్టితపోయజ్ఞములు దేవతలు మెచ్చుకొనరు. అట్టితపస్సును యజ్ఞములు చేసినవారలు ఇహాపరలోకములు దిరుగుచుందురు. అట్లు తిరుగుట కీడే యగును మేలులేదు. సర్వదా తృప్తి గలిగియుండెడి జ్ఞానయజ్ఞమువలన దేవతలు తృప్తిజెందుదురు. వారు తృప్తులైన నాశములేదు. ఆనందముగ ల్గును. అని తులాదారుండు చెప్పినవిని జాజిలిమునీంద్రుం డిట్లనియె. ఓతు లాదారుడా! నీవు కర్మము విడుచుటకు కారణము చెప్పుమనగా ఓ బ్రాహ్మణమునీంద్రా! జాజిలీ కర్మములయందాశక్తిగలిగి ధర్మమునకు స్నేహితుడై యున్నను ధర్మఫలముయిష్టములేని నిష్టచేత కర్మఫలము బొందక నిర్మలుడై క్రియాశూన్య రూపమగు (శివజీవైక్య) బ్రహ్మానంద సిద్ధిపొందవచ్చు ఆత్మయనెడి పుణ్యతీర్థమును యెరిగిన పుణ్యాత్ముడు తీర్థయాత్రలు పుణ్యపర్వతములు పుణ్యనదులు తనయందే గలిగియుండును. అట్టి సుజ్ఞాని (జీవేశ్వరైక్యముపొంది) తిరుగా జన్మమునకురాడు. అని చెప్పి నేను పెద్దలవలనవినిన ప్రకారమంతయుజెప్పితి యీమార్గము మంచిదో మంచిదికాదో మనమిద్దరము పెద్దలవల్ల తెల్సుకొని అనుమానము పోగొట్టుకొందము అనిచెప్పి తిరుగాతులాధారుండు జాజిలి మునీంద్రుని తోనిట్లనియె. ఓ మునీంద్రా నీశిరస్సునందు గూడు పెట్టుకొని నివసించియుండెడి పిచ్చికలకు నీవుతండ్రివలె కాపాడుచుంటివిగదా అట్టిపిచ్చికలు యిప్పుడునీవెంటవచ్చి ఆకాశమందున్నవి. ఆపిచ్చికలనుజూచి పిలువము నగాఆపిచ్చికలుదగ్గెరకురాక ఆకాశమందేనిలచియుండి ఆమునీంద్రునితో నిట్లనియె. ఓబ్రాహ్మణుడా! జాజిలీ మేము ధర్మదేవతదెగ్గిరయుండెడి భటు

లము ఆధర్మదేవత పంపించగా నిన్నుపరీక్షించుటకువచ్చి నీమనస్సునందు గూడుపెట్టుకొని నివసించియుంటిమి. మాత్సర్యముగల నీమనస్సునందు విరోధస్వభావము వికారముగల బుద్ధియు పుట్టును. అట్టిదుర్గుణములు హింసించుటకు వారిజూపును. గనుక తపస్సంపన్నులగువారు మాత్సర్య గుణమును విడచినయెడల మేలుగలుగును. మాత్సర్యగుణము ధర్మము నకు హానిదెచ్చును. ధర్మమునశించిన కీడుతోడ్పడును నేర్పరులగువారలు మాత్సర్యమును విడువవలయును. శ్రద్ధతో సాత్వికగుణ మవలంభించిన జ్ఞానముగలిగి శుభము గలిగించును. శ్రద్ధతోచేయని తపోయజ్ఞములు దేవతలు నిరాకరింతురు. శ్రద్ధతోజేసిన నంగీకరింతురు. శ్రద్ధయనెడి ధన సంపద మంచివాక్కుయొక్క మాధుర్యతయు, మంచి మనస్సును కలుగ జేయును. శ్రద్ధ జీవాత్మ పరమాత్మలకు సంయోగమొనరించును. అని పిచ్చికలు చెప్పగా తులాధారుండు జాజిలిమునితో నిట్లనియె.

ఓబ్రాహ్మణుడా! జాజిలిమునీంద్రా? బ్రహ్మగీతలను వాక్యములు గలవు, అవి చెప్పెదవినుము. యజ్ఞము చేయునపుడు శ్రద్ధగలిగియుండి పరిశుద్ధిలేకయున్నను పరిశుద్ధిగలిగి శ్రద్ధలేకయున్నను రెండు సమానమే యగును(శ్రద్ధగలవాడుగొప్పవాండ్రలో శ్రేష్టుడు) అతనియన్నముముఖ్య ముగా భుజించవలెనని సకలదేవతలువినుచుండగా బ్రహ్మజెప్పె మరియు ధనము వడ్డికియిచ్చి ఆధనమును భుజించుచు దానము చేయని లోభియ గువాడుసారహీనుడగును (వేదవేత్తతో) సమానముగాడని దేవతలుజెప్పి రి. అప్పుడు యజ్ఞమందు దానముచేసెడివాడు శ్రేష్టుడని చెప్పిరి. దానగు ణము శ్రద్ధలేనివానికికలుగదు. యిట్లు బ్రహ్మదేవతలకుజెప్పియున్నాడు. కాబట్టి నీవు శ్రద్ధగలిగి నిర్మలుడగు పుణ్యాత్ముండవుగమ్ము. నే జెప్పిన మాటలునమ్ము పాము తనదేహము కుసుమరూపముచేత విడిపించుటకు నేర్చియున్నట్లు శ్రద్ధగలవాడు తనపాపమును విడుచుటకు సమర్థుడగును. గనుక శ్రద్ధధరించినవాడవుగమ్ము ఓమహాత్మా! జాజిలీ శ్రద్ధయను గుణ ముగల మనస్సునందు మాత్సర్యము కుచ్చితగుణములు బుట్టవు అనగా

జాజలి తెలివి దెచ్చుకొని తులాధారునితో నిట్లనియె. నేను మునులవల్ల వేదాంతమార్గము వినియుండుట నామనస్సున మా త్సర్యగుణములు శాంతముకలుగకపోయె యిప్పుడు నీవాక్యములవల్ల తెలియవచ్చినది యిఖ నుశాంతిమరిగియుండెదననగా తులాదారుండు సంతోషించి యిట్లనియె.

ఓ బ్రాహ్మణుడా! జాజలి (మునీంద్ర) తమతమవర్ణాశ్రమ ధర్మములను తగిన కర్మ చేయుచుండిన మేలుకలుగును. కర్మ సన్యాసయోగముచేయుచు శ్రద్ధగలిగియుండవలెను. అనిచెప్పగా (జాజలి) విని సంతోషచిత్తుడై వెళ్లెదనని చెప్పి వెళ్లె. తులాధారుడును తన కులధర్మమగు వర్తకము చేసుకొనుచు యిహపరసౌఖ్యములుబొంది అభివృద్ధిగలిగి తన బ్రహ్మజ్ఞాన గురూక్తిదగిలి జీవబ్రహ్మల (ఐక్యము) శ్రద్ధతో జేసి పరమాత్మ స్వరూప దర్శనమందు నోలలాడుచుండెనని భీష్ముండుజెప్పిన ధర్మరాజువిని సంతోషించె యీజాజలి తులాధారులకథను వినగోరెడి వారలు సదా బ్రహ్మ విజ్ఞాన చిత్పరసాధను వృత్తిలో శ్రద్ధగలిగి సదానందమందుచుండెదరుగాక.

శ్లో॥ జీవన్ముక్తి స్తుతీ ద్వద్వార్థ పూర్వోపాధి గుణాం స్త్యజేత్.।
సచ్చిదాది ధర్మత్వా ద్భజే ద్భ్రమరకీటవత్॥

తా. స్థూల సూక్ష్మాది శరీరములు సత్వాది గుణములును పరిత్యజించిన సుజ్ఞానమే జీవబ్రహ్మలకు ఆనందలీలావిలాసంబగు సంయోగ మందించుచుండు.

కందార్థము.

సకల చరాచరమంతయు ప్రకటితముగ మిధ్య జేసి పదపడినీలో। వికటంబు లేకమెలగుము సకలేశుని గాంచుటదియే సాయుజ్యమగురా॥ గజిబిజిలేని ధ్యేయముగదరా॥ మాయకు వెలియైన మహానియ్య తేజము బాయనిచూట్కిలో బయలందపొందుట। కాయమనియెడుపంజరంబున ఖం బ్రహ్మం పక్షిగన్గొని వాయు వశమగు కుంభకంబున వాలలాడుచు బయలుజేరుట। సాయుజ్యమగురా॥ గజిబిజిలేని ధ్యేయముగదరా॥

తా. చరాచరమంతయు తనలో మఱచి యీశ్వరసంయోగియగుట సాయుజ్యము, దేహపంజరములోనున్న హంసనుకుంభించి తన్మయమందుటే సాయుజ్యముగా నెఱుంగనగును.

శ్రుతి॥ క్రియా నాశాద్భవేత్ చింతానాశో స్మాద్వాసనా క్షయః వాసనాపః క్షయోమోక్ష స్సజీవన్ముక్తి రిష్యతే॥

తా. సకల వ్యాపారములు నశించిన మొదల చింతలేకుండును. చింత లేకుండుటవలన వాసనాత్రయము నశించును. అట్లునశించుటే జీవన్ముక్తి యనఁబడును.

క॥ ఇది శివజీవులకైక్యం, బిది చిత్సునకు సాధనంబు నిహపరమిచ్చున్ ।
గుదురుగ చిత్కళలంటును, పదిలంబుగ శివునియందుపనుపడ జేసున్॥

గీ॥ సర్వగీతార్థ తత్త్వ ప్రసంగమిదియు ।
విన్న వ్రాసిన జదివిన విగతపాప ।
కర్తలై నిత్యమగుముక్తి గాంతురెపుడు ।
రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

ఈ జీవేశ్వర సంయోగ రహస్యమును నిష్కర్షగా మనస్సులో గమనించి సంయోగమంది అఖండానంద సుఖమునందుచుండెదరుగాక.

క॥ ఆనందోజ్వలయున్నని, నేనై సంగతులువిడచి నెగడుచునుందున్ ।
నేనన్నే యెడ నెఱుగక, నేనిన్నెఱుగనిదె ప్రజ్ఞ సలద్రోక్కవలెన్॥

క॥ రాదదికలలోగన్నది, లేదది దృశ్యంబుయొక్క లేనిజగంబుల్ ।
కాదది యెఱిగినబయలై, పోదదిప్రజ్ఞానమయము పొందినతోడన్॥

క॥ బయలందెచావుపుట్టుక, బయలందె పెరిగితఱుగు భావములెల్లన్ ।
బయలందెజగజ్జాలము, బయలునగను నిష్కళంకభావంబెపుడున్॥

ఓం.

శ్రీగణేశాయనమః.

౮. అనుభవసాక్షాత్కారము.

సర్వేశ్వరుని ప్రార్థనము.

క॥ శ్రీశుండాదిగ దేవత, లాశన్ వినుతించు శివు విలాసముమదిలో ।
నాశించిసుధాంబుధిసం, కాశుండగునట్టియభవుఁ గాంచెదనెపుడున్ ॥

శ్రీ వినాయక స్తోత్రము.

క॥ శ్రీకరముగ నిర్విఘ్నము, చేకొనియెద విఘ్నపతిని చింతిలిపిదపన్ ।
ప్రాకటముగ సుజ్ఞానవి, వేకము ప్రచురింపబుద్ధి వితమరినైతిన్ ॥

శ్రీ సరస్వతి స్తోత్రము.

క॥ శ్రీవాణి నజునిరాణిని, వావిరి వాగ్గుంభణంబు వరకవితోక్తుల్ ।
పావీణ్యమూనిబలికెదు, శ్రోవను వసిగొనుటకేను తొలుతనుతింతున్ ॥

క॥ శ్రీమద్దిగంబరేశగురు, స్వామికి వందనముచేసి చర్చితజ్ఞానం ।
బాముష్మిక శివజీవుల, కోమగునైక్యంబుజెప్పి నొలయగజేతున్ ॥

శ్రీ మహాభారతంబునంగల శాంతిపర్వంబున భీష్ముండు ధర్మరాజునకు శుకబ్రహ్మ పుట్టుకను తెలియం జేయుట.

ఓధర్మరాజా! మేరుపర్వతమునందు కర్ణికారమనెడి ఒకవనమున పార్వతీ పరమేశ్వరులు కేళీ విలాసంబుగా ప్రథమగణములతో గూడి యున్నప్పుడు వేదవ్యాసమునీంద్రుండు పుత్రసంతానముకై ఆవనమునకు వెళ్లి యోగబలముచే తపస్సుజేసి శివునిమెప్పించి ప్రత్యక్షమైన శివునికి నమస్కరించి (పృథివి జలమగ్ని వాయురాకాశముల) తో సమానమగుపుత్రుని నాకివ్వమని యడిగెను. అట్లే యిచ్చినానని శివుడు వాగ్దానమొసంగి అదృశ్యుండయ్యె. పిమ్మట వ్యాసుండు అగ్నిహోత్రునికొరకు

అడవిలో పుడకలు జేర్చుకొనుచుండగా (ఘృతాచి) అనునొక అప్సరస్త్రీ వ్యాసునకు కనంబడె. దానిజూచినతోడనే (కామముగలిగె) ఆఘృతాచి వ్యాసులవారి అభిప్రాయమెరింగి కపటముగా (చిలుక) రూపంబై యుండె. ఆ స్త్రీ కనుపడక పోయినప్పుడు ధైర్యముగా విరహముతోనుండి పుడక లు జేర్చుకొనుచుండె నావ్యాసుండు కామవిరహాగ్ని బాధితుండైనందు న ఆమోహపాశంబుచే యింద్రియస్ఖలనమై ఆపుడకలపై జారె అంత టవ్యాసుండు నిర్వికారమగు చిత్తముచే సమిదలుచేర్చి ఆశుకముమీద ఋష్టి యుంచుటవలన వ్యాసునితో సమానుడగు (శుకుండు) ఆసమిధల లో అగ్నిహోత్రునివలె ప్రకాశించుచుండె నంత ఆకాశమున గంగాదే వి స్త్రీరూపధారియైవచ్చి ఆశుకునకు మంగళస్నానము చేయించినతో డనే ఆకాశమునుండి శుకునిముందర కృష్ణాజినమున్ను కట్టియు క్రిందపడె దేవతలు వాద్యములు ప్రయోగించిరి. దేవతాస్త్రీలు సంగీతనృత్యములు జేసిరి. హాశ్చర్యముగా పుష్పవర్షములుగురిసె ఇంద్రాదిదేవతలు అక్క డికివచ్చిరి పార్వతీ పరమేశ్వరులున్ను వచ్చిరి. శుకునకు ఉపనయనము శివుడు చేయించె దేవేంద్రుండు ప్రకాశమానంబగు కమండలం బొసంగె యెప్పటికి నశింపని వస్త్రములు దేవతులొసంగిరి శుకుడుపుట్టినతోడనే వేదంబులు శుకుని బుద్ధియందు ప్రవేసించియుండె ఆశుకుండు బృహస్ప తిని ఆచార్యునిగాగోరె క్రమేణ బృహస్పతి చదివించగా సకలవేదములు తర్కవ్యాకరణాది వేదాంగములు ధర్మశాస్త్రములు రాజనీతి మొదలగు నవి సకలవిద్యలు అభ్యసింపుచు వ్రతచర్యలు నడుపుకొనుచు స్వర్గమం దుండెడి దేవతలు పూజించువాడై ప్రకాశింపుచు (శుకుడు) బాలులతో నాట్లాడుకొనుచు ఆత్మవిచారణ జేయంబూనక స్నేహితులతో నాడు చుండె అట్టి తన కొమారుని వ్యాసమునీంద్రుండుజూచి సాంఖ్యయోగ శాస్త్రములుపదేశించి అహంకారమమకారములంబోగొట్టె గనుక శుకు నకు జ్ఞానోదయమాయె బ్రహ్మచర్య వానప్రస్థ గృహస్థములనెడి మూడా శ్రమములయందు యిష్టములేనివాడై మోక్షమార్గమును దెలుపుమని

వ్యాసులవారినియడిగెను. వ్యాసులవారు ఓ పుత్రా? మోక్షమునెరిగిన విదేహదేశంబున (జనకమహారాజు) గల డతని వద్దికి సేవతివినయ గౌరవములతో వెళ్లి దెల్సుకోవలెననెను. నీవు ఆకాశమార్గమున వెళ్లకూడదు. పాదచారివై మిథిలాపురపట్టణమునకు వెళ్లి మునులచే పొగడబడుచుండు జనకమహారాజునువేడిన నతండు (మోక్షమార్గమును) నీకుమెరింగించగలడు. (ఆ జనకజమహారాజు) దేవతలచేత పొగడంబడువాడగును అని చెప్పి కొమారుని ప్రయాణముచేసె నాశుకుండు మేరుపర్వతము మొదలగు అనేక నదులు వనములు నానావిధ దేశములు దాటి కష్టముతో మిథిలానగరపు ప్రాకార ద్వారప్రదేశముజేరె అచ్చటి ద్వారపాలకులు లోపలికి వెళ్లుటకు అడ్డగించిరి. అడ్డగించినను శాంతచిత్తముతో మాటలాడక నిలచియుండె ఆ ద్వారపాలకులు మౌనముగానుండు శుకులవారి నిజూచి భయకంపితులై జనకమహారాజునకు జెప్పిరి. వారిమాటలు జనకుండు నమ్మక తనమంత్రినిపంపె ఆమంత్రి (నిశ్చలుడై) యుంటజూచి రాజుగారికి దెలిపిన నతండు భక్తివినయములతో సకలమంత్రి పండితులతో తానే నెత్తిమీద నీటిపాత్రనుంచుకొని తెచ్చి శుకులవారినిజూచి అతిప్రీతితోపూజించి భక్తితో తనగృహమునకు పిలుచకపోయి బంగారునవరత్నఖచితమైన పీఠంబున కూర్చుండం బెట్టి తాను మంత్రివర్గరాలందరును నేలగూర్చుండి అప్సరస్త్రీలవంటివేశ్యలు నాటక పాటక శృంగారములతో నాటలాడుచుంట శుకులవారుజూచి చలించకయుండె పిమ్మట అన్నపానములు చక్కగా జరిపించి ఆదినము నాల్గుజాములు శుకులవారివద్దనేయుండిరి మృదుమధుర రసోక్తులచే మాటలాడుచుండిరి. ఆదినమంతా యిట్లుగడపి మరునాడు వుదయమున స్నానసంధ్యా వందనాదులగు కార్యములు తీర్చుకొని జనకమహారాజు అతివినయంబున శుకులవారితో ఓమహాత్మా? మీరు యిక్కడికి రాకారణం బేమియని యడిగె. శుకుండు ఓ మహాత్మా? నా తండ్రియగు వ్యాసులవారు మోక్షమార్గమును మీవద్ద గ్రహించమని, పంపగా వచ్చితిని గాన బ్రాహ్మ

ణుండు చేయదగిన దెద్దియో దేనివలన మోక్షము పొందవచ్చునో తెలుపవేయనగా నాజనకమహారాజు మిక్కిలిసంతోషచిత్తుండై మోక్ష మార్గముపదేశించ దొడంగె నెట్లన. ఓ మహాత్మా? శుకమునీంద్రా? బ్రాహ్మణుండు ఉపనయనము చేసికొని బ్రహ్మచర్యాశ్రమమందుండి వేదాభ్యాసముజేసి వివాహము జేసికొనందగు పిమ్మటసంతానము గలి గినతోడ యజ్ఞముజేసి దేవపిత్రు అతిథుల పూజించి అగ్నిహోత్రము తోగూడా వానప్రస్థాశ్రమమును జరిపి సన్యసించి కాషాయము మొద లగు సన్యాస చిహ్నములు ధరించి అగ్నిహోత్రమును ఆత్మయందే గల్పించుకొని సకల కామక్రోధాదులను విడిచి పరమశాంతుడై బ్రహ్మ జ్ఞానమువలన పరబ్రహ్మ ప్రాప్తిని బొందిన సర్వలోక పూజ్యుండగునని చెప్పగా నాశుకమహామునివిని ఓరాజేంద్రా? జ్ఞానముపుట్టినపైన మూ డాశ్రమములు జరుపవలెనా, బ్రహ్మ తత్త్వజ్ఞానముగలిగినను పై ఆశ్ర ములుజరుపవలెనో జరుపకూడదోయనెడు సంగతి వేదములలోవున్నదో లేదో ఆవిషయములజెప్పి మోక్షమార్గమును దెలిపి నాకు గల సంశయ ములను దీర్చుమని యడుగగా నా జనకమహారాజు శుకమునీంద్రునితో జెప్పందొడంగె. ఓ శుకమునీంద్రా? శాస్త్రముయొక్క అర్థము తెలుసు కొనుట. (పరోక్షజ్ఞానము) అట్టి జ్ఞానమువలన విచారణజేసి బ్రహ్మము నేనేయని యెరుగుట (అపరోక్షజ్ఞానము) ఈ యపరోక్షజ్ఞానమే విజ్ఞానమ నంబడును. యీరెండును మోక్షమునకు సాధనములు యివిగురునివలన సంపాదించుకొని మోక్షమార్గమునుజూచిననాడు సాధనముల విడిపించు కొనును. పూర్వము మునులు లోకము చెడునేతలంపుచే పుణ్యకర్మలు నశించకుండునట్లు నాల్గుఆశ్రమములను దృఢపఱచి యివిచక్కగాపూర్తి ఐతే మోక్షమునకు మార్గమనిచెప్పియున్నారు. ఒకానొక పుణ్యాత్మునకు అనేక జన్మసంస్కారములలో పరిపక్వమైనట్టి పుణ్యాత్మునకు ప్రారంభా శ్రమందే జ్ఞానోదయమగును. సాత్వికగుణనిష్టచే తమోగుణ రజోగుణ ముల స్వాధీనమును మానుకొనవలయును. అట్టి సాత్విక నిష్ఠగలవాడు

ఆత్మస్వరూపమును చూడంగలడు. అట్టితనఆత్మను తానేచూచుటయే మోక్షముపొందుట. ఓశుకుడా? యయాతి వాక్యములుగలవు చెప్పెద వినుము. ఆత్మయందు ప్రకాశమగు జ్యోతియున్నది. (ఆజ్యోతిని) సమాధినిష్ఠుడగు ముని జూపంగలడు. తన వలన పరులకు భయముగలిగించనియోగి మోక్షమును చూడంగలడు. నిరాపేక్షుడైన యోగియగువాడు పరబ్రహ్మముపొందును. మనోవికారములు లేక యుండెడువాడు చూడంగలడు. తాబేలుచందంబున యేసంకటములు వచ్చినను తనలో తానై యుండెడువాడు మోక్షమును బొందం గలడని యయాతి చెప్పియున్నాడు. ఓ శుకమహామునిశ్రేష్టా? ఈ చెప్పబడిన జ్ఞాన వివేకమార్గములన్నియు, నీయందుగలిగియున్నవి మీతండ్రియొక్క కృపవల్ల నాకు సిద్ధించిన జ్ఞానమును నేజెప్పియున్న యీ విషయములకంటె అధికమయిన నివృత్తిపంచక జ్ఞానము నీయందధికముగా వెల్గుచుండుట నేనుగనుచున్నాడను నీకుబాల్యదశయందే సిద్ధించుటచూడగా నీకు జ్ఞానవిజ్ఞానములురెండును, సమగ్రముగా, నుండుటయే మోక్షము నీకుగల దృఢజ్ఞానమువల్ల పరోక్షఅపరోక్షములు యికను అభ్యసింపుము. మరియును నీవు మోక్షమునుపొందుటకు తగినదివ్యజ్ఞానివై యున్నావు. యేవిధమయిన లోపములు నీయందుగానను కాబట్టి సకలసంశయములు, విడిపించుము, నీవుచూచిన స్థానము, శాశ్వతమగు పరమాత్మ పదమగును, ఇట్లు శుకులవారు జనకమహారాజుగారివద్ద మోక్షమార్గమును తెలుసుకొని సంశయములు విడిచి పరమశాంతుడై తనలో తానే చూచుకొనుచు ఆకాశమార్గమందున హిమవత్పర్వతమువద్ద యుండెడి తనతండ్రి వద్దికివెళ్లెను, అక్కడివారందరు సంతోషించిరి. (అట్టి హిమవత్పర్వతంబున) శివుండు ఒంటికాలితో అనేక సంవత్సరములు తపస్సుచేసె, పుత్రసంతానముకొరకు శ్రీకృష్ణుండు తపస్సుచేసె, మరియు కుమారస్వామితపస్సుజేసి అధిక తేజస్సుపొందె, అనేక దేవతలు తపోయాగాదిక్రియలుచేసి మెప్పువడిసిరి. ఆహిమవంతునికూతురగు పార్వతిదేవిని, శివుండు

•వివాహము చేసికొనియె, అట్టి మహాద్భుత క్రియలుగల పర్వతమున వ్యాసమునీంద్రుని ఆశ్రమమున తనరూపము సూర్యునివలె ప్రకాశమై యుండునప్పుడు, తన శిష్యులు చుట్టూ వేదపారాయణులై యుండునప్పుడు శుకులవారు తండ్రిపాదములపై బడి, నమస్కరించినతోడనే వ్యాసమునీంద్రుండు సంతసమంది, దూరదేశముపోయివచ్చిన కొమారుని జూచి, పరమానందంబున జనకమహారాజునకును కొమారునికిని జరిగిన వృత్తాంతంబడిగె. ఆసంగతులు యావత్తును కొడుకువల్ల వినిన పిమ్మట తన శిష్యులతోకూడా వేదములు చదువుచుండునట్లు శుకునకు జెప్పె. అట్లే శుకుండు వేదముచదువుచుండెను. ఒకశిష్యుండు వ్యాసులవారితో ఓ దేవా! శుకుడు మొదలగు మా అయిదుగురికంటే నితరులకు మాతో సమానవిద్యను జెప్పకుండవలెనని మాకు వరంబొసంగ మనగా పక్షపాతములేని వ్యాసమునీంద్రుండు ఓ శిష్యులారా? భక్తిగల బ్రాహ్మణులకు వేదము లన్నియు చెప్పిన యడల నట్టి ఉపాధ్యాయునకు బ్రహ్మలోకము అరిచేత యున్నదనెడి వాక్యము మీరు చదివివినలేదా యనగా వారు నొకరి మొకమొకరు జూచుకొని నవ్వియిట్లనిరి. ఓ దేవా! మాయిష్ట ప్రకారము మీరు ఆవరమివ్వని యెడల యీపర్వతముదిగి మేము వెళ్లము తమ కృపారసమును భూమియందుతిరిగి యజ్ఞములుచేయుంచము అనిరి. అందుకు వ్యాసులవారు మీరు నావద్దికి వచ్చినప్పుడే యీమాట చెప్పకపోతిరి యిప్పుడు మిమ్ములను యిక్కడనుంచి పోనివ్వను మీకు అనేకకోరికెలు గలిగియున్నవి. గాన మీఅభిప్రాయమునకు తగిన వరమడిగితిరి. యిట్టిపోకలు వదలుమనగానే శిష్యులు [illegible] పాదము లమీదంబడిరి. వారినిలేవనెత్తి ఓశిష్యులారా? మీయిష్ట [illegible] కార్యముచేసినను పొరబాటులేక చేయుచుండుమనెను. [illegible] కములయందు మీయిష్టమైన చోటున యుండుడనెను. దేశ [illegible]ములు తిరుగుచు యజ్ఞములుచేయించుచు శిష్యులతో తానుఆశ్రమమందుండునప్పుడు (నారదమహాముని) ఆశ్రమమునకువచ్చి వ్యాసునితో నిట్లనియె.

ఓవ్యాసమునీంద్రా? మీఆశ్రమమునందు (వేదఘోషము) వినబడలేదని యడిగెను. అందుకు శిష్యులు యిక్కడ లేరని చెప్పగా నీకొమారుడు న్ను మీరున్ను వేదము చదువగూడదా యనగా వారిద్దరు వేదములు చదువ నారంభించిరి. ఆఘోషము గొప్ప భయంకరమైదోచె అప్పుడు అధ్యయనముచేయు కాలముకాదని చాలించిరి. అప్పుడు కొట్టుచుండెడు గాలిని శుకుండుజూచి తండ్రితో యీగొప్పగాలి యెక్కడిదని అనగగా వ్యాసుండు చెప్పందొడంగె. ఓ శుకా? యేడుగురు (అదితి దేవికి) పుట్టిన వారు సమాన ప్రపంచ వాయువు దేవులు వారిచేత వర్షము కురియును కురువ కుండుటయును గలుగును. వొకానొకనాడు విష్ణుని శ్వాసము వేగ ముచే ఆయేడు వాయువులు అపరిమితమగు పెనుగాలిపుట్టును అట్టివేగ మైనగాలి పర్వశమం దిప్పుడున్నది. యీగాలిలో చదివిన కీడువచ్చును. అని చెప్పుచుండగా గాలి శాంతించె గనుక వేదముచదువుమని వ్యాసుం సు కుమారునిసనత్కు గంగాస్నానమునకు వెళ్లె. అంతట శుకుండు వేదము చదువుచుండగా నారదమహాముని వచ్చి నీకు మేలు చేసెదనని నీ యిష్టమేదియో చెప్పుమనగా నా శుకుండిట్లనెను. ఓమహాత్మా? మనుష్య లోకంబున మేలు గలిగించు విషయమును చెప్పుమనెను అందుకు నారద మునీంద్రుండు ప్రాచీనము (సనత్కుమారుడు) తనకు చెప్పిన వాక్యములు కొన్ని చెప్పెదవినుమని చెప్పందొడంగె. ఓ శుకమునీంద్రా! తపస్సు కంటెను సాత్వికగుణముకంటెను (జ్ఞానమే) సుఖము అట్టిజ్ఞానమే మోక్షమునిచ్చును. ఆత్మను ధ్యానించవలెను. మనోవికారములడంచవలెను అనగా ఓ నారదమునీంద్రా? మీరు చెప్పెడి వాక్యామృతమువలన నా మనోవ్యాధి నశించి కృతార్థుడనైతిని అట్టి యోగసిద్ధిని పొంది మీయన్నని అనుగ్రహము పొంది సకల సంకల్పమును దిగ్భ్రమింగెదను. అని నమస్కరించి తండ్రివద్దకి వెళ్లి నమస్కరించి తననిశ్చయ తలంపును చెప్పె. నాశుకుని విజ్ఞానమునకు ఆశ్చర్యపడి పరమానందమును బొంది యుండు తండ్రినిజూచి ప్రదక్షిణము తిరిగి వెళ్లుటకు ఉత్సాహముగలిగి

యుండె. అట్టి శుకుని వ్యాసుడుచూచి ఓ పుత్రా? నీవు నానేత్రములకు సంతోషము కలిగించుచుంటివి. అయ్యా మోనెల్లవద్దు నిలువుము అనగా తండ్రియందు స్నేహముంచక సంశయము లేనివాడై నిర్మలబుద్ధితో వెళ్లె. సిద్ధులు యోగాభ్యాసముచేయుటకు దగిన కైలాసపర్వత శిఖరమునకువెళ్లి తూర్పుముఖముగా కూర్చుండి పరమయోగముచేత పాదములు మొదలగు శరీరముయొక్క అవయవములను క్రమక్రమముగా ఆత్మధారణముజేసె. అంతట సూర్యుడుదయించగా కాళ్లు చేతులను విడిచిన తపస్సుచేత సూర్యుని ఆశ్రయించి విషయరహితమగు సర్వాత్మస్వరూపమగు పరబ్రహ్మము స్మరించి శ్రేష్ఠమగు యోగక్రమమునుబొందె అక్కడికి నారదుండురాగా నీకృపవలన యోగసిద్ధిని పొంది మోక్షమునుజూచితి వెళ్లెదనని చెప్పి నిర్మలమగు యోగమహిమవల్ల గరుత్మంతునివలె ఆకాశమున కెగసిపోయె అట్లు పొయ్యెడి శుకునిజూచి సిద్ధసాధ్యులు మునులును జూచి ఆశ్చర్యమునొందిరి. యింత బాల్యదశలో. యీశుకున కిట్టి యోగసిద్ధి పొందెనుగదా యనిరి. యీసంగతి వ్యాసుండువిని శుకుని వెన్నంటిరాగా శుకుండు యోగబలముచే నదృశ్యుండై ఆయరణ్యమందు కనుపడెడి మృగ పక్షి పర్వతాదులంజూచి మీరునాతండ్రియగు వ్యాసమునీంద్రుండు నా పేరుపెట్టి పిలుచునప్పుడు ఓహోయని పలుకవలయును సుమీ. అనగా, అవి అట్లే పలుకుదమని చెప్పినవి అంతట శుకులవారు సత్వరజస్తమోగుణముల మ్రింగి ఉత్తర దిక్కునకు వెళ్లుచుండగా నొకమహాపర్వతముయొక్క రెండుశృంగములు శుకునకు అడ్డపడినవి. శుకుండు యోగబలిమిని వెళ్లుచుండగా అతనిదేహము తగిలి తునకలై విరిగిపోయినవి. అది దేవతలుజూచి పుష్పవర్షము గురిపించిరి. అనేకవిధముల ఆశుకమహామునిని దేవతలుస్తుతించిరి. అట్టి సమయమునందు ఆకాశగంగలో స్నానము చేయుచుండు అప్సర స్త్రీలు దిసమొలలతో స్నానముజేయుచుండిరి. శుకునిజూచి సిగ్గుపడక నిర్వికారులై యుండి కొమారుని కొరకు వ్యాసమునీంద్రుండు తనయోగ

ఓ వ్యాసమునీంద్రా? మీ ఆశ్రమమునందు (వేదఘోషము) వినబడలేదని యడిగెను. అందుకు శిష్యులు యిక్కడ లేరని చెప్పగా నీకొమారుడున్ను మీరున్ను వేదము చదువగూడదా యనగా వారిద్దరు వేదములు చదువ నారంభించిరి. ఆఘోషము గొప్ప భయంకరమైదోచె అప్పుడు అధ్యయనముచేయు కాలముకాదని చాలించిరి. అప్పుడు కొట్టుచుండెడు గాలిని శుకుండుజూచి తండ్రితో యీగొప్పగాలి యెక్కడిదని అనుగగా వ్యాసుండు జెప్పందొడంగె. ఓ శుకా? యేడుగురు (అదితిదేవికి) పుట్టినవారు సమాన ప్రపంచ వాయువు దేవులు వారిచేత వర్షము కురియును కురువకుండుటయును గలుగును. వొకానొకనాడు విష్ణుని శ్వాసము వేగముచే ఆయేడు వాయువులు అపరిమితమగు చెడుగాలిపుట్టును అట్టివేగమైనగాలి పర్వశమం దిప్పుడున్నది. యీగాలిలో చదివిన కీడువచ్చును. అని చెప్పుచుండగా గాలి శాంతించె గనుక వేదముచదువుమని వ్యాసుండు కొమారునకు జెప్పి గంగాస్నానమునకు వెళ్లె. అంతట శుకుండు వేదము చదువుచుండగా నారదమహాముని వచ్చి నీకు మేలు చేసెదనని నీ యిష్టమేదియూ చెప్పుమనగా నాశుకుండిట్లనెను. ఓమహాత్మా?మనుష్య లోకంబున మేలు గలిగించు విషయమును జెప్పుమనెను అందుకు నారద మునీంద్రుండు పూర్వము (సనత్కుమారుడు) తనకుచెప్పిన వాక్యములు కొన్ని చెప్పెదవినుమని చెప్పందొడంగె. ఓ శుకమునీంద్రా! తపస్సుకంటెను సాత్విక గుణముకంటెను (జ్ఞానమే) సుఖము అట్టిజ్ఞానమే మోక్షమునిచ్చును. ఆత్మనుధ్యానించవలెను. మనోవికారములడంచవలెను అనగా ఓ నారదమునీంద్రా ? మీరు చెప్పిన వాక్యామృతమువలన నా మనోవ్యథ నశించి కృతార్థుడనైతిని అట్టి యోగసిద్ధిని పొందియున్నాని అనుగ్రహము పొంది సకల సంకల్పమును దిగ్రమింగెదను. అని నమస్కరించి తండ్రివద్దకువెళ్లి నమస్కరించి తననిశ్చయ తలంపును జెప్పె. నా శుకుని విజ్ఞానమునకు ఆశ్చర్యపడి పరమానందమును బొందియుండు తండ్రినిజూచి ప్రదక్షిణము తిరిగి వెళ్లుటకు ఉత్సాహముగలిగి

యుండె. అట్టి శుకుని వ్యాసుడుచూచి ఓ పుత్రా? నీవు నానేత్రములకు సంతోషము కలిగించుచుంటివి. అయ్యో మోవెళ్లవద్దు నిలువుము అనగా తండ్రియందు స్నేహముంచక సంశయము లేనివాడై నిర్మలబుద్ధితో వెళ్లె. సిద్ధులు యోగాభ్యాసముచేయుటకు దగిన కైలాసపర్వతి శిఖరమునకువెళ్లి తూర్పుముఖముగా కూర్చుండి పరమయోగముచేసి పాదములు మొదలగు శరీరముయొక్క అవయవములను క్రమక్రమముగా ఆత్మధారణముజేసె. అంతట సూర్యుడుదయించగా కాళ్లు చేతులును విడిచిన తపస్సుచేత సూర్యుని ఆశ్రయించి విషయరహితమగు సర్వాత్మస్వరూపమగు పరబ్రహ్మమును స్మరించి శ్రేష్టమగు యోగక్రమమునుబొందె అక్కడికి నారదుండురాగా నీకృపవలన యోగసిద్ధిని పొంది మోక్షమునుజూచితి వెళ్లెదనని చెప్పి నిర్మలమగు యోగమహిమవల్ల గరుత్మంతునివలె ఆకాశమున కెగసిపోయె అట్లుపొయ్యెడి శుకునిజూచి సిద్ధసాధ్యులు మునులును జూచి ఆశ్చర్యమునొందిరి. యింత బాల్యదశలో యీశుకున కిట్టి యోగసిద్ధి పొందెనుగదా యనిరి. యీసంగతి వ్యాసుండువిని శుకుని వెన్నంటిరాగా శుకుండు యోగబలముచే నదృశ్యుండై ఆయరణ్యమందు కనుపడెడి మృగ పక్షి పర్వతాదులంజూచి మీరునాతండ్రియగు వ్యాసమునీంద్రుండు నాపేరుపెట్టి పిలుచునప్పుడు ఓహోయని పలుకవలయును సుమీ. అనగా, అవి అట్లే పలుకుదమని చెప్పినవి అంతట శుకులవారు సత్వరజస్తమోగుణముల గ్రమించి వుత్తర దిక్కునకువెళ్లుచుండగా నొకమహాపర్వతముయొక్క రెండుశృంగములు శుకునకు అడ్డపడినవి. శుకుండు యోగబలిమిని వెళ్లుచుండగా అతనిదేహము తగిలి తునకలై విరిగిపోయినవి. అది దేవతలుజూచి పుష్పవర్షము గురిపించిరి. అనేకవిధముల ఆశుకమహామునిని దేవతలుస్తుతించిరి. అట్టి సమయమునందు ఆకాశగంగలో స్నానము జేయుచుండు అప్సరస్త్రీలు దిసమొలలతో స్నానముజేయుచుండిరి. శుకునిజూచి సిగ్గుపడక నిర్వికారులై యుండి కొమారుని కొరకు వ్యాసమునీంద్రుండు తనయోగ

బలంబున కొమారుని వెదుకుచువచ్చె శుకుండు వాయుమార్గమునదాటి పోయె (సర్వాత్మస్వరూపుడాయె) ఆవ్యాసులవారినిచూచి ఆవస్త్రములులేని అప్సరస్త్రీలు సిగ్గుచేనున్నారని వ్యాసుండు దివ్యదృష్టిచే కనుగొని శుకుని ముక్తదశకు తన అభిమానదశకు సంతోషలజ్జగలవాడై యుండె. ఆపర్వతముమీద నిలిచి ఓశుకుడాయని బిగ్గరఅరచి పిలువగా ఓహోయని మ్రోగెను పర్వతములుబలికె అప్పుడు తనకుమారునిమహిమ తెలియక చింతాక్రాంతుడై యుండె. అప్పుడు దేవతలు మునులు సిద్ధులు గంధర్వులు పరమేశ్వరుండు వేదవ్యాసుని చింతపోగొట్టుటకై దగ్గరకు వచ్చి ప్రాణములు నిచ్చిరిగా నీవు తపస్సువలన నన్ను ప్రసన్నపరచుకొని పంచభూత సమాన బలముగల పుత్రునికోరి పుత్రునిబడసి నాప్రభావము వలనను నీతపోమహిమ వలనను (బ్రహ్మతేజోమయుడై) దేవతలకుసాధ్యముకాని పరమగతినిపొందె. అందుకు నీవుసంతోషించక దుఃఖించుట కారణమేమని యడిగి తిరుగా ఓవ్యాసమునీంద్రా? భూమియు పర్వతసముద్రములు యెంతకాలమువరకు వుండునో అంతకాలమువరకు శుకునికీర్తియు నీకీర్తియు లోకమందు ప్రకాశించుచుండును. అని నిశ్చయించిచెప్పి నీవుపుత్రుని జూడకోరెదవేని శుకుని సమానదేహకాంతి నీసమీప మందెప్పుడునుండును. అట్టిశుకుని దేహచ్ఛాయనుజూచుచుండుము. ఇట్లు నీకువరమిచ్చితినని అనుగ్రహించి ఆవ్యాసమహాముదిని మిక్కిలి సంతోషింపజేసి నేనువెళ్ళెదనని చెప్పి వ్యాసుని తననివాసంబునకుంబంపి పరమశివుండు కైలాసంబునకు వెళ్ళెనని భీష్ములవారు ధర్మరాజునకుం దెలిపిరి గాన యిట్టిశుకమహామునీంద్రుని వృత్తాంతము మహాశ్రేష్టమయినది. ఈయితిహాసము నిర్మలమనస్సుతో చదివినను వినినను ఆయుస్సు ఐశ్వర్యము కీర్తి పుణ్యగతి పొందెదరుగాత.

విదేహ కైవల్యస్థితి.

శివభక్తులకు శివసాలోక్యము, శివసామీప్యము, శివసారూప్యము, శివయోగులకు శివసాయుజ్యము, కలుగును. అట్లే విష్ణుభక్తులకు

విష్ణుసాలోక్య సామీప్య సారూప సాయుజ్యములు గలుగుచుండును.

సత్యసిద్ధికి, సన్యాసయోగసిద్ధికి, శుద్ధసత్వసిద్ధికి, బ్రహ్మచర్య సిద్ధికి, బ్రహ్మలోకము గల్గుచుండును. అర్చిరాదిమార్గమున ముక్తిజెందు వారికి గలుగునట్టి వైకుంఠకైలాసాది బ్రహ్మలోకములు పునరావృత్తి రహితములై పరమానందంబై యుండుటయే మోక్షమనంబడును. అవి యన్నియు కొంచము కొంచము భేదములుండుటంబట్టి శుద్ధముక్తియనం బడవు. బ్రహ్మలోకముననుండు అట్టిముక్తులైనవారలు (బ్రహ్మణాసహ ముక్తి) బ్రహ్మతోగూడా మోక్షముగలుగుచున్నట్లు, అట్టిలోకాది పతియగు బ్రహ్మరూపమునకు విదేహకైవల్యము గలిగినప్పుడు నిర్వికల్ప సిద్ధిగలవారై ముక్తాత్ములందరును పరమామృతాఖ్య ముక్తి భేదబంధ విముక్తులై శుద్ధాద్వైత కేవల సుఖమగ్నులై యుందురని (సిద్ధాంతము) గనుక భగవద్భక్తి పిపీలికామార్గంబైన సగుణోపాసన (సగుణప్రాప్తి) అనంతరము నిర్గుణోపాసనయందు (నిర్గుణప్రాప్తి) యగుచుండు నిట్లు క్రమముక్తి ఫలము వచ్చుచుండును. ఇది భక్తియోగసరణి నిర్వికల్పక యోగసిద్ధులైన కేవలజ్ఞానులకు జీవన్ముక్తి విదేహకైవల్యమే మోక్ష మగుచుండును. అజ్ఞానమే బంధము, తన్నివృత్తే మోక్షమనబడున్. అయితే మోక్షము అభావరూపమగునోయని దలచరాదు. మోక్షముజ్ఞానవిషయతోపలక్షిత బ్రహ్మస్వరూపంబగును (ఓంకార పాదశోజ్ఞాత్వా నకించిదపి చింతయేత్) ఓంకారావయవములు సృష్టిస్థితిసంహార తదభిమాన్యాది బోధకములు, ఓంకారమునకు సర్వవేదవాచకమయిన సగుణబ్రహ్మ వాచ్యార్థము నిర్గుణబ్రహ్మము లక్ష్యార్థము గనుక ఓంకారమొక్కటే (సర్వవేదభూః) అని వేదముల పుట్టుక యనంబడును. (ఓంకారము) మంగళాంతార్థమయినదిగా నెన్నందగును.

శిష్యుని గుణస్థితి.

శ్లో॥ శ్రద్ధావాన్ లభతేజ్ఞానం తత్పరస్సం యతేంద్రియః ।
జ్ఞానలబ్ధ్వా పరాంశాంతి మచిరేణాధిగచ్ఛతి॥

అనగా, యథార్థశ్రద్ధ గురువాక్యమునందు నిశ్చలమగు విశ్వాసము గలిగియుండవలెను. జగదీశ్వరునియందు నిశ్చలమగు భక్తిగలిగి యీశ్వరుడే (పరాగతిః) అని దృఢముగా నిశ్చయముగలిగి యుండవలెను. ఇంద్రియములను జక్కగా స్వాధీనముచేసికొని యుండవలయును. ఇంద్రియ మనంబులు స్వాధీనముచేసికొని యీశ్వరునియందు సదా భక్తిగలవాడై గురుభక్తి గురువాక్యములయం దత్యంతాస్తిక్యము గలవాడయిన శిష్యునకు ఆత్మయందే మహాత్ములు తత్త్వదర్శులై జ్ఞానము దృఢపరుచుచుందురు. అట్టిపుణ్యాత్ముండైన శిష్యునకు జిరకాలము మనన నిదిధ్యాసనములవలన నపరోక్షజ్ఞానము తనంటతానే నాత్మయందు బుట్టుచుండును. అట్టిపరమభక్తునకు ఆత్మస్వరూపము పూర్ణముగా హృదయమందు ప్రకాశించును. అప్పుడు (అహం బ్రహ్మాస్మి) యను యథార్థజ్ఞానము బుట్టి (బ్రహ్మవేత్తయె) (బ్రహ్మవిద్బ్రహ్మైవభవతి) అనునట్లు బ్రహ్మస్వరూపుడే యగుచుండును. అట్టి మహాపురుషుడు శరీరధారిగానుండినను ముక్తుడేయగును (జీవన్ముక్తుడనదగి యుండును) మాయను జయించిన వాడగును. అతడు గుణాతీతుడై వర్తించుచుండును. యిట్లు శ్రీకృష్ణుండు గీతాశాస్త్రమందు అర్జునునకు బోధించియున్నాడు.

(శీతారామాంజనేయమునందు.)

పంచచామరము.

మనంబె స్థూల సూక్ష్మము ల్ప్రమాతృమాన మేయముల్ ।
మనంబె కామ రాగ రోష మత్సరాది వృత్తులు ।
న్మనంబె సర్వ ధర్మము ల్మనంబె బంధమోక్షముల్ ।
మనంబె దృశ్యమంతయున్ గ్రమంబుచే నెఱింగినన్॥

క॥ మాయా ప్రతిబింబంబును
మాయాధిష్టానపరము మాయయుగూడన్ ।
మాయావిద్యైన యీశుడు
మాయికుడగు నతడు బ్రహ్మమయుడై యుండున్॥

మత్తకోకిల. భానుతేజము నాశ్రయించి స్వభావకర్మము లందనీ ।
మానవు ల్విహరించుకై వడి మత్ప్రకాశము నంటిధీ ।
మానసేంద్రియముల్స్వకీయ సమస్తకార్యములందొగిన్ ।
మానకం జరియించు నెందభి మానపూర్వక వృత్తులన్॥

పంచచామరము.

అసంగుడైన బ్రహ్మమం దనాది మాయ లేనిదై ।
ముసుంగుగప్పి నట్లు నిండి మూలకారణాంశమై ।
పొసంగి విశ్వమందు జేరి భూతభాతికాదులై ।
మసంగిబుట్టి జచ్చుచుండు మారులేకనంతటన్॥

పంచచామరము.

చరాచరంబు లంటిమాయ చౌకళించి ప్రాణులన్ ।
ఝరాఝరిన్ జనన మరణ జాడలంద జూపుచున్ ।
తరాతరంబు సాల్వడంగ తాన్కొసంగ దానెమై ।
పరాపరాత్మ నంటనివక బ్రాకుచుండు నంతటన్॥

పంచచామరము.

పురాకృతంబు నంటిమాయ పొసగజేయు వృత్తులన్ ।
నిరాపరాధులై మనంబు నిల్పుభక్తి యుక్తిచే ।
గుహాక్తినంటి బుద్ధినొక్కి గుహారమధ్య జేర్చగా ।
గరిష్ఠమైన ప్రత్యగాత్మ గ్రాలుచుండు నెప్పుడున్॥

పంచచామరము.

వరించి బ్రహ్మ తత్పదంబు వాలుగంటిచూపులో ।
భరించి త్వం పదార్థసాక్ష భావమైక్యసిద్ధిగా ।
స్మరించి ప్రత్యగాత్మనంటి స్వప్రకాశచిత్తుడై ।
చరించు బ్రహ్మవిద్వరుండు జైత్రుడై జగంబులన్॥

పంచచామరము.

సుసంగహృదయ మందిపొంద సూక్ష్మతేజ బ్రహ్మమే ।
ప్రసంగ మంద రాని జిచ్ఛ ప్రత్యగాత్మలోనిదై ।
యొసంగు సూర్య చంద్రవహ్ను లిచ్ఛమీరి నప్పుడా ।
యసంగునందు మాయమాయ నందిపొంది మించిన౯॥

పంచచామరము.

చనువుమీర డెందమందు చందమామకాంతిలో ।
మనోవికారము ల్గ్రసించి మహిత తత్త్వ జ్ఞప్తిచే ।
సనర్ఘ శాంశ స్థైర్యమూని నందిపొంది మించగా ।
సనాతన స్సమన్వితంబు స్వప్రకాశ సిద్ధగుణ౯॥

కందార్ధము.

శ్రీగురువాక్యవిశేషము । చేగాకపరానుభూతి । జెందరుమను జుల్ । యోగములో గురియగుహ్యా । త్యాగమునను కోర్కెమీరి ♦ తమమణచుమయ్యా ♦ నియతాత్ముడై ♦ భ్రమలణచుమయ్యా♦ బ్రామముడిపై జ్ఞప్తి । బూనిగుర్తించెను । విమలనిర్గుణమూని । విజ్ఞాతుండై యుంను । శమదమాదిక గుణకదంబము । శక్యపడగని నిత్యసుఖమున । క్రమముగాతేలాడివలగోని । కౌశలంబగు ధ్యానపరమున ♦ తమమణచుమయ్యా ♦ నియతాత్ముండై ♦ భ్రమలణచుమయ్యా॥

కంధార్ధము.

సూటిగను విశ్వరూపము । నాటినమది నెఱిగిచూట్కి । నామారుతము౯ । మీటుచుకాటుకపత్తుల । మాటుననాశిఖరమెక్కి ♦ మమతవిడద్రొక్కి ♦ దహరాకాశ ♦ క్రమమెఱిగినిక్కి ♦ విమలవిలోకివై । వివరించినిన్నెంచి । సమగురిదాటుట। సంకల్పశూన్యము॥ యమనియమ యోగాదివృత్తుల । యందుజేరక పూర్ణమునగురి । యమల మవ్యయ నిర్వికల్పక । మందిమదిలోనింను ప్రభగని ♦ మమతవిడద్రొక్కి ♦ దహరాకాశ ♦ క్రమమెఱిగినిక్కి॥

ద్విపద.

శ్రీకరనికరమా - చిరజీవముక్తి॥ చేకొనఁగోరుచో - శివపాదభక్తి॥
ప్రాకటంబైయొప్పు - పరమగురూక్తి॥ సోకనాటికి - సూక్ష్మమునుక్తి॥
పూనినవెంటనే - పురికొనియుక్తి! మానకగురుభక్తి - మనిగెనుశక్తి॥
ధ్యానయోగముబూని - దర్శనమందు॥ స్వానుభవంబాయెను - స్వర్గము
నొంది॥ సాధువృత్తినమ్మి - సంధానమూని॥ వేదనేర్పునుటంచు - విను
వకపూని॥ తానగుగురునాజ్ఞ - తగిలిపెట్టెదొ ప్ర॥ జ్ఞానోదయంబుచే- జ్ఞప్తి
కినిరవు॥ సచ్చిత్స్వరూపమును - సాధించవలెను॥ మచ్చికబుషులకు -
మానమేయగును॥ సత్యముబయలని - సన్మార్గమునులు॥ నిత్యనిర్గుణ
మూని - నిలతురుఘనులు॥ పుట్టుచావులులేని - పూర్ణమూహించి॥
గుట్టుచెదరనిపట్టు - గుప్పించిపొంచి॥ నియమాత్మలోబుద్ధి - నిలిపినిశ్చిం
తము॥ నయమాత్మబ్రహ్మమై - యందెనుజపము॥ మనసు మారుతదృష్టి-
మహాతత్త్వజ్ఞప్తి॥ పనువడబ్రహ్మమయి - ప్రబలుటేతృప్తి॥ గురుపాద
భక్తిచే - గుర్తించవలెను॥ స్థిరమార్గమనిదీని - చింతించవలెను॥ తెలియ
బోధించెద - తేటగురూక్తి॥ అలవిగాదనరాదు - అంజకభక్తి॥ పొందిన
మదిలోన - పూజ్యనియెంచి॥ దంధనలస్నయు - తాన్కనమించి॥ మును
కొనిపరమాత్మ - మూలముందలచి॥ కనిగుహ్యనిలద్రొక్కి - కాయమున్మ
రచి॥ సత్యసంస్మరణులై - సంభృతియుపము॥ నిత్యనిర్గుణమెన్ని - నిజ
రూపజపము॥ సద్రూపమునజేర్చి - సమదృష్టినంటె॥ చిద్రూపగమ్యులై -
చిత్పరమంటె॥ భద్రమాషడ్చక్ర - భావముల్ మరిగి॥ ముద్రలుమంత్ర
ముల్ - ముక్కానుబెరిగి॥ బోధించిధీసాక్షి - బొమముడిసొజ్ఞ॥ శోధిం
చిలోమించి - సుస్థిరప్రజ్ఞ॥ సహస్రారమునజేర్చి - సమదృష్టిబూని॥ సిహ
పరవాంచలు - నిరతియుమాని॥ పోరుచునాదంబు - పురికొల్పివినుచు॥
పనిబూనినిశ్శబ్ద - ప్రతిజ్ఞేయుడగుచు॥ బారెనుహంసను - బట్టిరేచించి॥
పూరించికుంభించి- పురికొనిమించి॥ దక్కంగబూనటే- తన్మయజపము॥
నిక్కంబుగానాత్మ - నిదిధ్యానతపము॥ హత్తించి మదిపూర్ణ - హంసై

క్యమూని॥ పొత్తుంయెఱుకను - పోకార్చిపూని॥ తెలియు తెల్వియె తెల్వి తేటమాహంస॥ గలియుటసంయోగ-గమనై క్యమంస॥ నిర్మలనిజరూప-నిర్గుణమొదవు॥ సర్మిలిపరమాత్మ - మయిక్యమేయిరవు॥ ఏపుమీరిన తోడ- ఏకాంతమనియె॥ చూపునకందని చూపనదియె॥ పోహణలన్ని యు- పుయిలోనునచట॥ లాహిరిమించిన-లయమంము నచట॥ నిండినపరిపూర్ణ-నిర్నిద్రబూని॥ పండిపండినతోడ-బయలగుదాని॥ యాదిమధ్యాంతంబు- సందరాదెపుడు॥ ఆదికనాదియై- యనువొందదెపుడు॥ పొందినరిచ్చలో-పురడించు మంము॥ సంసరాదేరికి-నచలమై యుంము॥ పాలునీరునుజేరి- పక్వమైనట్లు॥ మేలుకీలును రెంటు- మెలగియున్నట్లు॥ పదునాలుగులోకముల్- ప్రబలియుంటను॥ యెనురుగానుంముట-యెరుగ రెవ్వరును॥ అజ్ఞానక్రతువుల-కనువొందకుంము॥ సుజ్ఞానబ్రహ్మంబు-సూక్ష్మమైయుంము॥ వాయువశంబున వశముగానదియె॥ బాయనినిష్టలో బయలగునదియె॥ నేత్రోత్సవంబున-నెలకొనబోసు॥ యాత్రలో నైన-యనువొందరాదు॥ దేహముస్మరించిన-దేహికిపెషు॥ మోహముంటక-మురియు లేమోక్షు॥ పదిలమాసుజ్ఞా-పరితత్త్వమందు॥ సుదరికెతో జ్ఞప్తి-కూర్చిపెంపొంది॥ ధ్యానసమాధిలో- తన్మయుండగుచు॥ పూనియుండెడిజ్ఞప్తి - పొందికన్గనుచు॥ చూపులలోమించి- చూచుటమరచి॥ దాపైనయెఱుకను-తగిలితస్మరచి॥ నప్పుడెకైవల్య-మచలభావంబు॥ యెప్పునునస్తోక-ముజ్వలాంశంబు॥ ఏదే దినిజమని- యెరిగించునెఱుక॥ సాధనలోగాని-సమసిపోదెఱుక॥ నాకమునాదమై- యన్నిటనింము॥ జోకితోపరమాత్మ- జ్యోతియైయుంము॥ నానావిధంబుల- నడయామచుంము॥ పూనిస్మరించుట- పూతమగుచుంము॥ జీవాంశపరమయిన - చిద్బ్రహ్మమగును॥ భావాన్వితంబైన- బయలదేయగును॥ సజగింబులుమిథ్య - నిజమచలంబు॥ రాజిల్లుపరమాత్మ-రక్షితవ్యంబు॥ బట్టబయలయినయా - బ్రహ్మంబు నెంచి॥ గుట్టు చెదరనిపట్టు - గుప్పించిమించి॥ పట్టుగాద్వాదశి - పలుకులునమ్మి॥ చిట్టాడి పూర్ణుడై - చింతలుబిమ్మి॥ యుత్తదీబయలనే యుపలంభమంది॥ పొత్తే

మిలేదనే - పొందికన్పొంది॥ యష్టాక్షరంబుల- ననువుగామరిగి॥ నిష్టలో
షోడశి-నిజమూనుటిరిగి॥ విదితయోగాతీత- వేదవేద్యంబు॥ సదయతలో
మించ- సత్యాస్పదంబు॥ యవిరళబ్రహ్మంబు- యచలమాజ్ఞప్తి॥ ప్రవరు
లకందును - ప్రావీణ్యముక్తి॥ యిదియెపోగోప్యంబు - నెరుగరెవ్వరును॥
నీదివ్యబోధచే - నిర్గుణమగును॥ వింతలన్నియునున్న- విద్యోతనక్తి॥ పం
తంబుగానెంచి - పాలించముక్తి॥ సందియమేలేను - సాధనయుక్తి॥ అం
దిపొందెనురీతి- యనుభవముక్తి॥ నునుకొనిహర్షించి- మూలమున్గనుచు॥
పనిబూనివ్రాసితి - పరిత్రాణమనుచు। వినికనియెరుగని- వెడగులకైన॥
కనివినియెరిగిన - గతిముఖ్యమైన॥ శివమొందజేసి- సంసీలులజేయు॥ భవ
హారంబైనట్టి - భవ్యమున్జేయు॥ భావము మించెడి - బ్రహ్మగుహాక్తి॥
సేవజేయకగాని - చిక్కదుయుక్తి॥ ధ్యానించువారికి - దర్పణమిదియె॥
జ్ఞానయోగమునంట - గమకించునిదియె॥ ప్రాలుమాలనిబుద్ధి - పట్టిసా
ధించి॥ గ్రాలుచుండెడియాత్మ- గతిపొందమించి॥ మరిగినతోడనే- మైమ
రపుబుట్టు॥ యెరిగమరిగినతోడ - యేకమైనట్టు॥ సత్యములోనెంచి -
సాధించనగును॥ నిత్యమౌముక్తికి - నొవిదేయగును॥ కల్పనయనిలోన-
గమనించరాదు॥ స్వల్పముగానెంచ- సఖ్యంబుగాదు॥ హరిహరబ్రహ్మల-
కలవిగాదిదియె॥ స్థిరమోక్షసిద్ధికి - శివమొసగునిదియె. పరిపూర్ణమని
దీని - పాలించనగును॥ గురుతరంబుగనాత్మ - గుర్తించవలెను॥ గురుభ
క్తులైముక్తి - గుర్తించపోరి॥ యురకించుటేసాక్షి - యుస్మనిదారి॥ కా
యమున్మరచియా - ఖంబ్రహ్మ దగిలి॥ నాయురారోగ్యులై - యచల
మునుపొంది॥ పరివశ్యులై భువిని - వర్ధిల్లవలెను॥ నిరతిశయానంద - నిజ
తత్త్వమిలను॥ మీరివర్ధిల్లుడు - మినుకుసత్యంబు॥ సతతముజదివిన -
నందర్శనంబు॥ మతిసుఖమోక్షంబు - మననంబుగల్గు॥ నెందాకరవిచం
ద్రు - లెందాకనుదధి॥ నెందాకతారలు - నెందాకపృథివి॥ నెందాకనా
కాశ - మెందాకనదులు॥ నందాకనీకృతి - యవనియందుండి॥ యను
వొందజేయును - నాత్మానురక్తి॥ సౌష్టవగురుభక్తి - సత్యమౌగాత॥

అహం బ్రహ్మాస్మి మంత్రోయం జన్మ పాపం వినాశయేత్ । అహం బ్రహ్మాస్మి మంత్రోయం భేదబుద్ధిం వినాశయేత్ । అహంబ్రహ్మాస్మి మంత్రోయం కోటిదోషం వినాశయేత్ । అహం బ్రహ్మాస్మి మంత్రోయం జ్ఞానానంద ప్రయచ్ఛతి । సర్వమంత్ర సముత్యజ్యః । ఏతన్మంత్రంసమభ్యసేత్ । సద్యోమోక్షమవాప్నోతి నాస్తి సందేహామన్వపి॥

శ్లో॥ యదానందరూపప్రకాశస్వరూపం,నిరస్తప్రపంచంపరిచ్ఛేదశూన్యం। అహంబ్రహ్మవృత్త్యైకగమ్యం, తురీయంపరబ్రహ్మనిత్యంతదేవాహామస్మి॥

అనగా ఏతత్త్వము సుఖాత్మకజ్యోతియై తానైనదో ప్రపంచశలీనమైనదో స్వాతిరిక్త స్వగతభేద రహితమో నేనే పరమాత్మయను మనోవృత్తియొకటిచేతనే తెలియందగినదో అట్టి తురీయ మందు పరబ్రహ్మమే నేనైతినని భావము.

వి. అహమనుపదము లక్ష్యార్థము ఆత్మకేనని చెప్పంబడును. బ్రహ్మము అనుపదముకు తనకుతానే పరిపూర్ణముగానుండు పరమాత్మ లక్ష్యార్థము అట్లు సర్వత్రపరిపూర్ణమైయుండు (పరమాత్మయే) నా దేహమందు జీవసాక్షిగానుండి అహమనితోచుచున్నది గాన (నేనేబ్రహ్మము బ్రహ్మము నేనే) యని అస్మి యనగా నైక్యమును జూపుచున్నదియని యెంచనగు నిది గాక వేదాంత పంచదశిలో (నిర్వికార బ్రహ్మమునకు) నొకదృష్టాంతముగల దెట్లన ఒకనాటకశాలయందు దీపము ప్రకాశము వల్ల (సభవారు నాటకులు) ఆటలు పాటలు (విచిత్రములు) కానంబడుచుండును. (ఆప్రకాశమునట్టుకు నిలిపి) సభనారు వెళ్లినతర్వాత సాక్షిగా ప్రకాశమునట్టుకు న్రుండునట్లు (ఆత్మ సాక్షిగా) జాగ్రత్స్వప్నములకు అహంకారాదులకు (ప్రకాశమానంబై) సాక్షిగానుండును కాబట్టి జీవునకు యేవికారమునుబొందినను సాక్షియగును. పరమాత్మ నిర్వికారుడుగా సాక్షియై యుండునట్లు ఆత్మ దేహమున నిర్వికారము గానే యున్నట్లు గ్రహించనగును.

మత్తకోకిల. ఉత్తమాయులు పోరుజ్ఞానులు సూరికేచరియింతురా।
యెత్తుమీదను భూతగుణములు యేకముగ గావింపుచున్।
సత్తులో సదసత్తుగలియగ సాధనములకు చక్కనై।
పొత్తుబకు బ్రహ్మంబులోపల పూర్ణమై నాయందునే॥

అష్టాక్షరి ఓం నమోనారాయణాయనియును ద్వాదశాక్షరి ఓం నమోభగవతే వాసుదేవాయయనియును సంస్కృతములో నుండెడి (అయం వ్యర్థం బాహ్యాకోపీన భవతి) అనగా (ద్వాదశి మంత్రము) తెనుగున (ఉత్తదీ బట్టబయలు యేమిలేదు) అనిబోధించి స్మరించు చుండమనెదరు. అట్లే పంచదశి సంస్కృతంబుననుండెడి (స్వప్న ప్రతీయమానాని రూపాణి యధాతథా) అనియును తెనుగున (కలదోచిన శరీరములేలాగో అలాగే) యని బోధించి స్మరించు చుండుమనెదరు. అట్లే షోడశాక్షరి సంస్కృతములో (మూలాభావ మిదం జ్ఞాత శరీరం కిమునాస్థిహి) అనగా తెనుగున (మూలములేని గుర్తెరిగే శరీరం యేమి లేదు) అని బోధించి స్మరించుచుండుమనెదరు. వారివారి యిష్టానుసారముగా శిష్యులకుపదేశము చేయుదురు. హంస బీజమంత్రము (ఓం హ్రీం శ్రీం హం సం) అను హంస పంచబీజములను షణ్ముఖముద్రచే ఓంకార ధ్వనివినుచు రేచకపూరక కుంభకములలో నీబీజములను ధ్యానించుట హంసబీజాక్షర యోగముగా దెల్పి ధ్యానించి పరవశులై విదేహముక్తి అనగా పరిపూర్ణానందమును బొందుడని వివిధోపాయంబులచే స్మరింపం జేయుచుందురు. యిందుకు ముఖ్యము మనస్సు బ్రహ్మానందము జెందుటే ముక్తిగా గ్రహించనగును.

౧. ఓం మిత్యేకాక్షరం బ్రహ్మ ౨. సర్వం ఖల్విదం బ్రహ్మ।
౩. ప్రపంచస్వరూపం బ్రహ్మ ౪ సత్యజ్ఞానమనంతం బ్రహ్మ।
౫. ఏకమేవాద్వితీయంబ్రహ్మ ౬. ఏకమేవాతత్పరం బ్రహ్మ।
౭. స్వయంప్రకాశంబ్రహ్మ ౮. అఖండానందాద్వయం బ్రహ్మ।
౯. ఏకోనారాయణః ౧౦. దేవ ఏకోనారాయణః।

౧౧. ప్రజ్ఞానం బ్రహ్మ ౧౨. అహంబ్రహ్మాస్మి।
౧౩. అయమాత్మా బ్రహ్మ ౧౪. తత్త్వమసి॥

యిట్లుఅనేక ప్రమాణములచే నిరూపించెడి పరబ్రహ్మస్వరూప ధ్యానమును సద్గురూపదేశంబున నెరింగి సుజ్ఞానతత్త్వ పూర్ణోదయ మంది మనస్సును బ్రహ్మమునందు లయింపు జేసుకొనుటయే బ్రహ్మానందము మోక్షము విదేహముక్తియని గ్రహించందగు.

చ॥ అగునపరోక్ష మాత్మగతి నంత మెఱింగి గణించువానికిన్।
దిగులెడబాసి ఘనతేజము దెల్విచేగన్న భక్తుడొక్కరుం।
డొగిగనుతన్నుదానెఱిగి మదియుప్పిన దుఃఖనివృత్తియంతదా।
మిగులగ సందియంబుడిగి మేలుగనుంగొని యుంట మోక్షమా॥

కందార్థములు.

ఆధారకమలవాసుని । మేధాత్మునివిఘ్నపతిని । మెఘసువతోడన్ । సాధించితత్పరంబగు । బోధామృతపానమంద ♦ పూజింతు. నిపుడు ♦ నిర్దోషుండై ♦ రాజిల్లునెపుడూ ♦ రాజమార్గమూని । రహీమీరకుంభించి । తేజరిల్లగోరి । తెరబయలుజేసుక । భ్రాజితంబగుబ్రహ్మకళలను । పరివృతంబై ముట్టగోరెను । తేజమునుగమకించిమన్మయ । తెట్టతెరవగునిట్టనిలువున ♦ పూజింతునిపుడు ♦ నిర్దోషుడై ♦ రాజిల్లునెపుడు॥

శివజీవై క్య రహస్యము । భవహరమై వెలయుచుండు । భద్రదమగుచున్ । పవనముతోడ్పడిబుద్ధిని । శివపరమగుబయలజేర్చి ♦ సేవించుచుందు ♦ హృద్వీధిలో భావించుచుందు॥ జీవరత్నంబైన । చిన్మయమూర్తిని । శైవరత్నమునందు । జేర్చిసంభావించు । దోవలోగురిరేచకంబును । దొడరిపూరకమూనితత్త్వమ । భావపరమగు । కుంభకంబున । పట్టువిడకను తన్మయుండై ♦ సేవించుచుందు ♦ హృద్వీధిలో ♦ భావించుచుందు॥

నరజన్మమెత్తినందుకు। గురుశిక్షనుపొందవలెను। కుంభినిలోనరా।
గురి గుర్తులేని వారిల । సరయగలేరెందు పరము ♦ నమ్మునామాట ♦
ఇంగితమెరిగి ♦ పొమ్ముయీబాట ♦ రమ్మురమ్మనినేను । రాకపోకలు
మాన్పు । సొమ్మునీకిచ్చెద । శుద్ధోహమబ్బును । జిమ్ముగుణములు నెంచక
నుమరి । చనకియాత్మను జేరనేర్పుచ । నెమ్మిలోననిదర్శనుండై । నిరుప
మానంద మయమందెదు ♦ నమ్మునామాట ♦ ఇంగితమెరిగి ♦ పొమ్ము
యీభాట॥

ఏవిద్యలెన్ని నేర్చిన। నీవేదాంతాంతమూల। మెఱుగకయున్నా।
కైవల్యమందనేరవు । జీవునకిదెచిత్పరంబు ♦ జెందగనగురా ♦ నిత్యా
నంద ♦ మందునువినరా ♦ సందేహములనెల్ల సాధించిశోధించి। పొందు
పడగతత్వ । స్ఫూరితహృదయుడై । యందు నిందును జూడకనుమరి ।
యవగతుండై యుంచునెమ్మది । నందిచూట్కొని చూపుచెదరక । నంది
తంభగు తన్మయంబును ♦ జెందగనగురా ♦ నిత్యానంద ♦ మందును
వినరా॥

యోగాభ్యాససమాధిని । బాగుగజపముద్రలంది । భద్రాసనుడై । వేగమెగురువరమంత్రము । సాగించుటమననుకుదిరి ♦ సమకొను
నయ్యా ♦ శిక్షితబుద్ధి ♦ తమమణచునయ్యా ♦ నిమిషమాత్రమీవు ।
నిర్గుణజ్ఞప్తిలో । మమకారగమునుద్భ్రంచి । మైమరచినంతట । నమలమ
వ్యయమప్రమేయము । నాది బ్రహ్మానందతాండవ । విమలగోచరకరము
గామది । వెలయుచుండెడి బ్రహ్మభావము ♦ సమకొనునయ్యా ♦ శిక్షిత
బుద్ధి ♦ తమమణచునయ్యా॥

దేవుడువేరేగలఁడను । భావముమదినుంచకీవు । ప్రజ్ఞానిధివై ।
దేవునిగనకుండినయా । జీవునికిజడమువిడదుచెవియొగ్గివినరా ♦ చిత్పర
మందే । రవములోవినరా ♦ భవబంధములనెల్ల । భంగముగావించి ।
గవిసినిశ్శబ్దుండై । కళలంటిగణుతించు । వ్యవహితుండై నాదుబిందువు
వర్ణమనికళలంటిదాటగ । శివసోహం హంసధ్యానము । శ్రీకరంబగు
ప్రణవరవళిని ♦ చెవియొగ్గివినరా ♦ చిత్పరమందే ♦ రవములోవినరా॥

లోపల వెలుపల వెలిగెడు । రూపము నీవనుచు నెఱింగి । రూఢిగ గనియూ । దాపున మాయను ద్రొక్కెడు । చూపున పరిపూర్ణమంది ♦ జూచే దేమన్న ♦ లో చూట్కెలో ♦ తో చే దేమన్నా ♦ యోచనకందని యూహానుమది జేర్చి । తోచితోచనియట్టి । తుర్యాతీతమునందు । నీచ తురీ నిజమెఱుంగక । నిచ్చమెచ్చుచు వదరుచుందురు । వాచకాదుల వల్లగానిది । వాదులకువర్ణింపరానిది ♦ జూచే దేమన్న ♦ లోచూట్కెలో ♦ తో చే దేమన్న॥

సర్వము నీవగుజ్ఞప్తిలో । సర్వమునిరసించిపిదప । సర్వజ్ఞుడవై సర్వమునీలో మఱచిన । నిర్వాణమె బ్రహ్మపదవి ♦ నెఱయుమోరన్నా ♦ అంకించినీలో ♦ గురిదాటుమన్నా ♦ కరమొప్పసహస్రార । కమలకందళి తన । చ్చరితుడైనబ్రహ్మ । సౌహృద్యమునుగోరి । యురముననుగురినిలిపి తన్మయ । మూహాలో నేతలపునిలిపిన । పరమనిర్గుణనిర్వికల్పము । ప్రాకటంబగు బట్టబయలగు ♦ నెఱయుమోరన్నా । అంకించినీలో । గురి దాటుమన్నా॥

కలలోన గనినసంపద । మెళుకువలో గాంచునటర । మేదిని లోన । గలభోగభాగ్యగణములు । జలబుద్బుదములై చెలంగు ♦ హాలిబొందకురా ♦ నిర్గుణమంద ♦ పాలుమాలకురా ♦ వీలుగత్రిపుటిని । వీక్షించి । దాటిన । వాలాయముగబ్రహ్మ । వశవర్తుడై దోచు । కీలు దెలసియుగోలుపోకను । కిట్టిముట్టుచుబ్రహ్మపదవిని । ఫాలతలమున షాంతుపడగను । ప్రవరుడై పరబయలుజేరెదు ♦ హాలిబొందకురా ♦ నిర్గుణ మంద ♦ పాలుమాలకురా॥

కనుమూసి తెరచిజూచిన । కనిగానదు యచలమెవుడు । గలరూపంబై । వినుచుండియువినకుండును । పనుపడపరతత్త్వమదియె । బ్రాకయుందుమురా ♦ చిచ్ఛక్తినంటె ♦ సోకియుందుమురా । యేకమహాతేజము నిరుగొత్తనిర్వాక । చేకొనుమూమింట । చిత్రదీపముమాట్కి । నాకమగు పత[illegible]లోపల । నట్టుబడమది గిట్టిబయలగు । దాకు [illegible] తల్ప

యుండై కానేకావగు నిత్యనిలయము ♦ బ్రాకియందుమురా ♦ చిచ్ఛక్తి నంటి ♦ సోకియుంచుమురా॥

పవనంబాదిగగలయా । నవరణపంచకమునెత్తిగి । సాగించినయా యుపు దెలియుటమార్గము । నవరంధ్రములందుశ్వాస ♦ నవలీలగట్టు ♦ కుంభకమూని ♦ గవిజేరముట్టు । రవిచంద్రమార్గముల్ । రాకపోకలనెన్ని యవలీలరేచించి । యావలపూరించు । భవహారంబగు కుంభకంబున । బ్రహ్మరంధ్రము జేర్చిలక్ష్యము । సవినయంబుగ పాంచభౌతిక । సమ హితంబగు బట్టబయలున । నవలీలగట్టు ♦ కుంభకమూని ♦ గవి జేరముట్టు॥

చదివినచిక్కగుసహార్ణము । ముదమున వదనంగనేల । ముచ్చిలి యుక్తుల్ పదపడినీలోవెలసెను । సదయుని సేవించు ప్రీతి ♦ సమకోను నయ్యా । శివసోహం హం ♦ సమదేనయ్యా ♦ అమలమైనిత్యమై । యాద్యంతశూన్యమై । శమదమాదిగుణ । సాంతిబొందినచోటు । ప్ర ముదితంబగు బట్టబయలది । ప్రకటితైశ్వర్యమచలము । సముగా నా జ్యోతిలోనగు । శాశ్వతముమది నెన్నుచుండిన ♦ సమకొనునయ్యా ♦ శివసోహం హం ♦ సమదేనయ్యా॥

అనయములోననెయుక్తిగ । గనుగవగిలించిలెస్స । గనవశెబ్ర హ్మం । బనుభవ గమ్యుడవీవై । మనుచుంచుము యంతరాత్మ ♦ మన్మ యమూని ♦ నిర్విషయమా ♦ తన్మయమూని । సన్మార్గవృత్తిలో । సా రూప్యమగుగురి । యున్మనిలోజూచి । యున్మత్తుడై యుంచు । చిన్మయా కృతిలోన బ్రహ్మము । చెలగిమించెడు చిత్పరంబున । జన్మదుఃఖ నివార ణంబగు । జైత్రుడై తులకించిలోనోను ♦ మన్మయమూని ♦ నిర్విషయ మా । తన్మయమూని॥

రాగద్వేషకదంబము । వేగమెబొలియించిమించి । వెలయుము మది సం । యోగప్రాభవముక్తిని । భోగములందిచ్చమాను ♦ పుట్టుట ల్సున్నా ♦ యంతకుమున్నె ♦ గిట్టుటల్సున్నా ♦ దిట్టరివై నీవు । దీజత

ప్రపంచములో । పట్టువిడకనాన్న । ప్రత్యక్షమైన్నమ్ము । పుట్టుగిట్టువు లేనిదిదె
ప । పూర్ణతత్త్వ నిరామయంబగు । గురుని తెమలక బట్టబయిటను ।
కొనక । సేవింపబోడరిన ♦ పుట్టుటయ్యన్నా । యంతకుమున్న ।
పుట్టుటయ్యన్నా॥

పరమాత్మానుబయులు । తెలిసి గురుని గోచరాను । తత్త్వజ్ఞ
... నిన్ను జూచి । ఘనమగుసచ్చిత్స్వరూప ♦ గమనమ
... ♦ చిదానంద ♦ మమలము దేరా । గమకింబిహృద్వీథి । గద్దియ
... । పగాలన మాయాలో । నిలిచియున్నది । క్రమమునప్ప
... । కర్మయాత్రలు । కట్టుగుట్టుము ... కుముదబాంధవుకాంతి
... భాస్కర చిత్పరింబగు ♦ గమకమదేరా ♦ చిదానంద ♦
మమలమదేరా॥

వేశ్వరరూపంబులు । భావములో నిలిపెజూచి । పరిచర్యుడవై ।
సేవించు మెప్పు నేన్నుచు ♦ గాంచుచు నమ్ముసుబయులు ♦ గనిమెలంగు
మయ్యా ♦ సంతోషసం ♦ తెసగెలుగు యయ్యా ♦ కనుపాపలెక్కించి ।
కాంతిలోగమకంచి । మనసుమందుమీారు । మాయోర్కని యెఱుకను ।
సనాతనమగుబ్రహ్మాకారలటు । సమరసంబున దాటియవ్వలి । వనితయగు
నాము క్తికాంతెను । వలచియు పరితెంజేసిసాక్ష ♦ గనిమెలంగుమయ్యా ♦
సంతోషసం ♦ తెనగెలుగునయ్యా॥

నూాత్నైన నిజస్వరూపము । పాటించి నిర్మూఢుడగుచు । భావము
నందే । సాటించుచుండు మెప్పుచు । తేటగుపరబయలు జేరి ♦ తెంపుగ
నుండూ ♦ నిత్యానంద ♦ మింపొందుచుండూ ♦ బంపుమాయెఱుకను ।
పరిపూర్ణమంమున । నింపగుచుంచును । నీ తేనుజగములు । యింపుసొం
పుల కియ్యకొనకను । యిష్టసిద్ధిని పొందసిక్కుచు । బెంపుచెందగ పరిథ
విల్లుము । ప్రీతితో పరబయలు దాకెదు ♦ తెంపుగనుండూ ♦ నిత్యా
నంద ♦ మింపొందుచుండూ॥

మొదటనుదోచిన దెఱుకే । తుదజూడగలేనిదెఱుకె । తూాలనిదె

ఱుకే॥ పదపడిపూర్ణస ధిని యిదియదియని భావమునుర ♦ నెంచిన దెఱుకే ♦ మోహాటవి ♦ ద్రుంచిన దెఱుకే । సంచితాదికర్మ । సంగతిములనెల్ల । సంచితముగజూపి। యాడించుచుండును। కొంచమైన నుచాలువిడకను। కు డుచుండెడికల్పితంబుల । నెంచకను బయలంటిసర్వము । నెఱయమర చిన నిత్యసుఖమని । యెంచిన దెఱుకే ♦ మోహాటవి ♦ ద్రుంచిన దెఱుకే॥

ఎఱుకయె । మూడుజగంబులు । యెఱుకయె మరినాదుబిందు । వెఱుకయెకళలున్ । యెఱుకయె జూడంగబ్రహ్మము । నెఱిఁగిన పరిపూర్ణ మందు ♦ యెఱిఁగే దేమన్నా ♦ కుంభకమూని ♦ మఱిగి తేసున్నా ♦ తఱిగొనిదృష్టిలో । తమమువ్యక్తముజేసి । గుఱిదాటి వినువీధి । గుర్తించి మించిన । స్థిరముగా నిస్మరించియుండెను । చిన్మయంబగు పూర్ణమందున నిరుపమంబగు నిర్వికారము । నిత్యసత్య నిరీక్షణంబున ♦ యెఱిగే దేమ న్నా ♦ కుంభకమూని ♦ మఱిగి తేసున్నా॥

కంటికిమింటికిమధ్యను । జంటించియు చూపునిలిపి । జయ లు డవై । యంటుము తన్మయ బ్రహ్మము । వంటరిగా బయలుజేరు ♦ వరుస గన్గొనరా ♦ నిత్యానంద ♦ పరిపూర్ణమదిరా ♦ కనవాలమును బూని । ఖండించి యెఱుకను పరిపూర్తిజెందుట । ప్రత్యక్ష బ్రహ్మము । కొలుచుచుండెడి మనమునందున । కోటిభాస్కర తేజమునుగన్ । చెలు ముచుండగ మన్మయాకృతి । చిదఖండానందపరమగు ♦ వరుస గన్గొ నరా ♦ నిత్యానంద ♦ పరిపూర్ణమదిరా॥

బాయకు శివజీవైక్యము । మాయలటను బ్రహ్మపద । మధుర మనాదుల్ । జేయును మానసుదృష్టిని । మాయలు నియందెబుట్టె ♦ మతిపించునయ్యా ♦ చిచ్ఛక్తివంటి ♦ గురిగాంచుమయ్యా ♦ యురమున గురినిల్పు । యుపమునెమ్మనిలిప । పరమపంచాక్షరి । పఠియించు మ న్వము । దురిత జాలమునెల్ల ద్రుంచును । దురంతరమగు పదవినిచ్చును । వరుసనీవై యుండకోరెడి। పదక మేరికి దక్కరానివి♦ మతిపించునయ్యా ♦ చిచ్ఛక్తివంటి ♦ గురిగాంచుమయ్యా॥

షట్చక్రములై దోచెను। షట్చక్రవు పైమెట్టి। స్వరమన్నుతుండై షడ్భావములందిపాడగ। షట్చిహ్నములణగునచట♦ సందెఱుఁగుమన్న ♦ పొందికమీర ♦ నందుకోరన్నా ♦ సందేహములనెల్ల। సంయోగమున రోసి। బిందుబీజమునందు। బిసివోకయుండుము। యెందుజూచినబ్రహ్మ మయమని। యెన్నుచుండుమఖండతేజము। పొందిపొందకఁ దోచుచుండును। పూరకములో కుంభకంబున ♦ సందెఱుఁగుమన్నా ♦ పొందిక మీర ♦ నందుకోరన్నా॥

ముడివడనారింటికిపై। నడరెనుచక్రంబుజేరి। నాదామృతముఁ। దడియకచవిగొనియాచి। జ్జడముఁ విడనాడిగోరు ♦ జన్మమేసున్నా ♦ తన్మయమందు ♦ మన్మయుడన్నా ♦ జన్మరహితమగు। చిన్మయజ్యోతిని యున్మనిఁజూచి। యున్మత్తుడై యుండు। మన్మయంబగుమానిని సుతుని। మాంకెప్పను మఱిగియుండుట। జన్మదుఃఖనివారణంబది। జగములెల్లను ఖేరివేయుము ♦ జన్మమేసున్నా ♦ తన్మయమందు ♦ ఘన్మయుడన్నా॥

ప్రజ్ఞానమనెసుజ్ఞప్తిని। సుజ్ఞానతపంబుబూని। సూక్ష్మములోనె। యజ్ఞానమడచివిండఁన। జిజ్ఞాససమాధియదియె♦ జితమతివగురా ♦ చిత్పరమందే ♦ గతిబ్రహ్మమగురా ♦ మితిమీరుయెఱుకను। మించనివ్వకనీవు। మతిలోన భ్రాంతిగ। మహాతత్త్వమందుము। యుక్తముగా నాయునికినీవగు। యుక్తిలస్ఫురి యూనిపిమ్మట। పతితపావనబ్రహ్మబయలున। ప్రతిహతుండై ప్రబలుచుండెను ♦ జితమతివగురా ♦ చిత్పరమందే ♦ గతిబ్రహ్మమగురా॥

బ్రహ్మైక్యవాహంబనుచును। బ్రహ్మంబే ననుచు భేద। భావవిగతమా। బ్రహ్మధ్యానము జేయగ। బ్రహ్మాండము మిథ్యయగును ♦ పాటించిగనరా ♦ నిర్గుణమంది ♦ సాటించవలెరా ♦ బూటకములకొగ్గి। బూనినగనలేవు। సూటిదప్పనిచూట్కి। సూక్ష్మములోనెంచు। నాటినష్టదినటనమందుచు। నానుశాదనిమిన్నకుండెను। కోటిభాస్కర కళల

బంచిన । గుట్టునీవై వెలుగుతత్త్వము ♦ పాటించిగనరా ♦ నిర్గుణ మంది ♦ పాటించవలెరా॥

చింతలులేకనుబయలున। సుంతైననుచూట్కనిలిపి। మాత్మాత్ము డవై । కొంతతడవెంచిజూచిన । వింతలుచేటొందుబయలే ♦ విలశితా కాశం ♦ అహామస్మీతి । నిలయప్రకాశం ♦ పలుమారుజ్ఞప్తిలో । ప్రత్య క్షమందెను । తలపుమన్మయమూని । దనరారజేయుము । విలయమగు నజ్ఞానబంధుర । వీక్షకలయికపూర్ణతత్త్వము । నెల వెలుంగున నివ్వటి ల్లెను । నిర్మలంబగు బట్టబయలే ♦ విలశితాకాశం ♦ అహామస్మీతి ♦ నిలయప్రకాశం॥

అయమాత్మాబ్రహ్మంబను । నియమములో చూపునంటి । నిర్గు ణివైనా । భయమొందదు గురురాయుని । దయకును పాత్రుండవీవె ♦ తెలిగొనుమయ్యా ♦ నిర్గుణమూని ♦ గురిగనుమయ్యా ♦ సరిలేకవెలు గొందు । సమదృష్టిబూనుక విరమించకనుజ్ఞప్తి । వెన్నంటిజూడుము । తరముగానిది తత్త్వగోప్యము । తన్మయంబగు బ్రహ్మభావము । పరిణ మించెను బయలులోపల । ప్రబోధితమగు నిర్గుణత్త్వము ♦ తెలిగొను మయ్యా ♦ నిర్గుణమూని ♦ గురిగనుమయ్యా॥

అయమాత్మ బ్రహ్మమైనది । నయముగమదినిలిపిలోన । ననువై యుండక । భయమెల్ల దీరునున్మని । దయగల గురుశక్తిగూడి ♦ దాకు చుండుమురా ♦ హృత్పద్మము ♦ సోకయుండుమురా ♦ రాకపోకలులేక। రంజిల్లుపరమాత్మ । నేకీభావుండవై । యుంపొందుచుండుము। నీకునీవై నిత్యసుఖమున । నిస్తరంగాం బోధికై వడి । సోకిమించెను బయలువం టుము । సారదిబ్రహ్మానందపూర్ణము ♦ దాకుచుండుమురా ♦ హృత్ప ద్మము ♦ సోకియుండుమురా॥

లోపల వెలుపలబయలై । యేపదలను లేకవెలుగు । నచలం బదియై । జూపించిచెప్పరానిది । తాపసగుణ నిత్యసుఖంబు ♦ తలపోయు మయ్యా ♦ హృద్యమువంటిది ♦ కలకొలగుమయ్యా ♦ యిలజనవ్రాధల।

జవముగలపరబయలుదాకిన ♦ మాయలేదన్నా ♦ గుణములడించి ♦ పోయె గదన్నా॥

తనరూపుదోచనప్పుడు । తనకన్యంబై నజగము । తరుచుగదోచుగా । తనరూపుజూచినంతట । తనలోసంరావమణగె ♦ తావే బ్రహ్మమురా ♦ నిర్గుణివైతే ♦ నీవేనిత్యమురా ♦ జీవభావమందు । చిన్మయ జ్యోతిని । సేవించి మించిన । చిన్మాత్రమైదోచు । కేవలంబగు చిత్త శూన్యము । కీలుకొనమది ముట్టినంతట । పావక జ్వాలాంశ కళలటు । ప్రబలి మహదాకాశ మమరెడి ♦ తావే బ్రహ్మమురా ♦ నిర్గుణివైతే ♦ నీవేనిత్యమురా॥

అంతర్లక్ష్యవిధంబున । సంతతమును మనసునిలిపి । సాధించిన చో । వింతలడంగును మానస । మింతింతని జెప్పరాదు ♦ యెంచి చూచుమురా ♦ సమదృష్టిలో ♦ పొంచి గూచుమురా ♦ అంచితముగ నీలో । నంకించి పరదృష్టి । పొంచినిన్గని నీవె । పొంగారుచుండిన। సంచితంబులులేని బయలది । స్వాత్మతన్మయ కలయికంబున । కొంచమైనను కుస్తరింపక । కుంభకములో మననమమరగ ♦ నెంచిచూచుమురా ♦ సమదృష్టిలో ♦ పొంచిగూచుమురా॥

సూటియగు దారిదెలియక । సాటింపను దరముగాదు । సత్యముమదిలో । చొటెరిగి నిలిపినంతట । కోటీశ్వర తేజమదియె ♦ కూటమంచనరా ♦ నిర్గుణమూని ♦ వాటమంచనరా ♦ నాటినచోటెఱిగి। యూనుకాదనకీవు । కోటికిపడిగ త్తి । కుంభించి యుంచుము । ధాటిగను పరబయలుచేరెడి । ధైర్యమును విడనాడ కెప్పుడు । వాటమగు నామగ్న చిత్తమ । వాఙ్మనస గోచరంబదె ♦ కూటమంచనరా ♦ నిర్గుణమూని ♦ వాటమంచనరా॥

అచలంబనగా బ్రహ్మము । యచలంబున మనసులేదు। యమలం బదియే । సుచరిత్రం బగుయుక్తిని । ప్రచురించెను యంతరాత్మ ♦ ఘటగన్గొనరా ♦ నిర్భయలమ్యో ♦ చోటబ్రహ్మమురా ♦ బూటకము

లక్షీవు । బొరయకు మెప్పను । పాటించి నిన్నుంచి । పరతత్త్వమందును । కోటిసూర్యులు కోటిచంద్రులు । కూడి వెలిగెను చిద్ఘనంబది । మిాటి యాపోజ్యోతినంటుక । మిన్నకుండెను నిన్ను దెలసె ♦ ఘాటగిద్గోచరా ♦ నిర్భయులయ్యె ♦ చోటే బ్రహ్మమురా॥

నిద్రను భ్రమ తిగ్గన । తిద్రూపము పరిణమించు । తాలిమి తోనా । చిద్రూపము తలపోయగ మాత్రూపము నిర్గుణంబు ♦ నానాని తగుణము ♦ చిన్మయమంద ♦ బూని తెలిసెను ♦ నేనునీవనకను । నిర్గుణజ్ఞప్తిని । బూని నిర్గుణీలో । పొంగారు చుండుము । తానునేనను తమము రోయుచు । తత్త్వదర్శన మందిపొందుట । మానసాని మహోధ సంబది । మానజప జీవేశ్వరైక్యము ♦ మానిత గుణము ♦ చిన్మయ మంద బూని తేపరము॥

ఉన్న నిరామయతత్త్వము । తెన్న నిహ్వాదయాంతరంగ । తెలివి కిప్పైగా। విన్నదిప్రణవముజ్ఞప్తిని । గన్నద పరిపూర్ణ మనెను♦ ఘన తేజమయ్యా ♦ నిశ్శబ్దము ♦ గని మెలగు మయ్యా ♦ కనిగానని చోటు । గాంచిన తోడ్తోడ । విని కనుటలునున్న । విన్నంది మించిన । మనమున మున గలియనొక్కటను । మార్గమందే మనకనిజగురు । మననమందుట చిత్ప్రకాశము । మహితమగు నాస్వప్రకాశము: ♦ ఘన తేజమయ్యా ♦ నిశ్శబ్దము ♦ గని మెలగుమయ్యా॥

ఇది మోక్ష మార్గ సాధన । విదితంబుగ జెప్పెనాడ । పీనులచవిగాన । జదివిన వ్రాశిన విన్నను । ముదమొప్పను మనమందు♦ ముక్తి జూపించునే ♦ సద్గురుపూజ ♦ భక్తిమెప్పించునే ♦ యుక్తిగ మదిలోని । యూహానురెట్టించె, శక్తిని బుట్టించి సంతుష్టినొందించు। వ్యక్తముమరిగ యుక్తులెల్లను । తత్పరంబగురక్తిలోగురి । ముక్తి తెలివనియూనిజెప్పను । మోక్షమార్గ దురధిగ మంబగు ♦ ముక్తిజూపించునే ♦ సద్గురు పూజ ♦ భక్తిమెప్పించునే॥

కాశియందు శ్రీశంకరాచార్యులవారికిని శివునికినిజరిగిన సంవాదము.

శ్లో॥ కదాచి చ్ఛంకరాచార్యః కాశీం ప్రతి పురీం యయౌ
చండాల రూపిణం దృష్ట్వా గచ్ఛగచ్ఛేతి చాబ్రవీత్॥

తాత్పర్యము॥ పరమ కరుణానిధియు భగవంతుండును అయిన

పరమ శివుడు చండాల వేషధారియై ఒకానొకప్పుడు కాశీపట్టణము వీధి యందు పోవుచుండెను. శంకరాచార్యుల సమీపమునకు రాగా, శంకరాచార్యులవారు ఆచండాల వేషధారియగు పరమశివునింజూచి ఓరీ చండాలుడా దూరముగా అవల తొలగిపొమ్మని చెప్పగా వారితో ఆభగవంతుండు ఇట్లనియె.

శ్లో॥ అన్నమయా దన్నమయ మథవాచైతన్యమేవ చైతన్యాత్ ।
యతివర దూరీకర్తుం వాంఛసి కిం బ్రూహి గచ్ఛగచ్ఛేతి॥

తా॥ ఓయి సన్యాసీ! [శ్రుతి॥ సవా - ఏష - పురుషోన్న - రసమయ - ఇతి॥] అనెడు శ్రుతివాక్యరీతిగా ఈభూలోకమున అన్ని శరీరములున్ను అన్నవికారములని చెప్పబడుచున్నవి. నీ శరీరమెట్లు అన్నవికారమైనదో, అట్లు నాశరీరమున్ను అన్నవికారమైనది, కాబట్టి మన ఇద్దరి శరీరములున్ను ఒకటే విధమైనది. ఇట్లుండగా నీదేహముమాత్రము శుచియైనది, నా దేహము అశుచియైనదా? లేక మన యిద్దరి శరీరములున్ను శుచియైనవని నీవు ఒప్పితివేని నన్ను తొలగిపొమ్మని ఏట్లు తిరస్కరించుచున్నావు? లేదా నాశరీరము అశుచియంటివా, నీశరీరము కూడా అశుచియై యున్నదా? కాబట్టి శరీరమునుబట్టి నన్ను తొలగిపొమ్మని చెప్పుట నీకు ధర్మముకాదు. మనయిద్దరి శరీరములు అశుద్ధములే సుమా! మఱియు [శ్రుతి॥ ఏకో - దేవః - సర్వభూతేషు - గూఢః। సర్వవ్యాపీ - సర్వ - భూతాంతరాత్మా॥] అనెడు శ్రుతివాక్యరీతిగా చైతన్యస్వరూపుడైన ప్రత్యగాత్మ అనెడి పరబ్రహ్మము పిపీలికాది బ్రహ్మదేవునివరకుగల సకల శరీరములందును ఒక్కటే విధముగా సర్వసాక్షిగా వ్యాపించియున్నది. అట్లు సర్వ పరిపూర్ణముగానుండు ఆ పరబ్రహ్మము (అచలమైనది) అందుగా ఒకచోటునుండి మఱియొక చోటునకు తొలగిపోజాలదు. ఓయి సన్యాసీ! అన్నవికారమైన నాశరీరమును తొలగించుటకు గోరుచున్నావా, లేక నాయాత్మ స్వరూపమగు చైతన్యమును తొలగించుటకు గోరుచున్నావా? ఈప్రశ్నలకు తగిన ఉత్తరమును చెప్పుమని యడిగెను. అట్లనగా మనయిద్దఱి శరీరములున్ను ఒక్కటే గాన, నా శరీరమును బట్టి నన్ను తొలగిపొమ్మనుట నీకు యుక్తము కాదు, మఱియు చైతన్యమూ అంతట ఏకరూపమైనదిగాన, నాయా

త్మనుబట్టియైనను నన్నునీవు తొలగిపొమ్మనుటయు నీకు ధర్మముకాదు అనిచెప్పెను.

శ్లో॥ ప్రత్యగ్వస్తుని నిస్తరంగ సహజానందావబోధాంబుధౌ।
విప్రోయం శ్వపచోయమిత్యపి మహాన్కో౽యంవిభేదభ్రమః॥
కింగంగాంబుని బింబితేంబరమణౌ చండాలవీధీపయః పూరే౽
వాంతరమస్తి కాంచనఘటీ మృత్కుంభయో ర్వాంబరే॥

తా॥ ఓయి సన్యాసీ! [శ్రుతి॥ సత్యంజ్ఞాన-మనంతం-బ్రహ్మ॥ ఆనందో-బ్రహ్మేతి-వ్యజానాత్॥] అనెడి శ్రుతివాక్యరీతిని ప్రత్యగాత్మ అనెడి పరబ్రహ్మము (సత్యం) అనగా సదా-నాశరహితమైనది,— (జ్ఞానం) అనగా ప్రజ్ఞాన స్వరూపమైనది,— (అనంతం) అనగా దేశకాల వస్తు పరిచ్ఛేదములు లేనిది,— (ఆనందం) అనగా నిరతిశయ నిర్విషయ సుఖస్వరూపమైనది, సకల దుఃఖరహితమైనది. అలలులేని మహాసముద్రమువలె నిర్వికల్పమై అఖండపరిపూర్ణమైనది అట్టి పరబ్రహ్మమునందు వీడు బ్రాహ్మణుడు వీడు చండాలుడు అనునవి మొదలుగాగల భేదములు ఎక్కడిది. ఏమియు లేదుగదా? మఱియు [శ్రుతి॥ మృత్యోస్స-మృత్యు-మాప్నోతి॥,—॥ యదాహ్యేవై ష ఏతస్మిన్నుదర-మంతరం-కురుతే। అథ-తస్య-భయం-భవతి॥] ఇత్యాది శ్రుతివాక్యరీతిగా అట్టి అఖండ పరిపూర్ణ పరబ్రహ్మమునందు ఎవడు భేదమును భావించుచున్నాడో వాడు మృత్యురూపమగు జనన మరణ దుఃఖ సంసార సాగరంబున మునిగి దుఃఖించుచుండును. ఎన్నటికిని ముక్తిజెందడుసుమా! మరియు [శ్రుతి॥ ఏకఏవహి-భూతాత్మా-భూతేభూతేవ్యవస్థితః। ఏకధా బహుధాచైవ దృశ్యతే జలచంద్రవత్॥] అనెడి శ్రుతివాక్యరీతిగా సర్వభూతములయందు వ్యాపించియుండు పరబ్రహ్మమగు ఆత్మయేకమైనను, ఒక్కచంద్రుడే నీళ్ళకుండలందు ప్రతిఫలించి అనేక జీవములుగా తోచుచున్నాడుసుమీ! మరియు గంగానదీ జలమునందు ప్రతిబింబించిన సూర్యునకున్ను చండాలునియింటి నీళ్ళ

కుండలో ప్రతిఫలించిన సూర్యునికిన్ని ఈ రెంటికిన్ని భేదములేనట్లు, నీ యంతఃకరణము నందలి ప్రతిబింబమగు జీవునికిన్ని కొంచెమైనను భేదము లేదు సుమా! ఒకవేళ నీయంతఃకరణము శుద్ధమైనది, నాయంతఃకరణము అశుద్ధమైనదిగాన, నీవు శ్రేష్ఠుడవనియును నేను అధముడననియును తలంచితివేని, జలముయొక్క శుద్ధాశుద్ధములు అందు ప్రతిఫలించిన సూర్యునికి లేనట్లు, అంతఃకరణ ధర్మములగు శుద్ధాశుద్ధములు ఆయంతఃకరణమునందలి ప్రతిబింబములగు నీజీవునికిని నాజీవునికిని లేదుగాన, మనయిద్దఱి జీవులకును భేదములేదు సుమా! మఱియు శుద్ధమగు గోమయమును అశుద్ధమగు మార్జాల మలమును, ఈ రెండును మలము వినా వేరుగానట్లు, శుద్ధాంతఃకరణమున్ను అశుద్ధాంతఃకరణమున్ను ఈ రెండును హేయమగు ఒక్క మాయా కార్యములేగాని, వేరుగాదు సుమా! కాబట్టి మనయిద్దఱి అంతఃకరణములకును భేదములేదు సుమా! మఱియు [శ్రుతి॥ యథా ఘటయోగేన - సురాగంధేన - లిప్యతే। తథాత్మోపాధి యోగేన - తద్ధర్మైర్నైవ - లిప్యతే॥] అనెడి శ్రుతివాక్యరీతిగా పన్నీరుపోసియుండు వెండిచెంబులోను, కల్లుపోసియుండు మట్టికుండలోను వ్యాపించియుండు ఆకాశమునకు ఆ రెండు కుండలయొక్క సుగంధ దుర్గంధములు అంటక ఆయాకాశము అసంగముగా నుండునట్లు నీశరీరమునందును నాశరీరమునందును వ్యాపించియుండు ఆత్మ— [శ్రుతి॥ ఆకాశవత్సర్వ - గతశ్చ - నిత్యః॥] అను శ్రుతిరీతిగా ఆకాశమురీతిగా అసంగుడుగాన, మనయిద్దఱి శరీర సంబంధములగు గుణదోషములు ఆయాత్మను కొంచమైనను అంటజాలవు. కాబట్టి మనయిద్దఱియొక్క ఆత్మస్వరూపములకు కొంచెమైనను భేదములేదు సుమా! మఱియు వెండికుండయు మట్టికుండయు ఈ రెండున్ను ఒక్క పృథివీభూతమేగాని వేరుగానట్లు, మనయిరువురి దేహములున్ను పంచభూతమయమైనదియు అన్నవికారమైనదియుగాని, వేరుగాదు సుమా! [శ్రుతి॥ జాతం - వ్యాప్త - మిదం దేహం - మాతాపితృ - మలాత్మకం। సుఖదుః

ఖాల - యామేధ్యం - స్పృష్ట్వా - స్నానం - విధీయతే॥ ధాతుబద్ధం - మహారోగం పాపమందిర - మధ్రువం । వికారాకార- వి స్తీర్ణం- స్పృష్ట్వా స్నానం - విధీయతే॥ నవద్వార - మలస్రావం- సదాకాలే- స్వభావజం। దుర్గంధం - దుర్మలోపేతం - స్పృష్ట్వా - స్నానం - విధీయతే॥] అనెడి మైత్రేయోపనిషత్తురీతిగా ఓయి సన్యాసీ! మనయిద్దఱి దేహములున్ను జననమరణాది షడ్భావవికారములుగలవి, తల్లిదండ్రులశుక్లశోణితముల నెడు మలములవలన గలిగినది, సుఖదుఃఖములకు ఆలయమైనది, అశుద్ధమైనది,—— సప్తధాతుమయమైనది, - మహారోగములకు ఉనికిపట్టుగానున్నది, పాపములకు పుట్టినిల్లుగా ను న్నది, అశాశ్వతమైనది, వికారరూపమునుగలది, సదా నవరంధ్రములయందును మలము కాఱుచుండు స్వభావముగలది, సదా దుర్గంధమైనది, దుర్మలముతో గూడియుండు నట్టిది, ఇట్టి దేహమే చండాల స్వరూపమై ది, దీనిని అంటరాదు, అంటినయెడల స్నానము చేయవలయునుగా, , మనయిరువురి దేహములున్ను చండాలస్వరూపమే గుటవలన నీకును నాకును ఎంతమాత్రమున్ను దములేదు. మఱియు [శ్రుతి॥ నచర్మణో - నరక్తస్య - నమాంసస్య- నచాస్థినః । నజాతి - రాత్మనో - జాతిర్వ్యవహార - ప్రకల్పితా॥] అనెడు నిరాలంబోపనిషత్తురీతిని చర్మము రక్తము మాంసము ఎముకలు మొదలగువానికిన్ని జాతియనునది లేదు, పరబ్రహ్మమగు ఆత్మకున్ను జాతిలేదు, మఱియు పరబ్రహ్మప్రతిబింబమగు జీవునికిన్ని జాతిలేదు, జాతియనునది వ్యవహార కల్పితమేగాని, వాస్తవముగాదు, సుమా! నన్ను ఓరీ చండాలుడా దూరముగా తొలగిపొమ్ము అనిమెట్లు చెప్పితివి, అయ్యో! నీవు వేదవేదాంతములు తెలిసిన బ్రహ్మజ్ఞానివిగా నుండియు నీకు ఈభ్రాంతి గలుగవచ్చునా? నిప్పునకు చెదుళ్లు అంటనట్లు బ్రహ్మజ్ఞానియగు నీకు ఇట్టి భేదభ్రాంతి గలుగరాదు సుమా! అనియిట్లు చండాల వేషధారియగు పరమశివుడు అభేదజ్ఞానమార్గము బోధించి అదృశ్యుండాయెను. తదనంతరము శ్రీశంకరాచార్యస్వాములవారు అట్లుచండాలవేషముతో

వచ్చినది భగవంతుడని తెలిసి అతనింగాంచక దుఃఖించి అయ్యో నేను సన్యాసిని నేను బ్రాహ్మణుడను అనెడి వర్ణాశ్రమాభిమానమున్ను భేదజ్ఞానమున్ను నాకుగలిగియున్నందు వలనగదా భగవంతుడు ఇట్లు చండాల వేషముతోవచ్చి నాకుబుద్ధిచెప్పి భేదజ్ఞానమునున్ను అభిమానమునున్ను తొలగించి పోయెను, అనియిట్లు భగవంతుండగు పరమ శివుని పలుదెఱంగుల స్తోత్రముచేసి అదిమొదలు తాను వర్ణాశ్రమాది అభిమానములు లేనివారై (సర్వం - ఖల్విదం - బ్రహ్మ॥) అను శ్రుతిరీతిగా సర్వమును బ్రహ్మముగా భావించుచు ముముక్షువులకు యోగాది సాధనములు లేకనే వర్ణాశ్రమాది అభిమానములు లేనివారగుచు బ్రహ్మైక్యభావము గలిగి సదాఆత్మానుసంధానమునుచేసి ముక్తిపొందుటకుగాను, ఇకమీద చెప్పబోవు అయిదుశ్లోకములచేత తమస్వానుభవమును అందఱకిని బయలుపఱచుచున్నారు. ఎట్లనగా.

శ్లో॥ జాగ్రత్స్వప్న సుషుప్తిషు స్ఫుటతరా యా సంవిదుజ్జృంభతే।
యాబ్రహ్మాది పిపీలికాంత తనుషు ప్రోతా జగత్సాక్షిణీ।
సైవాహం నచదృశ్య వస్త్వితిదృఢప్రజ్ఞాపి యస్యాస్తిచేత్।
చండాలోస్తు సతు ద్విజోస్తు గురురిత్యేషా మనీషామమ॥

తా॥ జాగ్రత్స్వప్న సుషుప్తులందు ఏ జ్ఞానస్వరూపమగు ఆత్మ స్పష్టముగా ప్రకాశించుచున్నదో, పిపీలికాది బ్రహ్మపర్యంతము సకల చరాచర శరీరములందు ఎదవ్యాపించి సర్వజగత్తునకు సాక్షిగానున్నదో, అట్టి జ్ఞానస్వరూపమైన ఆత్మయే నేనుగాని, దేహేంద్రియాది దృశ్యములు నేనుగానని దృఢజ్ఞానము ఎవనికి గలదో, వాడు మాలవాడైనను లేక బ్రాహ్మణుడైనను అతడే నాకు సద్గురుండు!

శ్లో॥ బ్రహ్మైవాహ మిదం జగచ్చ సకల చిన్మాత్ర విస్తారితం।
సర్వం చైతదవిద్యయా త్రిగుణయా శేషమ్మయా కల్పితం।
ఇత్థం యస్య దృఢామతి స్సుఖతరే నిత్యేపరే నిర్మలే।
చండాలోస్తు సతు ద్విజోస్తు గురురిత్యేషా మనీషామమ॥

తా॥ ఎవడైతే సచ్చిదానంద నిత్యనిర్మల పరబ్రహ్మమగు ఆత్మయే నేనని భావించి, దృశ్యమైన ఈజీవేశ్వరాది భేద ప్రపంచమును మాయాకల్పిత మనియు మిథ్యాస్వరూపమనియు తలంచు చున్నాడో వాడు మాలవాడైనను, బ్రాహ్మణుడైనను అతడే నాకుసద్గురుడు.

శ్లో॥ శశ్వన్నశ్వర మేవ విశ్వ మఖిలం నిశ్చిత్య వాచాగురో।
ర్నిత్యం బ్రహ్మనిరంతరం విమృశతా నిర్వ్యాజ శాంతాత్మనా।
భూతం భావిచ దుష్కృతం ప్రదహతా సంవిన్మయే పావకే।
ప్రారబ్ధాయ సమర్పితం స్వవపు రిత్యేషా మనీషామమ॥

తా॥ ఈ సకల ప్రపంచము మాటిమాటికి అనిత్యమైనదని గురువాక్యముచేత నిశ్చయించుకొని, సదా బ్రహ్మవిచారణ చేయుటచేత శుద్ధశాంత మనస్సుగల బ్రహ్మజ్ఞానియొక్క ఆగామిసంచిత కర్మలు జ్ఞానాగ్నిచే నశించును, ప్రారబ్ధకర్మమాత్రము బ్రహ్మజ్ఞాని తానుఅనుభవించుటవల్లనే నశించును.

శ్లో॥ యాతిర్యఙ్నర దేవతాభి రహమిత్యంత స్ఫుటాగృహ్యతే।
యద్భాసా హృదయాక్ష దేహవిషయా భాంతిస్వతో చేతనాః।
తాంభాస్యైః పిహితార్కమండలనిభాంస్ఫూర్తింసదాభావయన్।
యోగీ నిర్వృతమానసోహి గురురిత్యేషా మనీషామమ॥

తా॥ సకలజంతువుల అంతఃకరణ అధిష్ఠానముగానుండుచు నేను నేను అని తోచుచుండునట్టియు, సకలేంద్రియములను దానిదాని వ్యాపారములు చేయించునట్టియు జ్ఞానస్వరూపమగుఆత్మను ఎవడు స్వయం ప్రకాశమాన పరంజ్యోతి స్వరూపముగా భావించి తదేక ధ్యానముగానుండుచు అందువలనగలిగిన బ్రహ్మానందసుఖమును పొందియున్నాడో, అట్టివాడే నాగురువు.

శ్లో॥ యత్సౌఖ్యాంబుధి లేశలేశత ఇమే శక్రాదయో నిర్వృతా।
యచ్చిత్తే నితరాం ప్రశాంత కలనే లబ్ధ్వా మునిర్నిర్వృతః।
యస్మిన్ నిత్యసుఖాంబుధౌ గళితధీర్ బ్రహ్మైవ నబ్రహ్మవిత్।
యఃకశ్చిత్ససురేంద్ర వందితపదో నూనం మనీషామమ॥

తా॥ ఇంద్రాది దేవతలు పరబ్రహ్మముయొక్క సుఖలేశమును పొందుచు తృప్తులగుచున్నారు. అయితే సంకల్పరహితమైన శుద్ధమనస్సునందు బ్రహ్మసుఖమును బొందిన (ముని) అనగా మననశీలుడు అగు జ్ఞాని నిరతిశయ నిర్విషయ నిత్యసుఖ సముద్రమునందు మునిగిన మనస్సుగలవాడై ఇంద్రాది దేవతలచేత నమస్కరింపదగిన పాదములుగల వాడగుచున్నాడు. ఇదే నానిశ్చయమైన అభిప్రాయము.

—— వే దాం త కృ తు లు. ——

పంచరత్నములు.

మధ్యమావతి రాగం - ఆదితాళం.

౧. జన్మాకర్మము । దొలగునన్నా । ఈనిర్గుణబోధ । జంఝూట । ములను । ద్రుంచునన్నా । జన్మరహితమగు । జాడగనుంగొని । చిన్మయజ్ఞప్తిలో । చిక్కశలంటిన. జన్మా.

౨. గురుమూల । ధనముగనుమో యన్న । గుర్తించి । మదిలో । గుణరహిత । సిద్ధి । బొందు । మన్న । గురు । డతివేగమె । గొనబగుయుక్తిచె । పరమిదొ । స్థిరమని । పట్టి । జూపెను. జన్మా.

౩. తనరేడి । తెల్వి । గనుమో । యన్న । గుర్తించి । లోనె । దనరుట । ముక్తిరెవగు । నన్న । తనలో । తానగు । తత్పద । మానుచు । తన్మయబ్రహ్మము । దాకెను । ఆచిచ్ఛలో. జన్మా.

౪. కానానిబయలు । గనుమో । యన్న । కంథనముచాచ్చి । కనుబాటు । నిల్పి । గనవలె । నన్నా । కానరానిదది । కంటికిమింటికి । బూనెనుజ్ఞప్తిని । పురికొనుచుండిన. జన్మా.

౫. ప్రాగ్భారమైన । తపమగునన్నా । ప్రాదుర్భవించి । ప్రతిజ్ఞేయ । మంద । జేయునన్న । ప్రాగ్భరితంబుగ । బయలును । లోనై । దిగ్భ్రమలెల్లను । దిటవుగమించిన. జన్మా.

౬. చిరజీవ । ముక్తిగనుమో । యన్న । చిచ్ఛక్తినంటి । చిన్మయ । తేజమంటు । మన్న । చిరమతిహంసను । చిత్ప్రకాశమున । నరసింహార్చితు । నయించి । పొందిన. జన్మా.

భేహాగ్ రాగం - ఆదితాళం.

౧. మాయ । మాయమా । మార్గము । దెలిపెద । నిజ । మార్గము ।
దెలిపెద । మాయకు । వెలియై మనుమన్నా. మాయ.
౨. దేహా । మనిత్యము । దేహికి । బంధము। నిజ । దేహికి । బంధము ।
సోహంబగుగురి । సారుమన్నా. మాయ.
౩. భాగ్య । చింతలు । భార్యా । భర్తలు । నిజ । భార్యా । భర్తల ।
యోగ్యభ్రమలని । యెంచుగన్నా. మాయ.
౪. చూపగు । వెలిలో । చూపును । చెదరక । నిజ । చూపును । చె
దరక । చూచుట । భద్రము । చూడన్నా. మాయ.
౫. నిత్య । నిరామయ । నిర్భయ । లగుమది । నిజ । నిర్భయ । లగు
మది । నిత్యవినోదము । నీవన్న. మాయ.
౬. అకార । మనలము । ఉకార । ప్రాణము । నిజ । ఉకార । ప్రాణ
ము । మకార । మోక్షము । మనుమన్నా. మాయ.
౭. గురిలో । గురిగని । గుణముల । నెంచక । నిజ । గుణముల । నెం
చక। మెరయుట । బ్రహ్మము । మేలన్న. మాయ.
౮. నరసింహార్చితు । నైష్ఠిక । యోగము । నిజ । నైష్ఠిక । యో
గము । పరమసువేద్యము । బాగన్నా. మాయ.

పున్నాగవరాళి - రాగం - అటతాళం.

౧. ప్రజ్ఞానము । బ్రహ్మము । ప్రకాశమా । సుజ్ఞానము । బ్రహ్మము ।
అజ్ఞానాంధకా । రాంభోధి । దాటెదు । సౌజ్ఞ దెల్పు । గురుడే ।
సంకీర్ణ । బ్రహ్మము. ప్రజ్ఞా.
౨. ఆత్మ । తేజము । బ్రహ్మము । ఆత్మాకాశ । మంటియుండును। బ్ర
హ్మము । ఆత్మ । తన్మయమందు । అనురక్తి । మీర । చిదాత్మై
క్య । మొనరించు । నద్వైత । బ్రహ్మము. ప్రజ్ఞా.
౩. నిరామయ। బ్రహ్మము । నితాంతమా।నిశ్శ్రేయ। మగుబ్రహ్మము।
నిర్వాణ । జ్ఞప్తిలో । నిట్రించి । తన్మరచి । నిశ్శబ్దమైయుండు ।
నిష్కళ బ్రహ్మము. ప్రజ్ఞా.

౪. సోహంభావ । బ్రహ్మమును । శుద్ధాత్మలో । సోమించు । శశిబ్రహ్మ
ము । సోహం । సత్యజ్ఞాన । సుషిర । మధ్యమునందు । సూహాతత్ప
రమంటు । పోహణ । బ్రహ్మము. ప్రజ్ఞా.

౫. నీనామది । బ్రహ్మము । నికాశమా । నిర్వికల్ప । బ్రహ్మము ।
నీనాయను । జ్ఞప్తి । నిర్జించిలోమించి । ధ్యానసనిర్గుణ । నిధి । ధ్యాన ।
చిద్బ్రహ్మము. ప్రజ్ఞా.

౬. నాదాతీత । బ్రహ్మము । నైసర్గిక । నాద పరబ్రహ్మము । నాదాంత
గ్గత । మందు । నరసింహమూర్తిక । నాద్యవిద్యాదిపర । మానం
దబ్రహ్మము. ప్రజ్ఞా.

ఝుంఝూటి రాగం - జుల్వ తాళం.

౧. మానసమున । మాటుమణిగె । మానము నిజమాయరా । పూనిగ
నుట । పూర్ణపదవి । పునర్భవ । వినాశమదియె. మా.

౨. తారకమును । సాంఖ్యమెత్తిగి । దారిలో । నినుజూడరా । తారకాని
మద । తావరమును । దాటగినుట । తత్త్వమదియె. మా.

౩. దేహమునను । దిటపుగాను దేహిని । గనుచుండరా । సోహమనుచు ।
సారగినపుడె । సామ్మసిల్లు । పూర్ణమదియె. మా.

౪. మాయవగిలి । మాయవదలి । మననమందె । జూడరా । మాయజగ
ము । మరచినపుడె । మానరాని । మానమదియె. మా.

౫. సూటెగగురు । సూక్ష్మమెత్తి । సుషిరమధ్య । జూడరా । సూటివ
దలి । చూచునెదయు । చూడరాని । చోద్యమదియె. మా.

౬. వేమకల । వేద్యమగును । వినుమిక । నినుజూడరా । వేడిమిగను ।
విబుధులెంచు । విద్యమైన । విభవ । మదియె. మా.

౭. భావమునను । బాసటగును । పాటవముగ । జూడరా । భావమమ
రు । బట్టబయలు । భవవినాశ । బ్రహ్మమదియె. మా.

౮. సేవ్యనివర । సింహ్మహృదా । నీనునిశివు । జూడరా । సేవితమది ।
చెలగినంత । చిత్ప్రకాశ । లింగమదియె. మానస.

బిలహరిరాగం - అటతాళం.

౧. అంతర్యామిని । గూడర ॥ అంతేవాసి ॥ చింతలన్నియు । వీడర ।
అంతరాళము । లోనుగా । నాదిదైవము । తానుగా । సంతగీతు
ము । నిండివెలయును । నాదిజాతిక । జ్ఞప్తిలో ౦లి. అంతర్యామి.

౨. నిత్యనిర్గుణ । భావము ॥ అంతేవాసి । నిగమార్థ । పరిపూర్ణము ।
నిత్య నిర్మల । ధ్యానమూ । నిన్ను మరచెను । జ్ఞానము । సన్యాసేవ ।
సమీక్షణంబున । సదయహృదయ । సమాగితుండై . యంతర్యామి.

3. గురుడే । పరబ్రహ్మము ॥ అంతేవాసి ॥ గుర్తించి । మదివేడుము ।
గురిగనుంగొను । యుక్తిగో । గుణములడిగి । భక్తిగో । పరిమ
జ్యోతిని ॥ శె గుచుండెడి । ప్రత్యగాత్మను । నెంచిగురిగా. నం౨.

ఎటుకెజ్ఞప్తిక । మూలము । అంతేవాసి ॥ మఱు పనూయును । జాలము ।
డాగిమఱిగెను । శక్తిగో । నేకమమరెపు క్తిః । నెఱుగుకళలను ।
తత్పదంబున । నేకమగు । నళిందము । నం౩. అంతర్యామి.

౫. బోధమించెను । జ్ఞానము ॥ అంతేవాసి । సాధుసజ్జన జ్ఞేయము । బో
ధనీయుని యుక్తిరా । బొందిలో । ననుర క్తిరా । వాదభేదము ।
లుడచితక్కొని । వాంఛదీరెను । తత్పరంబున. అంతర్యామి.

౬. నరసింహమూర్తితు నెంచర । అంతేవాసి । యుగముః । గురిమించ
ర । నారసింహ । మహేశుని । నందివాహన । శంభుని । నర్తనం
బున । నిండిపంచుమ । నాతరంబగు । బ్రహ్మమయుడై . అంతర్యా.

శ్లో॥ మంగళం గురుదేవాయ । మహనీయ గుణాత్మనే ।
సర్వలోక శరణ్యాయ । సాధురూపాయ మంగళమ్॥

తంత్రార్థము.

మంగళము నిర్వికారికి । మంగళ మపరోక్షవిహిత మహితాత్ము
నకున్ । మంగళము సచ్చిదాత్మకు । మంగళం మన వద్య చిద్భ్రాం ॥
హృదయ దేవునకు॥ పరాత్పరమా వేదవేద్యునకు॥ ఆదియంత్యములేక ।
నమరిచిన్మంటను । నాదాంతరంగుడై । నటనసంపూర్తికి । భేదబుద్ధి విరహి ।

త రేచక। భిన్న పూరక కుంభ కాళ్య। వివాదజాంత ర్లక్ష్యహిమకర వహ్ని, సూర్య సురూపచిద్బ్రి॥ హ్మాది దేవునకు॥ పరాత్పరమా వేదవేద్యునకు॥

మంగళహారతి - సౌరాష్ట్రి రాగం.

౧. పార్వతీరమణునకు । పరదేవ । దేవునకు । పరమచిత్కళరూప । పరిత్రాణకు । పరగచిదాకాశ । ప్రత్యక్షపదవిలో । ప్రయుతుడై యున్నయా । పరమేశునకు । జయమంగళం । నిత్యశుభమంగళం । జయా। జయమంగళం । మనోన్మయమండలం. పార్వతీ.

౨. రవిచంద్రనేత్రునకు । రజితాద్రివాసునకు । భువనమోహనరుద్ర । పురహారునకూ । భవబంధములనెల్ల । భారకుండై ద్రుంచి । భవుకరక్షక । మోక్ష భవునకిపుడు। జయమంగళం । నిత్యశుభమంగళం । జయా । జయమంగళం । మనోన్మయమండలం. పార్వతీ.

3. హిమముగాదృక్ దృశ్య । మతముతాగానట్టి। పతితపావనరుద్ర పరిహారుకు। నతతమిూపిండాండ । నరణిలో బ్రహ్మాండ । వితతకెవ్వరి వెలుగు । విషధరునకు । జయమంగళం । నిత్యశుభమంగళం । జయా । జయమంగళం । మనోన్మయమండలం. పార్వతీ.

౪. అకలంకభావునకు । నాదిపరంజ్యోతికిని । నికరమై వెల్గెను నిర్మలునకు। ప్రకటితంబై నట్టి । ప్రజ్ఞాన బ్రహ్మకళ । పరబయలుతానగు । పాలాక్షునకు । జయమంగళం । నిత్యశుభమంగళం । జయా । జయమంగళం । మనోన్మయమండలం. పార్వతీ.

౫. ఏకాక్షరేశునకు । మెఱుకప్రతాపునకు । నాకాద్యనాదియా । నందీశునకు । ఏకమానట్టియా । ఏకాంతమందిరము । బాల్యోకనియట్టి । ధవళాంగునకు । జయమంగళం । నిత్యశుభమంగళం । జయా । జయమంగళం । మనోన్మయమండలం. పార్వతీ.

౬. మంగళం గురుశిష్య । మార్గబోధార్యునకు । మంగళం నరసింహ్మా । మన్మయునకు । మంగళం గిరిపైని । మహాలింగతేజునకు । మంగళం పరశివా । మననమునకు । జయమంగళం । నిత్యశుభమంగళం । జయా । జయమంగళం । మనోన్మయమండలం. పార్వతీ.

గీ॥ వసుధ ముత్యాల వంశ విఖ్యాతుండు । రామస్వామి యనందగు రాజయోగి । వర్యునకు కుప్పమాంబకు నొసుతుండ । రమ్యగుణభోగి నరసింహ రాజయోగి॥

క॥ పరశివధ్యానత బొంమన । పరునడి యోగులను ముక్తి పద్ధతి తెలియుగా । గురురాయునిదయచేతను । అరయగ నిదని న్ర్నాయ నగు నెహాసరముల్॥

గద్య॥ ఇతి శ్రీమద్గారీపుత్ర వంశ పయఃపారావార రాకా సుధాకర ధృతా శ్రీవిష్ణుగోత్రసంభూత ముత్యాల రామస్వామియోగిపుత్రుం డును కుప్పమాంబా గర్భ శుక్తి ముక్తా ఫలాయమానుండును, శ్రీలక్ష్మీ నృసింహస్వామి వరప్రసాద లబ్ధుండును, శ్రీమదద్వైతానందసార సచ్చిదానంద నాదబిందు కళాతీత అచల పరిపూర్ణుండును, నైష్ఠిక శైవశిఖామణి దిగంబరేశ గురు ప్రియశిష్యుండునగు ముత్యాల - నారసింహ యోగీంద్రునిచే రచియింపంబడిన, వివేక సంధిభ రత్నావళి యను, జీవేశ్వర సంయోగ రహస్యము సర్వంబును సంపూర్ణము.

---

౯. శ్రీ రంగ నా థా ష్ట క ము.

శ్లో॥ ఆనందరూపే నిజభోగరూపే బ్రహ్మస్వరూపే శ్రుతిమూర్తిరూపే,
శశాంకరూపే రమణీయరూపే శ్రీరంగరూపే రమతాం మనోమే.

తా. అపరిచ్ఛిన్న సుఖస్వరూపుండును, నిజరూపమందే భోగించువాడును, పరబ్రహ్మరూపుండును, ఉపనిషత్ప్రతిపాద్య స్వరూపముగలవాడును, చంద్రస్వరూపమునబెరొంగువాడును, మనోహరమైన రూపముగలవాడునగు, శ్రీరంగనాథుని స్వరూపమునందె నామానసంబు క్రీడించుగాక.

శ్లో॥ కావేరితీరే కరుణావిలోకే మందారమూలే ధృతచారుమాలే,
సత్యం విలోలే శుభరమ్యశీలే శ్రీరంగదేవే రమతాంమనోమే.

తా. కావేరితీర నివాసుండును, కారుణ్యకటాక్షము గలిగినవాడును, పారిజాత వృక్షమూలమున నుండువాడును, మనోహరములగు హారములు గలవాడును, సత్య స్వరూపుండును, చాంచల్యము

లేని వాఁడును, మంగళ కరమైన రమణీయ స్వభావము గలవాఁడునగు శ్రీరంగదేవునియం దెల్లప్పుడు నామానసంబు క్రీడించుగాక.

శ్లో. లక్ష్మీవిలాసే జగతాం నివాసే హృత్పద్మవాసే అరవిందవాసే,
త్రైలోక్యవాసే ఖిలలోకవాసే శ్రీరంగవాసే రమతాం మనో మే.

తా. లక్ష్మీ విలాసము గలిగినట్టియు, లోకములకాధారమైనట్టియు, యోగిహృత్కమల నివాసుఁడైనట్టియు, కమలమునకు నివాసమైనట్టియు, స్వర్గాదిలోకత్రయమున కాధారమయినట్టియు, సర్వలోకాధార మయినట్టియు, శ్రీరంగవాసునియందు నామనస్సు క్రీడించుగాక.

శ్లో. బ్రహ్మాదివంద్యే జగదేకవంద్యే వంద్యేముకుందే వదనారవిందే,
వ్యాసాదివంద్యే సనకాదివంద్యే శ్రీరంగవంద్యే రమతాం మనో మే.

తా. బ్రహ్మాది దేవతల చేతను వ్యాసాది మహర్షుల చేతను సనకాది యోగులచేతను, వంద్యుఁడయి నట్టియు, జగద్వంద్యుఁడయినట్టియు, అరవిందము వంటి ముఖము గల్గినట్టియు రంగ దేవుని యందు నామనంబు క్రీడించుగాక.

శ్లో. అమోఘముద్రే పరిపూర్ణనిద్రే శ్రీయోగనిద్రేచ సముద్రనిద్రే,
శ్రీరంగనిద్రే జగదేకభద్రే శ్రీరంగనిద్రే రమతాం మనో మే.

తా. అమోఘ యోగనిద్రగలిగినట్టియు పరిపూర్ణనిద్ర గలిగినట్టియు, యోగనిద్రా సమేతుఁడయినట్టియు, సముద్ర మధ్యమునందు నిద్రించినట్టియు, లక్ష్మీదేవియొక్క యంకమునందు నిద్రించునట్టియు, శ్రీరంగక్షేత్రమందు నిద్రించు నట్టియు రంగదేవుని యందు నా మనంబు క్రీడించుగాక.

శ్లో. పద్మాదిరాజే గరుడాధిరాజే విరించిరాజే సురరాజరాజే,
త్రైలోక్యరాజే ఖిలలోకరాజే శ్రీరంగరాజే రమతాం మనో మే.

తా. నవనిధులకు రాజును, గరుడునికి రాజును, బ్రహ్మకు రాజును ఇంద్రునికి రాజును, లోకత్రయమునకు రాజును, నిఖిలలోకములకు రాజునయిన రంగరాజునందు నామనంబు క్రీడించుగాక.

శ్లో. స్వచ్ఛత్రశాయీ భుజగేన్ద్రశాయీ నిద్రాంకశాయీ కమలాంగశాయీ,
శాయీ వటపత్రశాయీ శ్రీరంగశాయీ రమతాం మనో మే.
తా. ...ధుచిత్తమునందు శయనించువాఁడును, భుజగేంద్రశా
...నిద్రా సమేతుఁడును లక్ష్మీదేవియంకమునందు నిద్రిం
...పాలసముద్రమందును, వటపత్రమందును, శ్రీరంగక్షేత్ర
...యనించునట్టి వాఁడును, అగు రంగదేవునియందు, నామన
...క.

ఇదం హి రంగం త్యజతామిహాంగం పునర్న చాంగం యది
...మేతి, పాణౌ రథాంగం శయనే భుజంగం యానే విహంగం
...రణే సుగాంగమ్.

తా. ఈ శ్రీరంగ క్షేత్రమందు దేహమును వదలినవారికి విదేహ
...మే గలుగును, ఒకవేళ దేహము గలిగి నప్పటికిని, చేతియందు
...ము, శయనమందు శేషుఁడు, గమనమందు గరుడుఁడు, పాదమందు
...గలిగల నారాయణుఁడే యగుచున్నాఁడు. అని ఫలశ్రుతి.

నిర్వాణషట్కము.

శ్లో. మనో బుద్ధ్యహంకార చిత్తాదినాహం నచశ్రోత్రజిహ్వే
నచ ఘ్రాణనేత్రే, నచవ్యోమభూమిర్న తేజో నవాయుః చిదానం
దరూప శ్శివోఽహం శివోఽహమ్.

తా. మనోబుద్ధ్యహంకార చిత్తములు నేను కాను. అనఁగా,
...ష్టయము ఆత్మ కానేరదని యర్థము. శ్రోత్రము మొదల
...ములు నేను కాను. పృథివ్యాది పంచ భూతములు
...నంద స్వరూపుఁడైన శివుఁడు నేను. శివుఁడు నేను అని
...పట దార్ఢ్యము గలదని భావము.

...న హి పంచవాయుర్న హి సప్తధాతుర్న హి పంచకోశాః
...చోపస్థపాయూ చిదానందరూపశ్శివోఽహం శివోఽహమ్.
...దివర్గము; పంచవాయువులు, సప్తధాతువులు, పం
...ణి పాదపాయూపస్థలనెడి కర్మేంద్రియములు, ఈ
...నేను కాను. సచ్చిదానందరూపుండైన శివుఁడు నేను.
నపాపం నసౌఖ్యం నదుఃఖం నమంత్రం నతీర్థం

1\5224

న వేదా న యజ్ఞాః, [illegible] భోజనం నైవ కర్తా [illegible] చిదానంద రూప శ్శివోహం శివోహమ్.

తా. పుణ్య పాపములు, నైవ సుఖదుఃఖములు, [illegible] మంత్రములు, వేదయజ్ఞములు, [illegible] పదార్థములు, క[illegible] ఫలభోక్తృత్వము మొదలైన [illegible] చిదానంద స్వరూపుడైన శివుడను మాత్రము నేను.

శ్లో. న మే ద్వేషరాగౌ న మే లోభమోహౌ మదో నైవ మే నైవ మాత్సర్యభావః, న ధర్మో న చార్థో న కామో న మోక్షః చిదానందరూప శ్శివోహం శివోహమ్.

తా. ప్రత్యగాత్మయగు నాకు రాగద్వేషములులేవు, మత్సర్యములులేవు, లోభమోహములులేవు, ధర్మార్థ కామమోక్షములు నాకులేవు, కావున చిదానందరూపుడను శివుడనేనే నేను.

శ్లో. న మృత్యుర్న శంకా న మే జాతిభేదాః
పితా నైవ మే నైవ మాతా న జన్మ,
న బంధుర్న మిత్రం గురుర్నైవ శిష్యః
చిదానందరూప శ్శివోహం శివోహమ్.

తా. నాకు మరణములేదు, సందేహములేదు, జాతిభేదంబులేవు, నాకు తల్లిదండ్రులు లేరు, నాకు జన్మములేదు, బంధుమిత్రులేరు, నాకు గురుశిష్యులులేరు, జ్ఞానానందరూపియైన శివుడను నేను.

శ్లో. అహం నిర్వికల్పో నిరాకారరూపీ
విభుత్వాచ్చ సర్వత్ర సర్వేంద్రియాణామ్
న చాసమ్మతం నైవ ముక్తిర్న బోధః
చిదానందరూప శ్శివోహం శివోహమ్.

తా. నేను నిర్వికల్పుడ నగుటవలనను, నిర్గుణుడనై, నన్ను అంతట వ్యాపించియుండు వాడగుటచేతను తాం[illegible] ఇంద్రియములు కనజాలవు. వాక్కులు కొనియాడనేరవు. నేను, బ్రహ్మాది రాజులగోచరుండయిన వాడను. చిదానందరూపుడయి నిఖిలలోకములకు

శ్రీమచ్ఛంకరాచార్య విరచిత [illegible]
నిర్వాణషట్కములు సమాప్తము